అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 29-3-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 88 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50

వ్యర్థమవుతున్న తిండి

ఐదో వంతు ఆహారం వృథా

- ఆకలి కోరల్లో 78.3 కోట్ల మంది
- యూఎన్‌ఈపీ ఆహార వ్యర్థాల సూచిక నివేదిక 2024





న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా తిండి లభించగా కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్నారు. కానీ, ఆహారం అందుబాటులో ఉన్నవారు మాత్రం దానిని వృథాగా... 13లో

99.86 శాతం పోలింగ్

ముగిసిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు



ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/కొడంగల్

స్థానిక ప్రజాప్రతినిధుల కోటాలో ఖాళీ ఏర్పడిన ఎమ్మెల్సీ స్థానానికి గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8గంటల నుంచి సాయంకాలం 4గంటల దాకా జరిగిన పోలింగ్‌లో 99.86 శాతం స్థానిక ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయి. 10 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో మెంబర్లు మొత్తం 1439 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1435 మంది ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలో ఇద్దరు మాత్రమే... 13లో



ఇదో పెద్ద కుట్ర

బీజేపీ స్క్రిప్టు ప్రకారమే మాగుంట నా పేరు ఇరికించారు

ఆధారాల్లేకుండా అరెస్టు చేశారు

- 6 వాంగ్మూలాల్లో నాకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా లేదు
- అప్రూవర్‌గా మారాకనే ప్రస్తావన
- ఆ వెంటనే రాఘవకు బెయిలు
- తండ్రీ కొడుకులు ఇప్పుడు బీజేపీ కూటమిలోని టీడీపీలో చేరారు
- ఢిల్లీ కోర్టులో అరవింద కేజ్రీవాల్ ప్రకటన

వివరాలు 13లో

నన్ను , నా పార్టీని నాశనం చేయడమే లక్ష్యంగా బీజేపీ కుట్ర పన్నిందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా విమర్శించారు. బీజేపీ రచించిన స్క్రిప్టు ప్రకారమే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) యాక్ట్ చేస్తోందన్నారు.

జోక్యం చేసుకోలేం

కేజ్రీవాల్ సీఎం గా కొనసాగడంపై దాఖలైన పిల్‌ను కొట్టేసిన ఢిల్లీ హైకోర్టు 6లో..

బిగిస్తున్న ఉచ్చు...

- ఫోన్‌ట్యాపింగ్ కేసులో మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, సీఐ గట్టుమల్లును
- అదుపులోకి తీసుకున్న స్పెషల్ టీమ్
- రాధాకిషన్‌రావు అరెస్ట్
- నేడు కోర్టులో హాజరు
- ప్రణీత్‌రావు డ్రైవర్‌నూ విచారిస్తున్న అధికారులు
- భుజంగరావు, తిరుపతన్నను ఐదు రోజుల కస్టడీకిచ్చిన కోర్టు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితులైన హైదరాబాద్ మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావును గురువారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను నేడు కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ మాజీ ... 6లో



డబ్బుకు బీజేపీ దాసోహం

కాషాయపార్టీకి భారతి గ్రూపు భారీ విరాళాలు

- ఈబీలద్వారారూ.150కోట్లు
- 'టెలికాం'లో భారతికి అనుకూలంగా మోడీ సర్కారు నిర్ణయాలు
- హడావిడిగా కొత్త చట్టం

దేశంలో ఎలక్టోరల్ బాండ్ల(ఈబీ) విరాళాల వెనకున్న గుట్టు క్రమక్రమంగా రట్టవుతున్నది. నీకిది, నాకది (క్విడ్ ప్రో కో) ఉద్దేశంతోనే ఈ ఈబీ విరాళాలు జరిగినట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా, కేంద్రంలోని అధికార బీజేపీకి ఈ విధంగానే విరాళాలు వచ్చి చేరినట్టు అర్థమవుతున్నది. బెదిరింపుల ద్వారానో, అనుకూలంగా వ్యవహరించటం ద్వారానో కాషాయపార్టీ పెద్ద ఎత్తున ఈబీల ద్వారా నిధులను సమీకరించుకోగలిగింది. భారతి గ్రూపు బీజేపీకి రూ.150 కోట్ల విరాళాన్ని అందించటం, టెలికాం విషయంలో ఆ సంస్థకు లాభం చేకూరేలా మోడీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవటం ఒకదాని తర్వాత ఒకటి జరగటం చర్చనీయాంశంగా మారింది.

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ పాలనలో 2012లో ప్రభుత్వం కేటాయించిన 122 టెలికాం లైసెన్సులను సుప్రీంకోర్టు రద్దు చేసి.. దానికి బదులుగా టెలికాం స్పెక్ట్రమ్‌ను వేలం వేయాలని ఆదేశించింది. ఆ సమయంలో మీడియా నివేదికలు ఈ తీర్పును "అవినీతిపై నిర్ణయాత్మక దెబ్బ"గా అభివర్ణించాయి.

అయితే స్పెక్ట్రమ్‌ను తప్పనిసరి వేలం వేయాలని సుప్రీంకోర్టు 2012లో ఆదేశించినప్పటికీ, మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ అనుసరించిన అదే మార్గాన్ని అనుసరించాలని నిర్ణయించుకున్నది. డిసెంబరు, 2023లో, పోటీ వేలం అవసరం లేకుండా శాటిలైట్ స్పెక్ట్రమ్‌ను అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్ ద్వారా కేటాయించటానికి అనుమతించే కొత్త టెలికాం చట్టాన్ని హడావిడిగా తీసుకొచ్చింది. వేలం నుంచి వైదొలగటానికి న్యాయపరమైన ఆమోదం కోరుతూ సుప్రీంకోర్టులో రిఫరెన్స్ కూడా దాఖలు చేసింది. వన్‌వెబ్ ఇండియా స్పెక్ట్రమ్ కోసం దరఖాస్తు చేయటానికి అవసరమైన లైసెన్స్, స్పేస్ అథరైజేషన్ రెండింటినీ పొందింది.వన్‌వెబ్ అనేది అంతర్జాతీయ శాటిలైట్ సంస్థ యూటెల్‌శాట్ భారతీయ అనుబంధ సంస్థ. దీని ప్రధాన కార్యాలయం లండన్‌లో ఉన్నది. యూటెల్‌శాట్ అతిపెద్ద వాటాదారు టెలికాం సర్వీస్ ప్రొవైడర్ ఎయిర్‌టెల్ మాతృ సంస్థ భారతి ఎంటర్‌ప్రైజెస్. దీని ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉన్నది. టెలికాం, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్పేస్ కమ్యూనికేషన్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్, రియల్ ఎస్టేట్ వంటి విభిన్న శ్రేణి పరిశ్రమలలో దీనికి వాటా ఉన్నది.

విస్మయం కలిగిస్తున్న డొనేషన్లు

పలు సందేహాలు, ప్రశ్నలు

శాటిలైట్ స్పెక్ట్రమ్ వేలం అవసరం లేకుండా ప్రభుత్వం కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టడానికి ముందు, తర్వాత కొనుగోలు చేసిన రెండు సెట్ల బాండ్ల ద్వారా భారతి గ్రూప్ బీజేపీకి రూ. 150 కోట్లను విరాళంగా అందించడం పలు సందేహాలు రేకెత్తిస్తోంది. ఎందుకంటే దీనికి సరిగ్గా ఒక నెల తర్వాత ... 3లో

150 కోట్ల విలువైన బాండ్లు

ఈ చట్టాన్ని అమలు చేస్తున్న క్రమంలో ఆసక్తికరమైన మరో ఘటన చోటు చేసుకున్నది. నవంబర్ 9న, భారతి ఎయిర్‌టెల్ లిమిటెడ్ రూ. 100 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసి, మొత్తాన్ని బీజేపీకి విరాళంగా ఇచ్చింది. నాలుగు రోజుల తర్వాత నవంబర్ 13న బీజేపీ అన్ని బాండ్లనూ ఎన్‌క్యాష్ చేసుకున్నది. ఎనిమిది రోజుల తర్వాత (నవంబర్ 21న) వన్‌వెబ్.. భారత్ నుంచి శాటిలైట్ ఆథరైజేషన్‌ను పొందిన మొదటి కంపెనీగా అవతరించింది. ఇప్పటి వరకు ఈ అధికారాన్ని పొందిన ఏకైక సంస్థ ఇదే కావడం గమనార్హం. కొత్త సంవత్సరం ప్రారంభం కాగానే, భారతి ఎయిర్‌టెల్ లిమిటెడ్ మరో రూ. 50 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్‌లను కొనుగోలు చేసింది. వీటిని బీజేపీ జనవరి 12న ఎన్‌క్యాష్ చేసుకుంది. యుటెల్‌శాట్ వన్‌వెబ్ కోసం.. ప్రభుత్వం నుంచి లైసెన్స్, స్పేస్ ఆథరైజేషన్ రెండింటినీ పొందటం శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సెక్టార్‌లో చర్చనీయాంశంగా మారింది.

న్యాయవ్యవస్థ సమగ్రతపై దాడి

రాజకీయంగా దెబ్బతీసే కుటిల యత్నాలు

సీజేఐకి 600 మందికి పైగా ప్రముఖ న్యాయవాదుల లేఖ



న్యూఢిల్లీ : దేశంలో న్యాయవ్యవస్థ, అది ఎదుర్కొంటున్న సమస్యల గురించి భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డి.వై చంద్రచూడ్‌కు దేశంలోని పలువురు ప్రముఖ న్యాయవాదులు లేఖను రాశారు. ఈ లేఖ రాసిన 600 మందికి పైగా న్యాయవాదులలో.. ప్రముఖ న్యాయవాదులు హరీశ్ సాల్వే, పింకీ ఆనంద్ వంటి వారున్నారు. అందులో వారు తమ అభిప్రాయాలను, ఆందోళనలను వ్యక్తం చేశారు. దేశంలో న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ముఖ్యంగా రాజకీయ నేతలకు సంబంధించిన కేసుల్లో కోర్టు తీర్పులను ప్రభావితం చేసేందుకు కొన్ని స్వార్థమూకలు ఒత్తిడి వ్యూహాలను అమలు చేస్తున్నాయని ఆరోపించారు. దేశంలో లోక్‌సభ ఎన్నికల వేళ ప్రముఖ న్యాయవాదుల లేఖ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. "పొలిటికల్ అజెండాతో స్వార్థ ప్రయోజనాలను ఆశించే కొన్ని గ్రూపులు న్యాయవ్యవస్థపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ... 3లో



కేకే..కాక..

కారు దిగేందుకు రంగం సిద్ధం

- రేపు హస్తం గూటికి
- ఇదే విషయాన్ని అధినేతతో చెప్పిన ఎంపీ
- ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో భేటీ -వాగ్వాదం
- పలు అంశాలను ప్రస్తావిస్తూ గులాబీ బాస్‌కు లేఖ
- ఆగ్రహం, అసహనం వ్యక్తం చేసిన కేసీఆర్
- పదవులు అనుభవించి పార్టీ మారతానంటే ఎలా అంటూ ప్రశ్నలు
- కాంగ్రెస్ నా సొంతిల్లు-అందులోనే చస్తానంటూ కేకే సమాధానం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'ఒక సర్పంచో, ఎమ్మెల్యేనో, ఎమ్మెల్సీనో కాదు.. ఏకంగా పార్టీకి చెందిన పార్లమెంటరీ పార్టీ నేతే... నేనిక్కడుండలేను, బయటకు వెళ్లిపోతా...' అంటే ఆ పార్టీ పరిస్థితి ఎలా ఉంటుంది..? ఇప్పుడు ప్రతిపక్ష బీఆర్‌ఎస్ సిచ్యుయేషన్ అలాగే తయారైంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సిట్టింగ్ ఎంపీలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్న వేళ... బీఆర్‌ఎస్‌కు ఢిల్లీలో పెద్ద దిక్కు, ఏకంగా పార్లమెంటరీ పార్టీ నేత అయిన కేకే (కే.కేశవరావు) కూడా గుడ్ బై చెబుతున్నానంటూ కుండబద్దలు కొట్టటంతో గులాబీ పార్టీకి మరో పెద్ద దెబ్బ తగిలింది. సాక్షాత్తూ బీఆర్‌ఎస్ బాస్ కేసీఆర్‌కే ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. 'మీకు పార్టీలో అత్యున్నతమైన ... 3లో

బీఆర్‌ఎస్‌కు బై బై

వరంగల్ ఎంపీ బరి నుంచి తప్పుకొన్న ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య

- కుమార్తె దారిలోనే తండ్రి కడియం శ్రీహరి..?
- కాంగ్రెస్‌లో చేరుతారంటున్న గాంధీభవన్ వర్గాలు





హైదరాబాద్: వరంగల్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను వరంగల్ బరి నుంచి తప్పుకొంటున్నట్టు అధినేత కేసీఆర్‌కు లేఖ రాశారు. బీఆర్‌ఎస్ నుంచి పోటీకి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు."ఇటీవల మీడియాలో వస్తున్న కథనాలు, అవినీతి, భూకబ్జాలు, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కామ్ పార్టీ ప్రతిష్ఠను దిగజార్చాయి. జిల్లా నేతల మధ్య సమన్వయం, సహకారం కొరవడ్డాయి. ఎవరికి వారే అన్నట్టు పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పోటీ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నా. అధినేత ... 2లో

కాలం తెచ్చిన కరువు కాదు..

కాంగ్రెస్ తెచ్చిన కరువు

కౌలు రైతుల భరోసా ఏది? : మాజీ మంత్రి కేటీఆర్

- ఎండిన పంట పొలాల పరిశీలన
- బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లో నిరసనలు

నవతెలంగాణ - తంగళ్లపల్లి/పెద్దపల్లి/జన్నారం

ఇది కాలం తెచ్చిన కరువు కాదని, ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువేనని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఎండిన వరి పంట పొలాలను గురువారం ఆయన పరిశీలించారు. కౌలు రైతులతో మాట్లాడి పంట పొలాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచినా రూ.2 లక్షల రుణమాఫీ ముచ్చట ఇప్పటివరకు ప్రస్తావించలేదన్నారు. పైగా బ్యాంకుల ద్వారా నోటీసులు ఇప్పిస్తూ.. మెడపై కత్తి పెట్టి రుణాలు కడతారా.. చస్తారా... 13లో



ఫుడ్ కంపెనీలో భారీ అగ్నిప్రమాదం

- అగ్నికి ఆహుతైన కంపెనీ, భారీగా ఆస్తి నష్టం 3లో..
- తప్పిన ప్రాణం నష్టం
- ఖానాపూర్‌లోని కార్ల గోదాంలోనూ అగ్ని ప్రమాదం
- 25 కార్లు దగ్ధం



ఔను వాళ్లిద్దరూ ఒక్కటయ్యారు..

అంబానీ, అదానీ తొలిసారి జట్టు

- అదానీ పవర్ ప్రాజెక్ట్‌లో రిలయన్స్‌కు 26 శాతం వాటా
- మోడీ అండతో విస్తరిస్తోన్న కార్పొరేట్ సామ్రాజ్యం



మోడీ అండతో విస్తరిస్తోన్న గుజరాత్ కార్పొరేట్ సామ్రాజ్యం మరింతగా వేళ్లూనుకుంటోంది. ఇప్పటిదాకా వేర్వేరుగా ఉన్న ఇద్దరూ ఇప్పుడు కలిశారు. హిండెన్‌బర్గ్ సంచలనాలు వెలికితీయటంతో కిందపడ్డ అదానీకి, బీజేపీ పెద్దల సలహాలు, సూచనలు పనిచేసినట్టు కనిపిస్తోంది. ప్రత్యర్థి కుబేరులు స్తా ఎలా కలిశారు..? ఇంతకీ ఏవిధంగా తమ వాటాలను విస్తరించబోతున్నారు..? ఇవే ఆసక్తికర అంశాలు..

న్యూఢిల్లీ : భారత కార్పొరేట్ దిగ్గజాలు, ఇప్పటి వరకు ప్రత్యర్థి కుబేరులుగా కనబడుతున్న అంబానీ, అదానీలు తొలిసారి జట్టు కట్టారు. గౌతం అదానీకి చెందిన మధ్యప్రదేశ్ పవర్ ప్రాజెక్ట్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ 26 శాతం వాటాను సొంతం చేసుకుంది. అదానీ పవర్ లిమిటెడ్‌కు చెందిన పూర్తి అనుబంధ సంస్థ అయిన మహాన్ ఎనర్జెన్ లిమిటెడ్ (ఎంఇఎల్)లో రిలయన్స్ 5 కోట్ల ఈక్విటీ షేర్లను రూ.10 ముఖ విలువతో తీసుకోవడం ద్వారా 26 శాతం వాటాను పొందింది.. అదే విధంగా క్యాప్టివ్ ఉపయోగం కోసం 500 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోనుంది. ఇందుకోసం ఇరు సంస్థల మధ్య కీలక ఒప్పందం జరిగినట్లు ఆ సంస్థలు గురువారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చాయి. "అదానీ పవర్ లిమిటెడ్‌కు చెందిన ఎంఇఎల్‌తో రిలయన్స్ ఇండస్ట్రీస్ క్యాప్టివ్ యూజర్ కింద 500 మెగావాట్ల కోసం 20 సంవత్సరాల దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదిరింది. ఎలక్ట్రిసిటీ రూల్స్ 2005 పాలసీ ప్రకారం ఈ నిర్ణయం జరిగింది." అని అని అదానీ పవర్ తన ఫైలింగ్‌లో తెలిపింది.

గుజరాత్‌కు చెందిన అంబానీ, అదానీలు ఇద్దరు తరచూ మీడియాలో ఒకరిపై ఒకరు పోటీ పడుతున్నట్లు కనిపిస్తుంటారు. సంపద ఆర్జనలో ఆసియాలో ఒకరిపై ఒకరు పోటీపోటీగా వ్యవహరిస్తున్నట్టు బయటికి కనిపించినప్పటికీ.. అంతర్గతంగా వీరిద్దరి మధ్యలో చాలా సఖ్యత ఉందని తాజా ఒప్పందం సహా పలు ఘటనలు రుజువు చేస్తున్నాయి. చమురు, గ్యాస్, రిటైల్, టెలికాం తదితర రంగాల్లో అంబానీ ఆధిపత్యం కలిగి ఉన్నారు. విమానాశ్రయాలు, బొగ్గు, మైనింగ్, మౌలిక వసతులు తదితర రంగాల్లో అదానీ గుత్తాధిపత్యం కలిగి ఉన్నారు. ఇరువురూ క్లీన్ ఎనర్జీ వ్యాపారంలో తప్పా మరే... 13లో

బీఆర్ఎస్‌కు బై బై

(మొదటిపేజీ తరువాయి)



కేసీఆర్, కార్యకర్తలు నన్ను మన్నించాలి" అని లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోకి..ఒకటి రెండు రోజుల్లో కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు సమాచారం. కాంగ్రెస్‌లో చేరికపై కడియం శ్రీహరి ఇప్పటికే ఆ పార్టీ పెద్దలతో సంప్రదింపులు జరిపినట్టు గాంధీభవన్ వర్గాలు అంటున్నాయి. మరోవైపు కారు దిగి..హస్తం గూటికి చేరుతున్న నేతల సంఖ్య పెరగటం పట్ల గులాబీ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. సార్వత్రిక ఎన్నికల సమరానికి కౌంట్ డౌన్ షురూ అయ్యాక..ఇలాంటి జంపింగ్‌లు పార్టీ పెద్దల్ని కలవరపరుస్తున్నాయి.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందాం

- జనక్ ప్రసాద్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బొగ్గు గని ప్రాంతంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఐఎన్‌టీయూసీ జాతీయ నాయకులు జనక్ ప్రసాద్ కోరారు. గురువారం హైదరాబాద్ గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం సింగరేణిలో 20 వేల ఉద్యోగాలను తొలగించిందని విమర్శించారు. బీజేపీ మతం, కులం పేరుతో రాజకీయాలను చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో కార్మికుల జీతాలు పెంచుతామని తెలిపారు.

బోగస్ కంపెనీల నుంచి బీజేపీకి రూ.419 కోట్ల చందాలు

- సుజాత పాల్

నవతెలంగాణ బ్యూరో - హైదం 419 కోట్లను బీజేపీ వసూలు చేస్తే ఈడీ ఏం చేస్తోందని ఏఐసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ మీడియా ఇంచార్జీ సుజాత పాల్ ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. చందాలు ఇస్తే దందాలు చేసుకోవచ్చన్నట్టు.. బీజేపీ ఈడీ, ఐటీలతో సోదాలు చేయించి చందాలు రాబట్టుకుందని తెలిపారు. 179 ప్రాజెక్టులను కట్టేందుకు ప్రభుత్వం నుంచి రూ.3,84,800 కోట్ల కాంట్రాక్టులు పొందిన వారి దగ్గర నుంచి రూ.2,004 కోట్లు బీజేపీ తీసుకున్నదని ఆరోపించారు.

ఫామ్ హౌజ్‌ను సీజ్ చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన వార్ రూమ్‌ను తక్షణమే తనిఖీ చేసి, దాన్ని సీజ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. ఈ మేరకు గురువారం టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, సీనియర్ నాయకులు తమ్మేటి సమ్మిరెడ్డి రాష్ట్ర డీజీపీకి లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన అధికారులు, నాయకులపై లోతుగా విచారించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనుమానితులు, అరెస్ట్ అయిన వారి ఆస్తుల చిట్టా తీయాలనీ, వారు దోచుకున్న ఆస్తులు, బినామీల పేర్ల మీద ఉన్న ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రజల ముంగిటకు జాతీయ మ్యానిఫెస్టో కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ జాతీయ మ్యానిఫెస్టోను రాష్ట్రంలో ప్రజల ముంగిటకు తీసుకెళ్లేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి శ్రీధర్ బాబు చైర్మెన్‌గా, సీనియర్ అధికార ప్రతినిధి అల్ దాస్ జానయ్య కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. టీపీసీసీ ఇంటలెక్చువల్ సెల్ చైర్మెన్ ఎ.శ్యాం మోహన్, మాజీ ఎమ్మెల్సీ బి.కమలాకర రావు, పీసీసీ ఎన్నారై సెల్ చైర్మెన్ అంబాసిడర్ డాక్టర్ బి.ఎం.వినోద్ కుమార్, పీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ మహమ్మద్ రియాజ్, ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.జనక్ ప్రసాద్ సభ్యులుగా ఉన్నారు.

ఏప్రిల్ ఒకటి నుంచి.. : టీవీవీపీ ఆస్పత్రుల్లో సమ్మె

- ఎం.నరసింహ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూడు నెలలుగా జీతాలు చెల్లించనందుకు నిరసనగా ఏప్రిల్ ఒకటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) ఆసుపత్రుల్లో సమ్మె చేయనున్నట్టు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ తెలిపారు.

గురువారం హైదరాబాద్‌లో టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌ను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ఈ నెల 31 లోపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.లేదంటే నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. కాంట్రాక్ట్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు రాలేదని ఆయన తెలిపారు. కమిషనర్ ఇచ్చిన సర్క్యులర్ ను అమలు చేయకుండా కాంట్రాక్టర్లు అతి తక్కువ జీతాలు ఇస్తున్నారని చెప్పారు. వినతిపత్రం సమర్పించిన వారిలో యూనియన్ నాయకులు పి.సంతోషి, అంజమ్మ, తులసి తదితరులున్నారు.

బీజేపీలో చేరితే అరెస్ట్ చేయరా?

- పోరాడితే జైల్లో పెడతారా?
- ప్రజలకు అన్ని వివరిస్తాం : మన్నె క్రిశాంక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంత అవినీతిపరులైనా బీజేపీలో చేరితే.... వారిని అరెస్ట్ చేయకుండా ప్రతిపక్ష నాయకులను మాత్రమే ఈడీ టార్గెట్ చేస్తున్నదని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ విమర్శించారు. గురువారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవిత, కేరళ సీఎం విజయన్ కుమార్తె, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పై ఈడీ కేసులు నమోదు చేసిందని తెలిపారు. ఆర్జేడీ, శివసేన, డీఎంకే, టీఎంసీ, సమాజ్ వాదీ నేతలకు నోటీసులు ఇస్తూ వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలా? లేక మోడీ విచారణలో పాల్గొనాలా? అని ప్రశ్నించారు. బీజేపీ కుట్రలను లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలకు వివరించనున్నట్టు తెలిపారు.

మాజీ ఐపీఎస్ అధికారి సంజీవ్ భట్‌కు 20 ఏండ్ల జైలు

గాంధీనగర్ : 1996లో ఒక న్యాయవాదిని డ్రగ్స్ కేసులో ఇరికించేందుకు ప్రయత్నించిన కేసులో మాజీ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్‌కు గుజరాజ్‌లోని ఒక సెషన్స్ కోర్టు గురువారం 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. 1996లో న్యాయవాదిని డ్రగ్స్ కేసులో ఇరికించేందుకు పాలన్‌పూర్‌లో న్యాయవాది బస చేసిన హోటల్ గదిలో సంజీవ్ భట్ డ్రగ్స్‌ను ఉంచినట్టు బుధవారమే కోర్టు నిర్ధారించింది. బనస్కాంత జిల్లాలోని పాలన్‌పూర్ సెషన్స్ కోర్టు గురువారం తీర్పును వెల్లడించింది. కాగా, ఒక కస్టడీ మృతి కేసులో భట్ ఇప్పటికే జైలులో ఉన్నారు.

కేసీఆర్ ఫ్యామిలి పాస్‌పోర్టులను స్థంభింపచేయాలి

- టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అవినీతి, అక్రమాల నేపథ్యంలో కేసీఆర్ కుటుంబం దేశం విడిచి పారిపోయే పరిస్థితి ఉందనీ, అందువల్ల ఆ కుటుంబానికి సంబంధించిన పాస్ పోర్టులను స్థంభింపచేయాలని రాష్ట్ర డీజీపీ, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర హెూం శాఖను టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ కోరారు. గురువారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్‌లో దాదాపు ఆరొందల లావాదేవీలు జరిగాయని తెలిపారు. గతంలో షకీల్ కుమారుడు విదేశాలకు పారిపోయిన ఉదంతాన్ని ఆయన గుర్తు చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల స్కాంలో మాజీ మంత్రి హరీశ్ రావు కార్యాలయ సిబ్బందిని అరెస్టు చేసిన పోలీసులు హరీశ్ రావునూ విచారించాలని విజ్ఞప్తి చేశారు. 250 చెక్కులను కాల్చేయాల్సిన అనవరమేముందని ఆయన ప్రశ్నించారు. సీఎం కార్యాలయంలో ఇప్పటికీ సీఎం రిలీఫ్ ఫండ్ వ్యవస్థ సరిగా లేదని



ఆవేదన వ్యక్తం చేశారు. తాను పంపించిన బాధితునికి కనీసం రశీదు ఇవ్వలేదనీ, ఒరిజినల్ కాగితాలు పోతే బాధ్యత ఎవరిదంటూ ప్రశ్నించారు.

ఎన్నికల బహిష్కరణకు కుకీల నిర్ణయం

కోల్‌కతా : త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికలను బహిష్కరించాలని అనేక కుకీ యువజన, మహిళాల సంఘాలు నిర్ణయం తీసుకున్నాయి. మణిపూర్‌లో సుమారు ఏడాదిగా తమపై సాగుతున్న హింసాకాండకు వ్యతిరేకంగా ఈ నిర్ణయానికి వచ్చాయి. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశాయి. హింసాకాండ తీవ్రంగా సాగుతున్నా.. హింసాకాండకు పాల్పడుతున్న వారిని శిక్షించడంలో మణిపూర్ ప్రభుత్వం విఫలం చెందుతుందని విమర్శించాయి. విధ్వంసం, హింసలో బాధితులుగా మారిన కుకీలకు తగిన మద్దతు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాయి. ఎన్నికల బహిష్కరణ అనేది 'కుకీల దుస్థితిపై తక్షణమే దృష్టి పెట్టాలనే విజ్ఞప్తిగాను భావించాలి' అని సంఘాలు పేర్కొన్నాయి. ' మాకు న్యాయం కోసం, మా హక్కుల పరిరక్షణ కోసం, మా బాధలు, ఉనికి గుర్తించడం కోసం ఇది ఒక పిలుపు' అని బహిష్కరణను సంఘాలు అభివర్ణించాయి.

సమస్యలను పరిష్కరించడానికి కేంద్రంతో అర్థవంతమైన చర్చల కోసం సిద్ధంగా ఉన్నామని తెలిపాయి. కుకీల నివాస ప్రాంతాల్లో ఇప్పటికే తాగునీరు, వీధి దీపాలు, సరైన రోడ్లు లేవని తెలిపాయి. 'గత ఏడాది మే 3 నుంచి సాగుతున్న హింసాకాండలో భాగంగా 20 మంది కుకీ మహిళలను అత్యాచారం చేసిన చంపేశారు. నగ్నంగా ఊరేగించడం, అత్యాచారాలు,



మైతియి గూండాల దాడులు జరిగాయి. వీటిపై ఎన్ఐఎ లేదా సిబిఐ విచారణ లేదు. దాదాపు 360 కుకీల ప్రార్థనా మందిరాలను, 7 వేలకు పైగా ఇళ్లను తగలబెట్టారు' అని ప్రకటన తెలిపింది. 'మేం ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే మేం ఎన్నికల నిబంధనలకు కట్టుబడాల్సి ఉంటుంది. తద్వారా మా గ్రామ వాలంటీర్ల వద్ద ఉన్న కొద్ది పాటి ఆయుధాలను తొలగించాలి. మా గ్రామాలపై మైతేయి దాడుల నుంచి ఎవ్వరూ రక్షించలేరు' అని కుకీ సంఘాలు పేర్కొన్నాయి.

ఎల్‌ఏసీ వద్ద దళాల ఉపసంహరణపై భారత్-చైనా దృష్టి

న్యూఢిల్లీ : వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వద్ద దళాలను పూర్తి ఉపసంహరిచడం, ఇంకా మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించడంపై భారత్-చైనాలు దృష్టి పెట్టాయి. భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై కన్సల్టేషన్ అండ్ కోఆర్డినేషన్ కోసం వర్కింగ్ మెకానిజం 28వ సమావేశంలో వీటిపై అభిప్రాయాలను ఇరుదేశాలు మార్పిడి చేసుకున్నాయి. ఈ నెల 27న బీజింగ్‌లో ఈ సమావేశం జరిగిందని కేంద్ర విదేశాంగ శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల పశ్చిమ సెక్టార్‌లోని ఎస్ఏసీ వెంబడి పూర్తిగా దళాలను ఉపసంహరించుకోవడం, మిగిలిన



సమస్యలను ఎలా పరిష్కరించాలనే దానిపై ఇరు దేశాలు తీవ్రంగా తమ అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ఈ సమావేశంలో పాల్గొన్న భారత బృందానికి కేంద్ర విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి (తూర్పు ఆసియా) నేతృత్వం వహించగా, చైనా బృందానికి ఆ దేశ విదేశాంగ శాఖకు చెందిన డైరక్టర్ జనరల్ (సరిహద్దు, సముద్రాల విభాగం) నాయకత్వం వహించారని ప్రకటన తెలిపింది. 'రాబోయే కాలంలో, దైత్య, సైనిక మార్గాల్లో క్రమం తప్పకుండా సంప్రదింపులు కొనసాగించడానికి, ఇప్పటికే కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందాలు, ప్రోటోకాల్‌లకు అనుగుణంగా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాతంతను కొనసాగించాల్సిన అవసరాన్ని ఇరు దేశాలు అంగీకరించాయి' అని ప్రకటన తెలిపింది.

భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై కన్సల్టేషన్ అండ్ కోఆర్డినేషన్ కోసం వర్కింగ్ మెకానిజం 28వ సమావేశం గతేడాది నవంబర్ 30న జరిగింది.

ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలి

- లేదంటే..వచ్చేనెలం ఒకటి నుంచి అల్పాహారం బంద్ : తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ)

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న అల్పాహారం, ఇతర బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు వై. స్వప్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులకిచ్చే గౌరవ వేతనం, అల్పాహారం బిల్లులు 2023 నవంబర్ నుంచి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. నెలల తరబడి బిల్లులు రాకపోవటంతో కార్మికులు అప్పులు చేసి విద్యార్థులకు వంట చేసి పెడుతున్నారన్నారని చెప్పారు. తెచ్చిన అప్పులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించేందుకు తిరిగి అప్పులు చేయాల్సిన దుస్థితిని కార్మికులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో వారు ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆందోళన కరంగా ఉందనే పేరుతో కార్మికులు చేసిన కష్టానికి రావాల్సిన వేతనం ఇవ్వక పోతే.. ఆ కుటుంబాలు ఎలా జీవనం సాగిస్తాయని ప్రశ్నించారు. మూడు నెల్లుగా వారికి రావాల్సిన వేతనం ఇవ్వటానికి డబ్బులు లేవా? అని నిలదీశారు. అత్యంత ప్రతిష్టాకమైన ఈ పథకం నిర్వహణలో కార్మికుల పాత్ర ముఖ్యమైందిగా సర్కారు గుర్తించాలన్నారు. ఆ కార్మికులనే నిర్లక్ష్యం చేస్తే ఆ పథకం ముందుకు సాగేదెలా? అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు వారికి నెలకు రూ.10వేలు వేతనం ఇస్తామన్న వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ నెల 31 లోపు పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే నెల ఒకటి నుంచి అల్పాహారం బంద్ పెట్టక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో యూనియన్ ఆఫీస్ బేరర్లు జి. పద్మ సుల్తాన్, వి కృష్ణమాచారి, మాయ, రాష్ట్ర కమిటీ సభ్యులు శారద, గీత, చామంతి లక్ష్మి, విజయేందర్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వియత్నాం మీడియాకు జర్నలిజం, ప్రజా సంబంధాలపై శిక్షణ ముగింపు

నవతెలంగాణ-హైదరాబాద్

వియత్నాం మీడియా నిపుణుల కోసం జర్నలిజం, ప్రజా సంబంధాలపై రెండు వారాల శిక్షణా కార్యక్రమం ముగిసింది. జర్నలిస్టులు శుక్ర, శనివారాలో ఆదివారం వియత్నాంకు బయలుదేరుతారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఐటీఈసీ ప్రోగ్రాం కింద భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ నిర్వహించింది. డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, డా. మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయెల్ మాట్లాడుతూ వేగవంతమైన సాంకేతిక పురోగతి, అభివృద్ధి చెందుతున్న కమ్యూనికేషన్ యుగంలో మీడియా నిపుణులు సత్యాన్ని అనుసరించాలని అన్నారు. కచ్చితమైన సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో, తద్వారా ప్రజాస్వామ్య పునాదులు, ప్రపంచ అవగాహనను బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మీడియా నిపుణులు తమ కెరీర్లో ఆయా దశలలో శిక్షణా కార్యక్రమాలకు హాజరవడం ద్వారా వారి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు తాజాపరుచుకోవాలని సూచించారు. భారతదేశంలో వైవిధ్యమైన క్రియాశీలక ప్రింట్ మీడియా వ్యవస్థలో భారీ సాంకేతిక పురోగతి సాధించిన డిజిటల్ మీడియా, ఫేస్‌బుక్, ఎక్స్ (గతంలో ట్విటర్), ఇన్‌స్టాగ్రామ్ యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.. ఈ కార్యక్రమం వియత్నాంలోని మీడియా నిపుణులను తమ దేశంలోని మీడియా పరిశ్రమకు అర్థవంతమైన సహకారం అందించడానికి ఉపయోగపడుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

ఆర్థిక సంస్కరణలు అనివార్యం !

- 70వేల మంది ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపునకు చర్యలు
- 2లక్షలకు పైగా సామాజిక సంక్షేమ కార్యక్రమాల రద్దు: అర్జెంటైనా అధ్యక్షుడి ప్రకటన

బ్రూనోఎయిర్స్ : రాబోయే మాసాల్లో 70వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను తొలగించే ప్రణాళికలు వున్నట్లు అర్జెంటైనా అధ్యక్షుడు జేవియర్ మైలీ ప్రకటించారు. ప్రభుత్వ పరిమాణాన్ని గణనీయంగా తగ్గించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇక్కడ ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన, ప్రభుత్వ పనులను నిలిపివేయాలని, ప్రావిన్షియల్ ప్రభుత్వాలకు నిధులను తగ్గించాలని, 2లక్షలకు పైగా సామాజిక సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. సామాజిక సంక్షేమ కార్యక్రమాలన్నీ అవినీతితో నిండిపోయాయని ఆయన వ్యాఖ్యానించారు. ఏ చర్యలు తీసుకున్నా ఈ ఏడాది ఎంతగానో అవసరమైన ఆర్థిక సమానతను సాధించడమే లక్ష్యంగా ఈ వ్యూహాన్ని రూపొందించినట్లు చెప్పారు. అందులో భాగంగానే ఈ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అర్జెంటైనాలో 35లక్షలమంది ప్రభుత్వ రంగ ఉద్యోగులు వుండగా, ఇప్పుడు తొలగించేది 70వేల మందినే, అయినా ఈ చర్యలకు శక్తివంతమైన కార్మిక సంఘాల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదురవగలదని భయపడుతున్నారు.

ఓటు వేయకుండా తిరస్కరించే హక్కు

- ఓటు వేయాలని ఓటర్లను అధికారులు బలవంతం చేయలేరు

న్యూఢిల్లీ : పోలింగ్ బూత్‌ల్లోకి వచ్చిన తరువాత కూడా ఓటు వేయడానికి తిరస్కరించే హక్కు ఓటర్లకు ఉంది. అయితే ఈ హక్కు గురించి దేశంలో చాలా మంది ఓటర్లకు తెలియదు. అవగాహన ఉండటం లేదు. లోక్‌సభ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో అర్హులైన ఓటర్లను పోలింగ్ బూత్‌లకు తీసుకునిరావడానికి భారత ఎన్నికల సంఘం ప్రచారం, అవగాహన విరివిగా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఓటర్లు పోలింగ్ బూత్‌లకు వచ్చిన తరువాత కూడా వారికి ఓటు వేయడానికి తిరస్కరించే హక్కు ఉందని, పోల్ ఆఫీసర్లు ఓటు వేయాలని ఓటర్లను బలవంతం చేయలేరని మనలో చాల మందికి తెలియదు. 1961 రూల్ 49-0 కింద ఓటర్లు ఈ హక్కును వినియోగించుకోవచ్చు. ఈ హక్కు, నన్ ఆఫ్ ది ఎబౌవ్ (నోటా) ఆప్షన్‌కు విభిన్నమైనది. నోటా అంటే పోటీ చేసే అభ్యర్థుల్లో ఎవరిపైనా తమకు విశ్వాసం లేదని తెలియజేయడానికి అనుమతిస్తుంది.

ఈ 'ఓటు తిరస్కరణ' హక్కు అనేది ఎన్నికల ప్రక్రియను ఓటరు పూర్తిగా విస్మరించడానికి అనుమతిస్తుంది. ఒక ఓటరు తన ఆధారాలను ధృవీకరించిన తరువాత కూడా బూత్‌లో ఓటు వేయడానికి నిరాకరిస్తే అప్పుడు బూత్ అధికారి ఫారం 17ఎలో నమోదు చేసుకోవాలి, 'ఓటు వేయడానికి నిరాకరించారు' అని వ్యాఖ్యానించి, సదరు ఓటరు సంతకం లేదా వేలిముద్ర తీసుకోవాలి. అంతే తప్ప ఓటు వేయాలని ఓటరను బలవంతం చేయకూడదు అని నిబంధనలు చెబుతున్నాయి. 'ఇది కొత్త హక్కు కాదు, కొంతకాలం నుంచి ఉనికిలో ఉంది, అయితే ఓటర్లకు దీని గురించి చాలా తక్కువ అవగాహన ఉంది. దేశంలో చాలా మందికి ఈ ఆప్షన్ గురించి తెలియదు' అని ఎన్నికల సంఘానికి చెందిన సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.

ఈ హక్కు గురించి ఓటర్లకు ఇసి అవగాహన కల్పిస్తుందా అనే ప్రశ్నకు 'ప్రస్తుతం అలాంటి ప్రణాళిక లేదు' అని ఆ అధికారి సమాధానం ఇచ్చారు. అదేవిధంగా ఓటర్లు ఓటింగ్‌కు దూరంగా ఉండటం ఎన్నికల ఫలితాలను ఏ విధంగానూ ప్రభావితం చేయదని, పోలైన ఓట్లలో అత్యధిక సంఖ్యలో చెల్లుబాటు అయ్యే ఓట్లను పొందిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తామని అధికారి చెప్పారు. 2019 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా వివిధ పోలింగ్ బూత్‌ల్లో 1,389 ఓట్లు తిరస్కరించబడ్డాయని అధికారి చెప్పారు. అయితే వీటిలో ఎన్ని 1961 రూల్ 49-0 కింద ఓటర్లు ఓట్లను తిరస్కరించారనే విషయాన్ని అధికారి వెల్లడించలేదు.



ఫుడ్ కంపెనీలో
భారీ అగ్నిప్రమాదం

అగ్నికి ఆహుతైన కంపెనీ, భారీగా ఆస్తి నష్టం

- తప్పిన ప్రాణం నష్టం
- ఖానాపూర్‌లోని కార్ల గోదాంలోనూ అగ్ని ప్రమాదం
- 25 కార్లు దగ్ధం

నవతెలంగాణ-రాజేంద్రనగర్/గండిపేట

కాటేదాన్ పాయల్ ఫుడ్ కంపెనీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం జరిగింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా కాటేదాన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు, కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలోని పాయల్ ఫుడ్ బిస్కెట్ కంపెనీలో గురువారం ఉదయం నాలుగు గంటల సమయంలో కంపెనీ మూడో అంతస్తులో యంత్రం దగ్గర మంటలు వ్యాపించాయి. అక్కడే పని చేస్తున్న కార్మికులు.. గమనించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ మంటలు ఆరకపోగా క్షణాల్లో వ్యాపించాయి. దాంతో కార్మికులందరూ బయటకు పరిగెత్తారు. కార్మికులు.. యాజమాన్యానికి, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది.. ఐదు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను ఆర్పడానికి తీవ్రంగా శ్రమించారు. సుమారు 6 గంటలు కష్టపడి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. సకాలంలో కార్మికులందరూ బయటకు రావడంతో ప్రాణనష్టం తప్పింది. ఘటన జరిగిన సమయంలో కంపెనీలో 50 మంది కార్మికులకుపైగా పని చేస్తున్నారు. మంటల ధాటికి కంపెనీ పూర్తిగా ధ్వంసమైంది. కంపెనీ ఏ క్షణాల్లోనైనా కూలిపోయే ప్రమాదం ఉంది. దాంతో ఆ కంపెనీలోకి ఎవరిని పోలీసులు అనుమతించలేదు. ఈ ఘటనలో కంపెనీకి భారీగా ఆస్తి నష్టం జరిగిందని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారి పూర్ణచంద్రరావు, రాజు పరిశీలించారు.

కంపెనీలో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలు సకాలంలో పని చేయకపోవడమే ఈ భారీ అగ్ని ప్రమాదానికి కారణమని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వరంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. అగ్ని ప్రమాద ఘటన తెలిసిన వెంటనే జైపాల్ రెడ్డి అక్కడికి వెళ్లి కార్మికులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంపెనీ యాజమాన్యం కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదిహేనేండ్ల క్రితం ఏర్పాటు చేసిన కంపెనీలో అప్పుడు అమర్చిన ఫైర్ సేఫ్టీ పరికరాలే ఉండటంతో అవి పనిచేయలేదన్నారు. నైట్‌షిఫ్ట్‌లో తక్కువ మంది కార్మికులు ఉండటంతో వెంటనే బయటకు రాగలిగారని, అదే పగలు జరిగి ఉంటే సుమారు 400 నుంచి 500 మంది కార్మికులు బయటకు రావడానికి అవస్థలు పడాల్సి వచ్చేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి నూతన సేఫ్టీ పరికరాలను అమర్చాలని డిమాండ్ చేశారు.

కార్ల గోదాంలో అగ్ని ప్రమాదం : 25 కార్లు దహనం

గండిపేట మండలం ఖానాపూర్‌లోని ఓ కార్ల గోదాంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 25 కార్లు పూర్తిగా దహనమయ్యాయి. నార్సింగి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి మున్సిపాలిటీలోని ఖానాపూర్‌లో కార్ల సర్వీస్ సెంటర్‌లో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. ఆ మంటలు గోదాం అంతటా వ్యాపించడంతో అక్కడే ఉన్న 25 కార్లు పూర్తిగా కాలిపోయాయి. గమనించిన నిర్వాహకులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. నార్సింగి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, కారణాలపై వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిలువు దోపిడే...



కార్మికులకు తీవ్ర అన్యాయం

కనీస వేతనమూ దక్కటం లేదు
దేశంలో యువతకు ఉద్యోగాలూ కష్టమే

'ఇండియా ఎంప్లాయ్ మెంట్ రిపోర్ట్'లో వెల్లడి

న్యూఢిల్లీ : భారత్‌లోని కార్మికులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారు. చేసిన పనికి తగిన వేతనం లభించటం లేదు. కనీస వేతనాలను కార్మికులకు దక్కేలా చట్టాలు చేసి, అమలు చేయాల్సిన ప్రభుత్వాలు మాత్రం దానిని పట్టించుకోవటం లేదు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్‌మెంట్(ఐహెచ్‌డీ) ఇటీవల ఆవిష్కరించిన ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024 ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. ఈ నివేదిక ప్రకారం.. దేశవ్యాప్తంగా 60 శాతం మంది సాధారణ కార్మికులు తమకు రావాల్సిన కనీస వేతనానికీ నోచు కోలేకపోతున్నారు. "సాధారణ వ్యవసాయ కార్మికులలో 62 శాతం మంది, నిర్మాణ రంగంలో 70 శాతం మంది కార్మికులు 2022లో నిర్దేశించిన రోజువారీ కనీస వేత నాలను పొందలేదు" అని నివేదిక పేర్కొన్నది.

ఈ నివేదికలో కీలకంగా వ్యవహరించిన లేబర్ ఎకనామిస్ట్ రవి శ్రీవాస్తవ మాట్లాడుతూ.. మధ్యవర్తిత్వ సంస్థల ద్వారా ఒప్పందం చేసుకున్న నైపుణ్యం లేని కార్మికులు ఎదుర్కొంటున్న శ్రమ, వేతన దోపిడీని ఎత్తి చూపారు. కాంట్రాక్టర్లు.. కార్మికుల సంపాదనలో కొంత భాగాన్ని లాగేసుకోవటంతో కనీస వేతనం కూడా వారికి అందకుండా పోతున్నదని చెప్పారు. "నా భార్య కిరాణా షాపులో సేల్స్‌పర్సన్‌గా పనిచేస్తున్నది. మా మొత్తం సంపాదన నెలకు రూ. 20,000 కంటే తక్కువ. అద్దెకు ఉంటున్నాం. మేము జీవితాన్ని అతి కష్టం మీద నెట్టుకొస్తున్నాం"అని ఢిల్లీలో పని చేసే ఒక సెక్యూరిటీ గార్డు చెప్పాడు.

నివేదిక ప్రకారం.. 2019 తర్వాత అధిక ఉత్పాదకత తయారీ, సేవా రంగాలలో తగినంత ఉద్యోగ కల్పన జరగకపోవటంతో నాణ్యమైన ఉద్యోగాల కొరత ఉన్నది. 2000-2019 మధ్య, తక్కువ ఉత్పాదకత కలిగిన వ్యవసాయం నుంచి సాపేక్షంగా అధిక ఉత్పాదకత కలిగిన వ్యవసాయేతర రంగాలకు ఉపాధిలో తిరోగమనం కనిపించింది. మహమ్మారి సంబంధిత ఆర్థిక మందగమనంతో వ్యవసాయ రంగం కాని సెక్టార్లలో పని అవకాశాలు లేకపోవటంతో.. వారు వ్యవసా యంలో జీవనాధార కార్యకలాపాలకు తిరిగి రావటమే ఈ పెరుగుదలకు కారణంగా కనిపిస్తున్నది.

"పలు సర్వేలు యువతలో నైపుణ్యాలు లేవని, ఉపాధి పొందటం లేదని చెప్పాయి. మేము ఆ సమస్యను కూడా విశ్లేషించాము. దేశంలో తగిన నాణ్యతతో తగినంత ఉద్యోగాలు సృష్టించబడటం లేదు"అని శ్రీవాస్తవ అన్నారు.

"అత్యున్నత స్థాయి విద్య ఉన్న యువతలో మెరుగైన నాణ్యమైన ఉద్యోగాలు కేంద్రీకృతమై ఉన్నాయి. కానీ ఉద్యోగ కల్పన అనేది వారి విద్య, నైపుణ్యం కంటే తక్కువ ప్రమాణాలతో ఉండటం వంటి వివిధ కారణాల తోనూ విద్యావంతులైన యువకులలో అధిక భాగం నిరుద్యోగులుగా మిగిలిపోయారు" అని శ్రీవాస్తవ చెప్పారు. అయితే, ఇలా వెలువడు తున్న పలు జాతీయ, అంతర్జాతీయ నివేదికలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిని సారించి ఈ సమస్యకు తగిన పరిష్కారాన్ని కనుగొనాలని విద్యావేత్తలు, నిపుణులు, సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు.

కేకే..కాక..

(మొదటి పేజీ తరువాయి)

సెక్రెటరీ జనరల్ పదవినిచ్చాం, రెండుసార్లు రాజ్యసభకు పంపాం, మీ కూతురికి హైదరాబాద్ మేయర్ పదవిని కట్టబెట్టాం. అయినా ఎందుకు ఇలా చేస్తున్నారు..? కష్ట కాలంలో పార్టీని వీడటం సరికాదు...' అంటూ గులాబీ బాస్ నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా కేకే తన పట్టును వీడలేదు. దీంతో ఆయనపై కేసీఆర్ తీవ్ర అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ '84 ఏండ్ల వయసులో పార్టీ మారి ఏం చేస్తావ్...' అంటూ సీరియస్ అయ్యారు. ప్రతిగా 'కాంగ్రెస్ నా సొంతిల్లు. ఆ పార్టీతో ఎన్నో ఏండ్ల అనుబంధముంది. నేను అందులోనే చస్తా...' అంటూ కేకే ఘాటుగా సమాధానమిచ్చారు. ఈ వాదనలకు, వాగ్వాదాలకు ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ గురువారం వేదికైంది.

ఇటీవల కేకే యూట్యూబ్ ఛానళ్లలో బీఆర్ఎస్‌ను, కేసీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి విదితమే. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో స్థానానికే పరిమితమవుతుందంటూ ఆయన ఆ సందర్భంగా కామెంట్ చేశారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న కేసీఆర్...కేకేను గురువారం తన ఫామ్‌హౌస్‌కు పిలిపించుకున్నారు. ఆయనతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటు చేసుకున్నాయని తెలిసింది. 'మీకు, మీ కుటుంబానికి బీఆర్ఎస్ ఏం తక్కువ చేసింది..? పదేండ్లపాటు పదవులు అనుభవించి, ఇప్పుడు కష్టకాలంలో పార్టీని వీడతామంటే ఎలా...?' అంటూ కేసీఆర్, కేశవరావును బుజ్జగించేందుకు ప్రయత్నించారని సమాచారం. పార్టీ మారటమనేది కరెక్టు కాదనీ, ఆ ఆలోచనను విరమించుకోవాలని ఆయన కేకేకు సూచించారు.

అయినా మెత్తబడని కేశవరావు... అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి గల కారణాలను ఏకరువు పెట్టారు. కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యుల వైఖరి, వ్యవహారశైలి వల్ల పార్టీ క్రమక్రమంగా ప్రజలకు దూరమైందని స్పష్టం చేశారు. దీంతోపాటు ప్రస్తుతం పార్టీ పరిస్థితి, దాని వైఫల్యాలు, లోక్‌సభ ఎన్నికల్లో బలాబలాలు, తాను పార్టీ మారటానికి గల కారణాలను పేర్కొంటూ ఆయన కేసీఆర్‌కు ఒక లేఖ సమర్పించినట్టు బీఆర్ఎస్ వర్గాలు వివరించాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్, కాళేశ్వరంలో అవినీతి, పార్టీ ఫిరాయింపులను కేసీఆర్ ప్రోత్సహించటం, అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతలను అవమానించటం, దుర్భాషలాడటం తదితరాంశాలను ఆయన అందులో ప్రస్తావించారు. తన రాజకీయ అనుభవాన్ని, బీఆర్ఎస్ వైఫల్యాలను కూడా ఆయన స్పష్టంగా లేఖలో వివరించారు. ఆ లేఖపై కూడా కేసీఆర్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'పార్టీ పరిస్థితి మీరనుకున్నట్టుగా లేదు...' అంటూ ఆయన సీరియస్ అయ్యారు. కేసీఆర్ ఈ రకంగా స్పందిస్తుండగానే... తాను కాంగ్రెస్‌లోకి వెళు తున్నట్టు కేకే స్పష్టం చేశారు. ఇదే విషయమై కేసీఆర్ మాట్లాడుతుండగానే, ఆయన మధ్యలోంచే బయటకు వచ్చేశారు. ఎర్రవెల్లి నుంచి నేరుగా హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్న కేకే... అక్కడ అప్పటికే వేచి ఉన్న మీడియా ప్రతినిధులపై కస్సుబుస్సులాడారు. 'నన్ను విజువల్స్ తీసుకోండి...' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత కొద్ది సేపటికి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, గడ్డం అరవింద్‌రెడ్డి తదితరులు కేకే ఇంటికి వచ్చారు. ఈనెల 30న హైదరాబాద్ మేయర్, కేకే కూతురు గద్వాల విజయలక్ష్మి కాంగ్రెస్‌లో చేరనున్న సంగతి తెలిసిందే. అదే రోజు కేకేతోపాటు ఇంద్రకరణ్, గడ్డం అరవింద్ కూడా హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారని సమాచారం.

కేసీఆర్‌తో చర్చించిన పలు అంశాలపై కేకే గురువారం సాయంత్రం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆయన కూతరు, మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ... అధి కార పార్టీలో ఉంటేనే పనులవుతాయి, ప్రజా సమస్యలను సులువుగా పరిష్కరించవచ్చని వ్యాఖ్యా నించారు. అందుకే తాను కాంగ్రెస్‌లో చేరబోతు న్నట్టు వెల్లడించారు. కాగా కేకే కుమారుడు విప్లవ్ కుమార్ మాత్రం తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేయటం గమనార్హం.

ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన
యేసు త్యాగం గొప్పది

- మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మానవాళిని తమ పాపాల నుంచి రక్షించేందుకు శిలువనెక్కి తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యేసుక్రీస్తు త్యాగనిరతి గొప్పదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకుని యేసు క్రీస్తు జీవితంలోని ఆదర్శాలను ఆమె స్మరించుకున్నారు. ఒకరికి మంచి చేయడంలోనే ఎంతో ఆత్మ సంతృప్తి ఉంటుందనే సందేశాన్ని యేసు క్రీస్తు జీవితం మనకు అందిస్తుందని మంత్రి తెలిపారు. క్రీస్తు జీవించిన కాలం ఆధారంగా మానవ చరిత్రను క్రీస్తు పూర్వం, క్రీస్తు శకం అని విభజించేంతగా ఈ భువిపై క్రీస్తు ప్రభావం ఉందని సురేఖ చెప్పారు. క్రీస్తు ఆచరించిన ప్రేమ, సహనం, కరుణ, త్యాగం అనే గుణాలను నిత్య జీవితంలో ఆచరించి యేసును మనలో నిలుపుకోవచ్చని పేర్కొన్నారు. అశాంతితో కొట్టుమిట్టాడుతున్న సమాజానికి క్రీస్తు బోధనలు సరైన దారి చూపుతాయని మంత్రి సురేఖ తెలిపారు.

మండుతున్న ఎండలు

- అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- 20కిపైగా జిల్లాల్లో 40 డిగ్రీల పైనే

వాతావరణంలో మార్పులే కారణం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భూ తాపం, వాతావరణంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో ఈ సారి ఎండలు దంచి కొడుతాయని శాస్త్ర వేత్తలు అంచనా వేస్తున్నారు. గురువారం రాష్ట్రంలోని 20కిపైగా జిల్లాల్లో 40 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్చి చివరి వారంలోనే 43 డిగ్రీలు దాటిపోవడం గమనార్హం. వచ్చే రెండు రోజులు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో గురువారం అత్యధికంగా 43.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. ఏప్రిల్ మొదటి వారంలోనే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతాయని భావిస్తున్నారు.

ఎండల పట్ల అప్రమత్తం: నిపుణులు

ఎండల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలో ఇప్పుడున్న ఉష్ణోగ్రత కన్నా రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ప్రమాదమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ విపత్తుల నిర్వహణ సంస్థ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఎండలో తిరిగేవారు, శారీరక శ్రమ చేసే వారు రక్షణగా తలకు గుడ్డ చుట్టుకోవడంతో పాటు తరచూ నీరు తాగాలని సూచించారు. అత్యవసరమైన పనులు లేనివారు మధ్యాహ్నం ఎండలో తిరగవద్దంటూ హెచ్చరించారు.

రాష్ట్రంలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలు

1.	దస్తురాబాద్ (నిర్మల్)	43.1 డిగ్రీలు
2.	సుజాతనగర్ (భద్రాది కొత్తగూడెం)	42.9 డిగ్రీలు
3.	అసిఫాబాద్ (కొమురం భీమ్ అసిఫాబాద్)	42.5 డిగ్రీలు
4.	భద్రాచలం (భద్రాది కొత్తగూడెం)	42.4 డిగ్రీలు
5.	తిమ్మాపూర్ (నల్లగొండ)	42.4 డిగ్రీలు
6.	శివన్నగూడెం(నల్గొండ)	42.3 డిగ్రీలు
7.	బంగారుగడ్డ (నల్లగొండ)	42.3 డిగ్రీలు

సెక్యూరిటీ గార్డుల కనీస వేతనం
రూ.28 వేలు పెంచాలి

ప్రభుత్వానికి సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



ప్రయివేట్ సెక్యూరిటీ గార్డుల కనీస వేతనం రూ. 28,000లుగా నిర్ణయించా లని సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం కార్మిక శాఖ డైరెక్టర్‌ను కలిసి యూనియన్ నాయకులు వినతి పత్రం అందించారు. తక్షణం జీఓ నెం.21ను గెజిట్ చేసి అమలు చేయాలని ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు. సాధ్యం కాని పక్షంలో జీఓ ఆర్‌టి నెం.81కి సవరణలు చేసి సెక్యూరిటీ గార్డ్‌ల కనీస వేతనం రూ. 27,781లు నిర్ణయించడంతో పాటు, డీఏ రూ.16.28 పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ జీ.వోలో సవరణలు చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్ రావు, కార్యదర్శి బి.మధు, తెలంగాణ ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్స్ అండ్ అలైడ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ యాటల సోమన్న సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జె.కుమార స్వామి, నాయకులు సి.మల్లేష్ తదితరలు పాల్గొన్నారు.

డబ్బుకు బీజేపీ దాసోహం

(మొదటి పేజీ తరువాయి)

మోడీ సర్కారు స్పెక్ట్రమ్ పొందటం కోసం వన్‌వెబ్‌కు స్పేస్ ఆథరైజేషన్‌ను మంజూరు చేయటం గమనార్హం. 2023 టెలికాం బిల్లు స్పెక్ట్రమ్‌ను వేలం వేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశం మోడీ ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావమూ చూపలేదు. డిసెంబర్ 18, 2023న లోక్‌సభలో కొత్త టెలికమ్యూనికేషన్స్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ బిల్లు వేలం ద్వారా కాకుండా నిర్దిష్ట ఉపగ్రహ ఆధారిత సేవల" కోసం స్పెక్ట్రమ్ అడ్మినిస్ట్రేటివ్ కేటాయింపులకు మార్గం సుగమం చేస్తుంది. 143 మంది ప్రతిపక్ష ఎంపీలను ఉభయ సభల నుంచి సస్పెండ్ చేయటంతో బిల్లు డిసెంబర్ 20న లోక్‌సభలో వాయిస్ ఓటింగ్ ద్వారా ఆమోదించబడింది. ఒకరోజు తర్వాత రాజ్యసభ బిల్లును ఆమోదించింది. క్రిస్మస్ వేళ భారత రాష్ట్రపతి ఈ బిల్లుపై సంతకం చేసి చట్టం చేశారు.

బాండ్లు, ట్రస్ట్‌లతో 'భారతి గ్రూపు'

భారతి ఎంటర్‌ప్రైజెస్ భారతీయ రాజకీయ పార్టీలకు అధికారికంగా నిధులు సమకూర్చటానికి రెండు మార్గాలను ఉపయోగించింది. అవి ఎలక్టోరల్ బాండ్‌లు, ఎలక్టోరల్ ట్రస్ట్‌లు. ఎలక్టోరల్ ట్రస్ట్ అనేది లాభాపేక్ష లేని సంస్థ. దీని ద్వారా కార్పొరేషన్‌లు, వ్యక్తులు తమ విరాళాలను రాజకీయ పార్టీలకు పంపవచ్చు. అయితే పన్ను మినహాయింపులు ఇందులో ఉంటాయి. "ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్" అని పిలువబడే దేశంలో అతిపెద్ద ఎలక్టోరల్ ట్రస్ట్ 2013లో భారతి గ్రూప్ ద్వారా ప్రారంభించబడింది. ఇది అతిపెద్ద దాతలలో ఒకటిగా కొనసాగుతున్నది. ప్రుడెంట్ తన విరాళాలలో ఎక్కువ భాగాన్ని బీజేపీకి నిరంతరం అందజేస్తున్నది.

2019లో బీజేపీ ఎక్కువ మెజారిటీతో అధికారంలోకి వచ్చినప్పుడు ప్రుడెంట్ దాదాపు రూ. 218 కోట్లను ఆ పార్టీకి విరాళంగా అందించింది. ఆ ఏడాది ప్రుడెంట్‌కు భారతి రూ.27.25 కోట్లు విరాళంగా అందించింది. అదే ఏడాది ఎలక్టోరల్ బాండ్ల ద్వారా భారతి.. బీజేపీకి రూ.51.4 కోట్లు ఇచ్చింది. ఆ తర్వాతి సంవత్సరంలో భారతి.. ప్రుడెంట్‌కు రూ. 10 కోట్లు విరాళంగా ఇచ్చింది. కానీ ఎలాంటి ఎలక్టోరల్ బాండ్‌లనూ కొనుగోలు చేయలేదు.

అలాగే, భారతి గ్రూపు 2021, 2022 ఏడాదుల్లో బాండ్ల ద్వారా బీజేపీకి రూ. 35 కోట్లు అందించింది. 2023లో ఈ సంఖ్య అకస్మాత్తుగా రూ. 100 కోట్లకు చేరుకున్నది. ఇవన్నీ యూటెల్‌శాట్ వన్‌వెబ్ బ్రాడ్‌బ్యాండ్ ఒప్పందాన్ని పొందే రోజుల ముందు కొనుగోలు చేయబడటం గమనార్హం.

2019-2024 మధ్య, గ్రూప్ కంపెనీలు భారతీ ఎయిర్‌టెల్ లిమిటెడ్, భారతీ ఇన్‌ఫ్రాటెల్ లిమిటెడ్, భారతీ టెలిమీడియా లిమిటెడ్ రూ. 247 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేశాయి. రూ. 236.4 కోట్లు(95 శాతానికి పైగా) విరాళం ఇచ్చాయి. ఎన్నికల సంఘం ఎలక్టోరల్ బాండ్ల డేటా విశ్లేషణ దీనిని స్పష్టం చేస్తున్నది. అయితే, ఈ విధమైన విరాళాల విషయంలో లోతైన దర్యాప్తు అవసరమున్నదని రాజకీయ విశ్లేషకులు, నిపుణులు, మేధావులు సూచిస్తున్నారు.

ఖాతాదారుల అనుమతి లేకుండానే సొమ్ము మాయం

- ప్రధాని బీమా పథకాల పేరిట బ్యాంకుల మాయాజాలం
- పలు చోట్ల అక్రమాలు...అవకతవకలు

న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రారంభించిన బీమా పథకాల పేరిట మీ బ్యాంక్ ఖాతాల నుండి మీ అనుమతి లేకుండానే సొమ్ము మాయం అవుతోందా? దేశంలోని అనేక మంది బ్యాంక్ ఖాతాదారుల నుండి ఇప్పుడు ఇదే రకమైన ఫిర్యాదులు వస్తున్నాయి. మోడీ ప్రభుత్వ బీమా పథకాల పేరు చెప్పి తమ అనుమతి పొందకుండానే ఖాతాల నుండి సొమ్మును తీసేసుకుంటున్నారని వారు మండిపడుతున్నారు. దీంతో కొన్ని బ్యాంకులు వినియోగదారుల అనుమతి పొందిన తర్వాతే వారి ఖాతాల నుండి సొమ్మును డెబిట్ చేస్తున్నాయి.

నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై), ప్రమాద బీమా పథకం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బీవై) పథకాలను ప్రవేశపెట్టింది. అయితే బ్యాంకులు తమ ఖాతాదారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోకుండానే ఈ పథకాలకు వారి పేర్లను నమోదు చేశాయి. అప్పటి నుండి ప్రీమియం కోసం ఏటా కొంత మొత్తాన్ని వారి ఖాతాల నుండి తీసుకుంటున్నాయి. అటల్ పెన్షన్ యోజన



(ఏపీవై) పేరిట కేంద్రం తీసుకొచ్చిన మరో బీమా పథకంలోనూ ఇవే సమస్యలు ఎదురయ్యాయి. పేదలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రధాని మోడీ 2015 మేలో ఈ సంక్షేమ పథకాలను ప్రారంభించారు. పీఎంజేజేబీవై పథకానికి ఏటా రూ.436, పీఎంఎస్‌బీవైకి ఏటా రూ.20 ప్రీమియం వసూలు చేస్తున్నారు. ఈ మొత్తం వినియోగదారుల బ్యాంక్ ఖాతాల నుండి దానంతట అదే డెబిట్ అవుతోంది.

పీఎంజేజేబీవై పథకంలో పాలసీదారులు ఏ కారణం చేతనైనా చనిపోతే అతని నామినీకి రెండు లక్షల రూపాయలు అందజేస్తారు. పీఎంఎస్‌బీవై కింద పాలసీదారుడు ప్రమాదంలో చనిపోతే రెండు లక్షల రూపాయలు, తీవ్రంగా గాయపడితే లక్ష రూపాయలు ఇస్తారు. ఏపీవై పథకం కింద 60 సంవత్సరాలు దాటిన పాలసీదారుకు నెలవారీగా ఐదు వేల రూపాయల పెన్షన్ అందిస్తారు.

అయితే పాలసీదారులు లేదా ఖాతాదారుల అంగీకారం లేకుండానే బ్యాంక్ సిబ్బంది ఆయా బీమా పథకాలను క్రియాశీలకం చేసేందుకు బోగస్ నామినీల పేర్లను చేరుస్తున్నారని, తప్పుడు సమాచారాన్ని నమోదు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ ఒత్తిడిని తట్టుకునేందుకే బ్యాంకులు ఇలాంటి తప్పుడు పద్ధతులు అనుసరిస్తున్నాయని తెలుస్తోంది.

'బీమా పథకాలలో తమ పేర్లు చేర్చినట్లు, ఖాతాల నుండి ప్రీమియం సొమ్ము డెబిట్ అవుతున్నట్లు చాలా మంది బ్యాంక్ ఖాతాదారులకు తెలియడం లేదు. దీనివల్ల పాలసీదారుడు చనిపోతే వారి కుటుంబసభ్యులు ఆర్థిక ప్రయోజనం పొందే అవకాశం లేకుండా పోతోంది' అని ఆర్టికల్-14.కామ్ తెలిపింది. ఈ తరహా అక్రమాలు సంస్థాగతమై పోయాయి. ప్రాంతీయ, జోనల్, కేంద్ర కార్యాలయాలలో ఇవి సర్వసాధారణమయ్యాయి.

అంతేకాదు...అవకతవకలకు పాల్పడాలంటూ అవి బ్రాంచ్ కార్యాలయాలకు హితబోధ కూడా చేస్తున్నాయి. ఖాతాదారులను ఒకేసారి పెద్ద సంఖ్యలో బీమా పథకాల్లో చేర్చడానికి బ్యాంకులు అడ్డదారులు తొక్కుతున్నాయి. ఇందుకోసం 'బల్క్ యాక్టివేషన్' అనే విధానాన్ని అమలు చేస్తున్నాయి. దీనికింద బ్యాంకులు ఒకేసారి వినియోగదారుల వివరాలను బీమా యాక్టివేషన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. వాటిని ఆమోదించవచ్చు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి బ్యాంకులు ఇలాంటి అక్రమ పద్ధతులను అనుసరిస్తున్నాయి. దేశంలోని అతి పెద్ద బ్యాంక్ అయిన ఎస్‌బీఐ, రెండో అతి పెద్ద బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా లక్ష్యాలను చేరుకోవడానికి బల్క్ యాక్టివేషన్ విధానాన్ని అమలు చేస్తున్నాయి.



న్యాయవ్యవస్థ సమగ్రతపై దాడి

ప్రయత్నిస్తున్నాయి. న్యాయపరమైన ప్రక్రియలను ప్రభావితం చేసి, కోర్టు ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నాయి. ఇందుకోసం వారు అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. కోర్టులపై ప్రజల్లో విశ్వాసాన్ని తగ్గించేందుకు న్యాయస్థానాల కీలక తీర్పులపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు. ఈ మధ్య కొందరు న్యాయవాదులు పగలు రాజకీయ నాయకులను సమర్థించడం, రాత్రి మీడియాతో న్యాయమూర్తులను ప్రభావితం చేయటం వంటి అంశాలు బాధాకరం" అని లాయర్లు ఆందోళన వ్యక్తం చేశారు. "రాజకీయ నాయకులు కొందరిపై అవినీతి ఆరోపణలు చేయటం.. ఆ తర్వాత వారినే కోర్టుల్లో సమర్థించటం ఆశ్చర్యంగా ఉన్నది. కోర్టు నిర్ణయాలు తమకు అనుకూలంగా రాకపోతే వెంటనే బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేస్తూ న్యాయమూర్తులపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యక్తిగత, రాజకీయ కారణాలతో కోర్టు ప్రతిష్ఠను దెబ్బతీసే ఇలాంటి ప్రయత్నాలను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. ఇలాంటి వాటిపై మౌనంగా ఉంటే.. హాని చేయాలనుకునేవారికి మరింత బలం ఇచ్చినట్టే అవుతుంది. న్యాయస్థానాల కోసం నిలబడాల్సిన సమయం ఆసన్నమైంది. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును కోరుతున్నాం" అని న్యాయవాదులు తమ లేఖలో వివరించారు.

సంపాదకీయం

మాస్కో మారణకాండలో పశ్చిమ దేశాల హస్తం!

గత శుక్రవారం నాడు మాస్కో శివార్లలోని ఒక సంగీత కచేరీ హాలులో జరిపిన మారణకాండలో మరణించిన వారి సంఖ్య గురువారం నాటికి 143కు చేరింది. మరో 360 మంది గాయపడినట్లు, 143 మంది జాడ తెలియటం లేదని ఫిర్యాదులు వచ్చినట్లు మాస్కో టైమ్స్ పత్రిక రాసింది. అమాయకులను బలిగొన్న ఈ దుర్మార్గాన్ని యావత్ ప్రపంచమూ ఖండించింది. దీనికి పాల్పడింది నిర్దిష్టంగా ఎవరన్నది వారం కావస్తున్నా వెల్లడికాలేదు. వర్తమాన అంతర్జాతీయ రాజకీయాల పూర్వరంగంలో లోకజ్ఞానం ప్రకారం ఆలోచించినా, రష్యా అధికారులు చెబుతున్న దాని ప్రకారమూ కూడా పశ్చిమ దేశాల కుట్రలో భాగంగానే ఇది జరిగినట్లు కనిపిస్తోంది. రష్యా నుంచి ఎలాంటి ప్రకటన రాకముందే ఉక్రెయిన్‌కు ఎలాంటి సంబంధమూ లేదని అమెరికా కోయిల ముందుగానే కూసింది. ఆఫ్ఘనిస్తాన్ ఐసిస్-కె సంస్థ పేరుతో వెలువడినట్లు చెబుతున్న ప్రకటనను చూపి దాడి జరిపింది ఐఎస్ తీవ్రవాదులేనని పశ్చిమదేశాల వార్తా సంస్థలు పెద్దఎత్తున ప్రచారం చేశాయి. ఒకవేళ అదే నిజమనుకుంటే ఈ సంస్థ ఏర్పాటు వెనుక అమెరికా ఉందన్నది బహిరంగ రహస్యం. ఐఎస్ తీవ్రవాదులు దాడి చేయాల్సిన పరిస్థితులేమీ లేవని రష్యన్ అధికారులు దాన్ని కొట్టిపారవేశారు. సిరియాలో ఐఎస్ తీవ్రవాదులను రష్యా అణచివేస్తున్నదని, గతంలో ఆఫ్ఘనిస్తాన్‌లో రష్యా అణచివేతకు ప్రతీకారంగా ఇది జరిగిందంటూ కథనాలను ప్రచారం చేశారు.

> సోవియట్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశాలుగా ఏర్పడిన తరువాత రష్యాతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయనేందుకు ఇదొక నిదర్శనం.అలాంటి సామరస్యతను దెబ్బతీసేందుకు, రష్యా సరిహద్దుల్లో కుట్రలకు తెరలేపేందుకు కూడా కుట్ర చేసి ఉండవచ్చు. తమ దేశ భద్రతకు పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌ను అడ్డుపెట్టుకొని ముప్పుతెస్తున్నట్లు భావిస్తున్న రష్యన్లు ఈ కుట్రను అర్ధం చేసుకుంటారనే అనుకోవాలి. దాడి వెనుక అమెరికా, బ్రిటన్, ఉక్రెయిన్ ఉన్నట్లు రష్యన్ భద్రతా విభాగ డైరెక్టర్ ప్రకటించాడు.

నాటో దేశాల తొత్తుగా మారిన ఉక్రెయిన్‌పై 2022 ఫిబ్రవరి నుంచి రష్యా జరుపుతున్న సైనిక చర్య 763వ రోజుకు చేరింది. పశ్చిమ దేశాలు ఎన్ని విధాలుగా సాయం చేసినప్పటికీ ఉక్రెయిన్ చావుదెబ్బలు తింటున్నది.రష్యాను వెనక్కు కొట్టే స్థితి కనిపించటం లేదు. దీన్నుంచి దృష్టి మళ్లించేందుకు, పుతిన్ సర్కార్‌పై వ్యతిరేకతను



రెచ్చగొట్టేందుకు పశ్చిమ దేశాలు చేయని ప్రయత్నాలు లేవు. అనేక దేశాలలో కిరాయిమూకలను రంగంలోకి దించినట్లుగానే ఉక్రెయిన్‌లో కూడా పశ్చిమ దేశాల ఆర్థిక సాయంతో కిరాయి మూకలను రంగంలోకి దించారు. వారిలో కొందరినీ దీనికి వినియోగించి ఉండవచ్చు. గణనీయ సంఖ్యలో మధ్య ప్రాచ్యం, ఇస్లామిక్ దేశాల నంచి ఇలాంటి వారికి శిక్షణ ఇచ్చి తమ మీద దాడులకు వినియోగి స్తున్నట్లు రష్యా చెబుతోంది. మాస్కో ఉగ్రవాద మారణకాండ తరువాత అనేకమందిని టర్కీలో అనుమానంతో అదుపులో తీసుకున్నారు. నాటో కూటమి దేశమే అయినప్పటికీ రష్యాతో టర్కీ సత్సంబంధాలను కలిగి ఉంది. ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు తొలి రోజుల్లో చొరవ చూపింది కూడా ఈ దేశమే.


సిరియా ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు అమెరికా, పశ్చిమదేశాలు ఐఎస్ తీవ్రవాదులను సమీకరించి అన్ని రకాల సాయం చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. సిరియాకు మద్దతుగా రష్యా ఉంది. ఇది ఇప్పటికిప్పుడు జరిగింది కాదు, దీర్ఘకాలంగా జరుగుతున్న అక్కడి పరిణామాలకు ఇప్పుడు ప్రతీకారం తీర్చుకున్నారన్న కథ అతకటం లేదు. అదేవిధంగా ఆఫ్ఘనిస్తాన్ సంస్థ పేరుతో జరుపుతున్నది కూడా కట్టుకథే. ఐఎస్ తీవ్రవాదుల పేరుతో మరిన్ని దాడులు జరిపేందుకు వేసిన ఎత్తుగడ కూడా కావచ్చు. సంగీత కచేరీ హాలులో గుమికూడింది క్రైస్తవులని, వారి మీద ఇస్లామిక్ తీవ్రవాదులు దాడి చేశారంటూ అల్లిన కథ కూడా మత కోణంవైపు మళ్లించేందుకు ఉద్దేశించిందన్నది స్పష్టం. పూర్వపు సోవియట్‌లోని మధ్య ఆసియా రిపబ్లిక్‌లైన ఉజ్బెకిస్తాన్, కిర్గిజిస్తాన్, తజకిస్తాన్‌ల నుంచి వచ్చిన కోటి మంది వలస కార్మికులు రష్యాలో పని చేస్తున్నారు. మతకోణాన్ని జోడించి రెచ్చగొడితే ఈ కార్మికులపై స్థానికులు రెచ్చిపోతారన్న దుష్ట మంత్రాంగం కూడా ఉంది. అయితే ఇప్పటివరకు ఎక్కడా అలాంటి అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకోకపోవటం గమనించాల్సిన అంశం. ఈ దేశాల వారు ఎలాంటి వీసాలతో నిమిత్తం లేకుండా రష్యాలో ప్రవేశించవచ్చు. సోవియట్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశాలుగా ఏర్పడిన తరువాత రష్యాతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయనేందుకు ఇదొక నిదర్శనం. అలాంటి సామరస్యతను దెబ్బతీసేందుకు, రష్యా సరిహద్దుల్లో కుట్రలకు తెరలేపేందుకు కూడా కుట్ర చేసి ఉండవచ్చు. తమ దేశ భద్రతకు పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌ను అడ్డుపెట్టుకొని ముప్పుతెస్తున్నట్లు భావిస్తున్న రష్యన్లు ఈ కుట్రను అర్థం చేసుకుంటారనే అనుకోవాలి.

దాడి వెనుక అమెరికా, బ్రిటన్, ఉక్రెయిన్ ఉన్నట్లు రష్యన్ భద్రతా విభాగ డైరెక్టర్ ప్రకటించాడు. దాడులు జరిపిన వారు ఎవరన్నది ఇప్పటికీ తేలనప్పటికీ, ఒక వేళ వారు ఇస్లామిక్ దేశాలకే చెందినప్పటికీ పశ్చిమదేశాల కుట్రలో భాగంగానే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారన్నది నిస్సందేహం.

సరైన ప్రశ్నకు తప్పుడు సమాధానమే మతం!

> మతాన్ని బూచిగా చూపుతూ పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వ పథకాలు ఎలా ఉన్నాయో చూడండి. ఎవడి పైసలతో వాడే బ్యాంక్ ఎకౌంట్ తెరిస్తే దాని పేరు 'జన్‌ధన్'-ఎవడి ఇల్లు వాడే ఊడ్చుకుంటే దానికి 'స్వచ్ఛ భారత్' ఎవడి పిల్లని వాడే కని పెంచుకుంటే దానికి 'బేటీ బచావ్ బేటీ పడావ్' - అని పేరు. ఆ పిల్ల కోసం ఎకౌంట్లో పైసలు దాస్తే-దానికే 'సుకన్య సమృద్ధి యోజన' అని పేరు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ప్రజలకేం చేసినట్టో? ఈ మాత్రం దానికి పిచ్చివాళ్ళంతా గంతులేస్తూ తప్పెట్లూ తాళాలతో ప్రచారాలు చేస్తున్నారయే. ఈ దేశ ప్రజలు ప్రాణాలకు భలే మోపయ్యారు వీరంతా! హిందూ మతోద్ధారకులు!!

ఈ దేశంలో ఇప్పుడు అధికారంలో ఉండి, ప్రజలకు తప్పుడు సమాధానాలు ఇస్తున్న వారెవరూ? ప్రస్తుత పాలకులే! మతాన్ని ఒక తప్పుడు సమాధానంగా ప్రజల ముందుకు తేవడం-పైగా, ప్రశ్నించిన వారిని జైలుకి పంపడం, లేదా చంపేయడం చేస్తున్నారు. అంతకన్నా ఈ పదేండ్ల కాలంలో వీరు సాధించింది ఏముందీ? కార్ల్ మార్క్స్ ఏమన్నాడు? "ప్రజలకు నిజమైన ఆనందాన్ని అందివ్వాలంటే భ్రమలు కల్పించే మతాన్ని రద్దుచేయాలి. భ్రమలు పోవాలని కోరడమంటే, ఆ భ్రమలు కలిగించే పరిస్థితుల్ని మనం మార్చు కోవాలి!" అని! అబ్బే! మన దేశ నాయకులకు ఇలాంటి మాటలు చెవికెక్కవు, ఎక్కినా, అస్సలు అర్థంకావు "భారతదేశానికి దేవుడిచ్చిన బహుమానం - మోడీ" అని అన్నారు వెంకయ్య నాయుడు. ఆయన దేశానికి ఉపాధ్యక్షుడయ్యాడు. మధ్యప్రదేశ్ వ్యవసాయ మంత్రి మరింత రెచ్చిపోయి "మోడీ రాముడు కృష్ణుడు లాగ దేవుడి అవతారమని" పొగిడాడు. "దేవతల రాజు మోడీ"- అని అన్నది ఎవరో కాదు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డా. ఇవన్నీ పిచ్చి ప్రేలాపనలని ఈ దేశ ప్రజలను కుంటే- దానికి బీజేపీ వారి ప్రమేయం లేదు. వీరికి కనీస ఇంగిత జ్ఞానం ఉందా? అని దేశ ప్రజలు అనుమాన పడుతున్నారు. పోనీ ఒక దార్శనికుడి గురించి కొంచెం ఎక్కువగా చెపుతున్నారులే-అని సర్ది చెప్పుకుందామంటే అది కూడా కాదాయె. ఎవరి గురించి చెపుతున్నారో ఆయనకు చదువు, సంస్కారం, ఆలోచన ఏదీ లేదు కార్పోరేట్లకు పాలేరు!



డాక్టర్ దేవరాజు మహారాజు

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఇలా అన్నారు! "మోడీ కాకపోతే ఇంకెవరూ? అని అడుగుతారు. గత ఐదేండ్లలో ఆయనేం చేశారో చూడండి. ఐదుకోట్ల ఉద్యోగాలు పోయాయి. రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం, కాగ్, లోక్‌పాల్, సిబిఐ, సివిసి, ఎన్.ఐ.ఎ, మీడియా- అన్నింటినీ వశపరచుకున్నారు. మూకదాడులు, ద్వేషపూరితమైన అసత్య వార్తా ప్రసారాలు, కలుషితమైన సామాజిక మాధ్యమాలు ఎన్నని చెప్పుకోవడం? ఇంకా మరో ఐదేండ్లు గనక పొరపాటున వారికి అవకాశం ఇస్తే-వేల వేల ఏండ్లుగా

> తమిళనాడు రాష్ట్రంలో అన్ని థియేటర్లలలో సినిమా ప్రారంభంలో- భారత రాజ్యాంగం ద్వారా సుమారు వందకోట్ల మంది ఈ దేశ ప్రజల బానిస సంకెళ్లను తెంపిన మహావ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ జీవిత పోరాటం గురించి ఐదు నిమిషాల నిడివి గల డాక్యుమెంటరీ ప్రదర్శించాలని అక్కడి ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఆదేశించారు. ఆ రాజ్యాంగం ద్వారానే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ముఖ్యమంత్రులు, ప్రధానులు, రాష్ట్రపతులూ అవుతున్నారన్నది గ్రహించాలి. అణగారిన వర్గాలకు అధికారం వస్తే ఇలా సమాజాన్ని జాగృతం చేసే నిర్ణయాలు తీసుకుంటారు. మరి కొందరు ప్రభుత్వ ఆస్తులు అమ్ముతూ కార్పోరేట్లకు ఊడిగం చేస్తుంటారు. ఈ దేశంలోని సామాన్య ప్రజలు విజ్ఞతతో ఆలోచించి, ఇక నాయకులను ఎన్నుకోవాల్సి ఉంటుంది.

సాధించుకున్న నాగరికతను వదిలేసుకోవడం జరుగుతుంది. మళ్లీ మూడువేల ఏండ్ల నాటి జీవపరిణామ దశలకు వెళ్లి పోవాల్సిందే!" మతాన్ని బూచిగా చూపుతూ పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వ పథకాలు ఎలా ఉన్నాయో చూడండి. ఎవడి పైసలతో వాడే బ్యాంక్ ఎకౌంట్ తెరిస్తే దాని పేరు 'జన్‌ధన్'-ఎవడి ఇల్లు వాడే ఊడ్చుకుంటే దానికి 'స్వచ్ఛ భారత్' ఎవడి పిల్లని వాడే కని పెంచుకుంటే దానికి 'బేటీ బచావ్ బేటీ పడావ్' - అని పేరు. ఆ పిల్ల కోసం ఎకౌంట్లో పైసలు దాస్తే-దానికే 'సుకన్య సమృద్ధి యోజన' అని పేరు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ప్రజలకేం చేసినట్టో? ఈ మాత్రం దానికి పిచ్చివాళ్ళంతా గంతు లేస్తూ తప్పెట్లూ తాళాలతో ప్రచారాలు చేస్తున్నారయే. ఈ దేశ ప్రజలు ప్రాణాలకు భలే మోపయ్యారు వీరంతా! హిందూ మతోద్ధారకులు!!

భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్‌మోహన్ సింగ్ దాకా 14 మంది భారత ప్రధానుల కాలంలో దేశానికి యాభై ఆరు లక్షల కోట్ల అప్పు తెచ్చారు. మోడీ వచ్చాక అతనొక్కడే చేసిన అప్పు ఎనభై లక్షల కోట్లు. పోనీ ప్రాజెక్టులు కట్టారా?-లేదు. ఉపాధి పెరిగిందా?- లేదు. నిరుద్యోగం పెరిగిందా?- అవును. రూపాయి విలువ పడిపోయిందా?-అవును. హంగర్ ఇండెక్స్‌లో భారత దేశం చివరికి చేరిందా?-అవును. ఇంత సిగ్గుచేటుగా ఉంటే మోడీ ప్రభుత్వం హిందుత్వ పేరుతో కాలయాపన చేస్తూ ఉంది కదా? బంగ్లాదేశ్, నేపాల్ లాంటి చిన్న దేశాలు కూడా హంగర్ ఇండెక్స్‌లో భారతదేశం కన్నా మెరుగైన స్థానంలో ఉన్నాయి. గుడ్డిగా మోడీ భజన చేసేవారు, అభివృద్ధిని పక్కకుతోసి మతాన్ని పట్టుకుని వేలాడేవారు విషయాలు వివరంగా తెలుసుకోవడం అవసరం. ఇలాంటి వారిని చూసి కాబోలు ప్రపంచ ప్రసిద్ధ రచయిత మార్క్‌ట్విన్ అన్నాడు."అజ్ఞానంతో కూడిన ఆత్మవిశ్వాసం విజయానికి దారితీస్తుంది" అని! అజ్ఞానులకు, మూఢులకు ధైర్యం ఎక్కువగా ఉంటుంది. చూస్తున్నాం కదా! ప్రస్తుత పాలకుల్నీ? "మత మార్పిడులకు పాల్పడుతున్న అక్రమ చర్చ్‌లను తక్షణం బుల్‌డోజర్లతో కూల్చేయాలని" కర్నాటక -శ్రీరామ సేన ఛీఫ్ ప్రమోద్ ముతాలిక్ ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ అన్నారు. వేలాది మంది హిందువులను బలవంతంగా క్రైస్తవంలోకి మారుస్తున్నారనీ-మత మార్పిడులను ప్రోత్సహిస్తున్న చర్చ్‌లన్నింటినీ కూల్చేయాలన్నది- చట్టం చేయాలని ఆయన ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకప్పుడు బౌద్ధ దేశంగా వర్ధిల్లిన ఈ దేశాన్ని నాశనం చేసి, పరమ ఛండాలంగా, పరమ కిరాతకంగా తయారు చేసిన వైదిక మతం గురించి మాట్లాడరెందుకూ? విషయాలు తెలుసుకోకుండా మోడీ, మోడీ భక్తులు తాము 'శూద్రుల'మని మరిచిపోయి బ్రాహ్మనిజానికి పల్లకీ మోయడం అవసరమా? శతాబ్దాలుగా అణచివేతకు గురైంది చాలదా? స్పృహలోకి వచ్చే పనే లేదా? "నా కులం గొప్పది నా మతం గొప్పది అనే వాడిని చూసి కోపం తెచ్చుకోకండి! వాణ్ణి చూసి జాలిపడండి. ఎందుకంటే వాడొక మానసిక రోగి"-అని అన్నారు డా.బి.ఆర్. అంబేద్కర్.



ఎంత పెద్ద గణిత శాస్త్రజ్ఞులయినా తేల్చలేని మోడీ లెక్కలు కొన్ని ఉన్నాయి. అందులో ఒకటి ఇలా ఉంది. మోడీ పుట్టింది 1950. ఇల్లు విడిచి పారిపోయింది 1971. వాద్ నగర్ రైల్వేస్టేషన్ ప్రారంభమైంది 1973. ఆయన టీ - అమ్మిన సంవత్సరం ఏదీ? కనుక్కోండి చూద్దాం. రైల్వేస్టేషన్ ప్రారంభం కాకముందే ఆయన అక్కడ టీ-అమ్మానని చెప్పారు. దేశంలో ఇ-మెయిల్ లేని రోజుల్లోనే ఆయన ఇ-మెయిల్స్ పంపారట ఆరో తరగతిలో స్కూల్లో పేరు తీసేస్తే - కనబడకుండా పోయినవాడు కరన్ థాపర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో- గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు తను హైస్కూలు వరకు చదువు కున్నానని చెప్పాడు. అంతటితో ఆగాడా ప్రధాని అయ్యే సరికి ఒక యం.ఎ. డిగ్రీ సృష్టించు కున్నాడు. అబద్దాలకు లెక్కా పత్రం ఉండవు కదా? సరే, మనకు తెలిసిన సమాచారాన్ని బట్టి, మన భారత ప్రధానుల-విద్యార్హతలు చూద్దాం!

1.జవహర్ లాల్ నెహ్రూ- యం.ఎ (కేంబ్రిడ్జ్) లా (లండన్) 2. లాల్ బహుదూర్ శాస్త్రి- బి.ఎ (ఫిలాసఫీ)బనారస్ 3. ఇందిరాగాంధీ - హిస్టరీ -పొలిటిక్స్ (ఆక్స్‌ఫర్డ్) 4. మొరార్జీ దేశాయ్-బి.ఎ. (బొంబాయి) ఐ.సి.యస్ 5. చౌదరీ చరణ్ సింగ్-బియస్సి; యం.ఎ; ఎల్.ఎల్.బి (ఆగ్రా) 6. రాజీవ్ గాంధీ-బి.ఎ(కేంబ్రిడ్జి) పైలట్ కోర్సు (ఢిల్లీ) 7. వి.పి.సింగ్ - బి.ఎ; బియస్సి; ఎల్.ఎల్.బి. (అలహాబాద్/పూనా) 8. చంద్రశేఖర్ - బి.ఎ (అలహాబాద్). 9. పి.వి. నరసింహారావు-బి.ఎ. (ఉస్మానియా) యం.ఎ. (నాగపూర్) 10. హెచ్.డి. దేవగౌడ్ - సివిల్ ఇంజనీరింగ్ (బెంగళూరు) 11. ఐ.కె. గుజ్రాల్ - యం.ఎ (లాహోర్). 12. అటల్ బిహార్ వాజ్‌పాయ్-యం.ఎ.(ఆగ్రా) 13. మన్మోహన్ సింగ్-ఆర్థిక వేత్త: బి.ఎ. (పంజాబ్) యం.ఎ. (కేంబ్రిడ్జి), పిహెచ్.డి (ఆక్స్‌ఫర్డ్) 14. నరేంద్ర మోడీ-అధికారికంగా తెలియదు. రైట్ టు ఇన్ఫర్‌మేషన్ (ఆర్టీఐ)లో మినహాయింపు పొందారు. కేవలం అబద్దాలు మాత్రమే మాట్లాడుతూ, నైతికంగా దిగజారి దొంగ యం.ఎ. డిగ్రీ తెచ్చుకున్నాడని తెలుసుకున్న ఈ దేశ ప్రజలు అతణ్ణి విజ్ఞుడిగా, దార్శనికుడిగా ఎలా గుర్తిస్తారు?

ప్రస్తుతం అధికారంలో ఉన్న ఆరెస్సెస్- బీజేపీ పాలకులు- ఈ దేశం సెక్యులర్ దేశం అన్నది గుర్తించరు. అసలు ప్రకృతిలోనే సెక్యులర్ లక్షణాలు ఉన్నాయన్న విషయం అర్థం చేసుకోగల స్థాయి వారికి లేదు. ఉదాహరణకు చూడండి. నేల మీద పాకే చీమ నుంచి నింగి వైపు ఎదిగిన మహావృక్షందాకా, నింగిలో విహరించే పక్షి నుంచి నీటిలో ఈదే చేపదాకా అన్నీ ఒక దానితో ఒకటి అనుసంధానం చేయబడ్డవే. జీవులన్నీ ఒకటే-జీవవైవిధ్యమంతా ఒకటే- జీవుల్ని జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడంలోనే మనిషి వివేకం ఉంది. ఒక్క మనిషే బతకాలి. మిగతా జీవులన్నిటినీ నాశనం చేయాలి-అని అనుకోవడం మూర్ఖ లక్షణం. బతకడమూ-బతకనివ్వడమూ అవసరం. సామాజిక, రాజకీయ పరిపాలనా రంగాల కైనా - ఇదే సూత్రం వర్తిస్తుంది. ఒక దేశంలో అందరూ ఒక్క భాషే మాట్లాడాలి. ఒక్క తిండే తినాలి. ఒక్క ఆలోచనే చేయాలి. ఒక్క జై శ్రీరామనే అనాలి-అన్నది మూర్ఖుల సిద్ధాంతం. ఏ ఒక్కటీ ఒకటిగా మనలేదు. అది ప్రకృతి ధర్మం! ఏ ఒక్క దేశమూ ఇతర దేశాల సహాయ సహకారాలు లేకుండా అభివృద్ధి సాధించలేదు. ఇతర భాషా పదాలు కలుపుకోని భాష, ఏదీ లేదు. ప్రతి జీవికీ సమయానికి ఆహారం కావాలి. నిజమే! కానీ ఒక్కో జీవికి ఒక్కో ఆహారం అవసరమౌతుంది. అందరూ ఒకలాంటి తిండే తినాలంటే కుదరదు. తినాలని శాసిస్తే అసలే కుదరదు. ఒక్క జైశ్రీరామ్ అంటే కుదరదు. ఉత్తర భారతదేశంలోనే చాలా ప్రాంతాల్లో జై సీతారామ్/సియారామ్-అని అంటారు. సీత లేని రాముడి అస్తిత్వాన్ని ఒప్పుకోరు. ఈ దేశంలో మూర్ఖుల సంఖ్య అధికం గనక, భార్యను తన్ని తగిలేసిన వాణ్ణి ప్రధానిగా ఒప్పుకున్నారు. అయితే, మూర్ఖుల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతోంది!

ఈ దేశానికి నెహ్రూ చూపించిన వైజ్ఞానిక స్పృహ-మార్గాన్ని వదిలేసిన ప్రస్తుత ప్రధాని నేతృత్వంలో ఏం జరుగుతుందో చూడండి. చరిత్ర పాఠ్య పుస్తకాల్లో రామాయణం, భారతం, వేదాలు, ఆయుర్వేదం వంటి వాటికి చోటు కల్పించినట్లు ఎన్.సి.ఇ.ఆర్.టి చైర్మన్ సి.ఐ. ఐజాక్ ప్రకటించాడు. 7 నుంచి 12 తరగతుల విద్యార్థులకు ఇవి నేర్పిస్తూ, వారిలో దేశభక్తిని పెంపొందిస్తామని - అన్నాడు. దేశభక్తి లేకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లిపోతున్నారని వాపోయాడు. ఉద్యోగావకాశాలు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టలేక పోయిన, చైర్మన్ నుంచి అంతకన్నా ఏమాశించ గలం? కేంద్రానికి వత్తాసు పలికాడని అర్థం చేసుకోవాలి! అసలు రామాయణ మహాభారతాలు భారతీయ సంస్కృతి ఎలా అయ్యాయి - వాటికి దొరికిన ఆధారాలేమిటో చెప్పాలికదా? అది చేతకాదేం?

తమిళనాడు రాష్ట్రంలో అన్ని థియేటర్లలలో సినిమా ప్రారంభంలో- భారత రాజ్యాంగం ద్వారా సుమారు వందకోట్ల మంది ఈ దేశ ప్రజల బానిస సంకెళ్లను తెంపిన మహావ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ జీవిత పోరాటం గురించి ఐదు నిమిషాల నిడివి గల డాక్యుమెంటరీ ప్రదర్శించాలని అక్కడి ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఆదేశించారు. ఆ రాజ్యాంగం ద్వారానే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ముఖ్యమంత్రులు, ప్రధానులు, రాష్ట్రపతులూ అవుతున్నారన్నది గ్రహించాలి. అణగారిన వర్గాలకు అధికారం వస్తే ఇలా సమాజాన్ని జాగృతం చేసే నిర్ణయాలు తీసుకుంటారు. మరి కొందరు ప్రభుత్వ ఆస్తులు అమ్ముతూ కార్పోరేట్లకు ఊడిగం చేస్తుంటారు. ఈ దేశంలోని సామాన్య ప్రజలు విజ్ఞతతో ఆలోచించి, ఇక నాయకులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. **"రాహకె సత్తర్ సె బడ్ కె / కుచ్ నహీ హై మంజిలే / రాస్తే ఆవాజ్ దేతీహై / సఫర్ జారీ రఖో"** అంటే- దీని అర్థం- దారిలో ఉన్న రాళ్ళ కంటే/ ఎక్కువేం కాదు - గమ్యాలు/ ప్రయాణం కొనసాగిస్తుండమని/రహదారులు పిలుస్తున్నాయ్!" ఏమీ అయిపోలేదన్న ఆశాభావం పైకవితా పంక్తుల్లో కనిపిస్తోంది. ఈ దేశ ప్రజలు తమ ప్రయత్నం, తమ ప్రయాణం కొనసాగిస్తూనే ఉండాలి. దారిలో మైలు రాళ్ళలాగా పరిపాలకులు వచ్చిపోతుంటారు. మతాన్ని పక్కనపెట్టి, అభివృద్ధిపై దృష్టి పెట్టే నాయకుల్ని ఎన్నుకోవాలి!

> మోడీ పుట్టింది 1950. ఇల్లు విడిచి పారిపోయింది 1971. వాద్ నగర్ రైల్వేస్టేషన్ ప్రారంభమైంది 1973 . ఆయన టీ - అమ్మిన సంవత్సరం ఏదీ? కనుక్కోండి చూద్దాం. రైల్వేస్టేషన్ ప్రారంభం కాకముందే ఆయన అక్కడ టీ-అమ్మానని చెప్పారు. దేశంలో ఇ-మెయిల్ లేని రోజుల్లోనే ఆయన ఇ-మెయిల్స్ పంపారట ఆరో తరగతిలో స్కూల్లో పేరు తీసేస్తే - కనబడకుండా పోయినవాడు కరన్ థాపర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో-గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తను హైస్కూలు వరకు చదువుకున్నానని చెప్పాడు. అంతటితో ఆగాడా ప్రధాని అయ్యేసరికి ఒక యం.ఎ. డిగ్రీ సృష్టించుకున్నాడు. అబద్దాలకు లెక్కా పత్రం ఉండవు కదా?

- కేంద్ర సాహిత్య అకాడమీ విజేత, జీవశాస్త్ర వేత్త
(మెల్బోర్న్ నుంచి)

ఇప్పుడు ప్రజాస్వామ్యం
పరేషాన్‌లో పడ్డది
తన అడ్రస్‌కై వెదుకుతోంది
ఈడీ, సీబీఐని అడిగితే
తెలుస్తుందేమో..!

మంత్రదండ మాయలో
ఊగిపోతున్న వారి వద్ద
సమాధానం దొరుకుతుందనుకుంటే
అది మన భ్రమేనేమో....

ఓటుతో కొడదాం



లౌకికత్వం అంటే
నాలుగు దిక్కులూ
సమానమనుకున్నాం
కానీ ధర్మం పేరుతో
ద్వేషం సొంతం నింపుతున్నారు

దేశం రామరాజ్యం కావాలని
కోరుకుంటున్నారు
ఇక సీతలందరు
అడవుల పాలవుతారేమో
శంభూకుల తలలు
తెగిపడతాయేమో!

రాజ్యాంగంపై
సనాతన వస్త్రాన్ని కప్పి
కనుమరుగు చేసి
నిచ్చెనమెట్ల వ్యవస్థను
నిలబెట్టజూస్తున్నారు

ఒకే దేశం
ఒకే సంస్కృతి అంటారు
370, సీఏఏలతో
తరిమేయజూస్తారు

అందుకే
రాజ్యాంగ మూలస్తంభాల్ని
సార్వభౌమత్వాన్ని
కాపాడుకుందాం
విద్వేష రాజ్యాన్ని
కూల్చేద్దాం
అది ఓటుతోనే
సాధ్యమని రుజువుచేద్దాం


- శరత్ సుదర్శి,
7386046936

వెల్లడైన హిందూత్వ-కార్పొరేట్ బంధం

ఇప్పటివరకు విడుదల చేసిన ఎన్నికల బాండ్ల వివరాలను చూసినట్లైతే మతం-కార్పొరేట్ బంధం..మరింత నిర్దిష్టంగా చెప్పాలంటే..దేశంలో హిందూత్వ-కార్పొరేట్ మధ్య నెలకొన్న సంబంధం స్పష్టంగా ధృవీకరించబడింది. అందుబాటులో వున్న డేటా ప్రకారం, ఎన్నికల బాండ్ల పథకం ద్వారా ప్రధానంగా లబ్ధి పొందింది బీజేపీ. 2018లో ఈ బాండ్లను ప్రవేశపెట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఏకంగా రూ.8,252 కోట్లు పొందింది. అంటే బాండ్ల ద్వారా వచ్చిన మొత్తంలో 50 శాతం ఈ పార్టీకే వెళ్ళిందన్నమాట. పాలక పార్టీకి, కార్పొరేట్లకు మధ్య లోపాయికారిగా కుదుర్చుకున్న ఒప్పందమిది. దీన్ని మోడీ ప్రభుత్వం చట్టబద్ధం చేసేసింది. కాంట్రాక్టులపై ముడుపులు ఇవ్వడం, లాభాలపై కమిషన్లు అందుకోవడం కార్పొరేట్లకు, బూర్జువా ప్రభుత్వానికి మధ్య గల వ్యాపార లావాదేవీలుగా వున్నాయి. చాపకింద నీరులా సాగుతున్న ఇదంతా రాజకీయ అవినీతికి మూలాధారమైంది. ఇటువంటి అవినీతిని చట్టబద్ధం చేయడానికి మోడీ ప్రభుత్వ అపరిమితమైన తెలివితేటలు ఉపయోగపడ్డాయి.

ఇలా బలవంతపు వసూళ్ల ప్రహసనంలో కార్పొరేట్లు అమాయకులైన బాధితులని అనుకోవడం, అలా చూపించడం పొరపాటే కాగలదు. ముడుపులు, కమిషన్ల రూపంలో బీజేపీకి ఎన్నికల బాండ్ల ద్వారా పెద్దమొత్తంలో నిధులు అందాయి. భవిష్యత్తులో కావాల్సిన పనులను చేసిపెట్టడానికి అవసరమైన గుడ్‌విల్ కూడా ఈ బాండ్ల ద్వారానే వారు సంపాదించారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎం.ఇ.ఐ.ఎల్) అందచేసిన బాండ్లలో చాలా వరకు ఈ కేటగిరీలోకే వస్తాయి. ఉదాహరణకు, రూ.14,400 కోట్ల బిడ్ మొత్తంతో థానే-బోరివలి సొరంగం ప్రాజెక్టు కోసం వేర్వేరుగా రెండు ప్యాకేజీలను ఎం.ఇ.ఐ.ఎల్ పొందింది. ఇందులో పెద్ద మొత్తాన్ని ఎన్నికల బాండ్ల ద్వారా కాంట్రాక్టుకు చాలా నెలలు ముందుగానే సంస్థ అందచేసింది. జోజిలా రోడ్ సొరంగం ప్రాజెక్టుకు కూడా ఇదే ధోరణి వర్తించింది. అటవీ ప్రాంతాల్లో ప్రాజెక్టులకు అనుమతులు పొందడం కోసం కొన్ని మైనింగ్ కంపెనీలు కూడా పాలక పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా మొత్తాలు చెల్లించాయి.

ఇక, ఫార్మస్యూటికల్ రంగానికి చెందిన పలు కంపెనీలు కూడా ఎన్నికల బాండ్ల ద్వారా పెద్ద మొత్తాలనే అందచేశాయి. ఇక్కడ, మొత్తంగా 35 ఫార్మా కంపెనీలు బాండ్ల ద్వారా ఏకంగా దాదాపు రూ.1000 కోట్లు ఇచ్చాయి. వీటిలో, ఇప్పటివరకు ఏడు కంపెనీలను గుర్తించారు. వాటిపై జరిపిన దర్యాప్తు ప్రకారం నాణ్యతలేని ఔషధాలు తయారు చేసినందుకు ఆ కంపెనీలు ఎన్నికల బాండ్లను కొనుగోలు చేశాయి. దీనివల్ల నాసిరకం మందులు ఉత్పత్తి చేస్తున్నందుకు ఎదురయ్యే చర్యలను తప్పించుకోవడానికి ఈ కంపెనీలకు ఇవి ఎంతగానో సహాయపడ్డాయి. అజ్ఞాత బాండ్ల పథకం ద్వారా క్విడ్ ప్రో కో (నీకు ఇంత, నాకు అంత) జరిగిందనడానికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఈ రకంగా పార్టీకి నిధులను సేకరించే పద్ధతికి మోడీ ప్రభుత్వం మరో అరిష్టదాయకమైన కొత్త కోణాన్ని చేర్చింది. రాజకీయ ప్రత్యర్థులను, స్వతంత్ర వార్తా సంస్థలను, సివిల్ సొసైటీ సంస్థలను లక్ష్యంగా చేసుకోవడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఆదాయ పన్ను విభాగాలు వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఎలా ఉపయోగిస్తున్నారో మనం ఇప్పటికే చూస్తున్నాం. ఈ రకంగా ఈ సంస్థలను చట్ట విరుద్ధంగా ఉపయోగిస్తూ కార్పొరేట్ల నుండి నిధులను బలవంతంగా వసూలు చేయడానికి సృజనాత్మకంగా వర్తింపచేశారు. కార్పొరేట్ల దుర్వినియోగాలు అవి వాస్తవమైనవి లేదా ఊహించినవి ఏవైనా సరే దాడులు చేయడానికి, దర్యాప్తు చేపట్టడానికి, నిధులు, ఆస్తులను జప్తు చేయడానికి ఉపయోగపడ్డాయి. ఇటువంటి కంపెనీల యజమానులే ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసి, కేంద్రంలోని పాలక పార్టీకి ఉదారంగా విరాళాలు అందచేశారని వెల్లడైంది. ఇటువంటి బలవంతపు నిధుల వసూళ్లలో రెండు కోణాలు వున్నాయి-



> ఆర్ఎస్ఎస్‌కు సంబంధించినంతవరకు, అఖిల భారతీయ ప్రతినిధి సభ మూడు రోజుల సమావేశాలు ముగిసిన తర్వాత, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలె మాట్లాడుతూ, ఎన్నికల బాండ్లను సమర్థించారు. "ఎన్నికల బాండ్ల పథకమనేది ఒక ప్రయోగం, అనేక స్థాయిల్లో అనేక అంశాలను పరిశీలించిన మీదట తీసుకువచ్చిన ఈ పథకాన్ని ఏదో అకస్మాత్తుగా ప్రవేశపెట్టలేదు." అని చెప్పుకొచ్చారు. "ఏదైనా ఒక మార్పును తీసుకువచ్చినపుడు, అనేక ప్రశ్నలు తలెత్తుతాయి. ఇవిఎంలను ప్రవేశపెట్టినపుడు కూడా ఇలాగే అనేక ప్రశ్నలు తలెత్తాయి." అని ఆయన పేర్కొన్నారు. ఆ రకంగా ఆర్ఎస్ఎస్‌కు సంబంధించినంత వరకు, ఎన్నికల బాండ్ల పథకమనేది ఒక విలువైన ప్రయోగం. అనవసరంగా దీన్ని ఆపరాదు. అని చెప్పడం ద్వారా హిందూత్వ ప్రాజెక్టుతో కార్పొరేట్లు అనుసంధానమయ్యారని ఆర్ఎస్ఎస్ పరోక్షంగా అంగీకరించినట్లే అయ్యింది.

ఒకటి, చట్టవిరుద్ధమైన బెదిరింపులు, బ్లాక్‌మెయిళ్ల ద్వారా బలవంతపు వసూళ్ల నేరానికి పాల్పడ్డం. ఇందుకు ప్రభుత్వ సంస్థలు సహకరిస్తాయి. రెండోది, వాస్తవంగానే చట్టాన్ని ఉల్లంఘించి, తీవ్రమైన అవకతవకలకు, దుర్వినియోగాలకు పాల్పడిన వారు ముడుపులు చెల్లించడానికి అనుమతించడం.

పారదర్శకత గురించి గొప్పగా చెబుతూ, పరిశుద్ధమైన నిధులే రాజకీయ వ్యవస్థలోకి వస్తున్నాయని చెప్పుకోవడాన్ని అవహేళన చేసేలా పెద్ద మొత్తంలో నల్లధనాన్ని వెలికి తీయడానికి, మనీ లాండరింగ్‌కు వెసులుబాటు కల్పించేలా బూటకపు కంపెనీలు అనేకం పుట్టుకొచ్చాయనడానికి తగినన్ని సాక్ష్యాధారాలు కూడా బయటపడ్డాయి. ఉదాహరణకు, అస్సలు లాభాలు కూడా ఆర్జించని కంపెనీలు కూడా కొన్ని బాండ్ల ద్వారా పెద్ద మొత్తంలో నిధులు అందచేశాయని వెల్లడైంది. గత నాలుగేళ్ల కాలంలో అటువంటి కంపెనీలు సంపాదించిన లాభాల కంటే చాలా పెద్ద మొత్తంలో నిధులను బాండ్ల ద్వారా అందచేశాయి.

ఈ రకంగా ఎన్నికల బాండ్ల పథకమనేది హిందూత్వ - కార్పొరేట్ సంబంధాల నుండి పుట్టుకొచ్చినదేనన్న విషయం స్పష్టమైంది. ఒకవైపు వ్యాపార సంస్థలు, సంఘాల నుండి వచ్చిన ప్రతిస్పందనలు మరోవైపు ఆర్ఎస్ఎస్ స్పందించిన తీరుచూస్తుంటే ఇది తేటతెల్లమవుతోంది.ఎన్నికల బాండ్లకు సంబంధించిన విశిష్ట గుర్తింపు సంఖ్యలను వెల్లడించకుండా నిలుపు చేయాలని కోరుతూ పారిశ్రామిక రంగంలోని మూడు ప్రధాన సంస్థలైన-ఫిక్కి (భారత వాణిజ్య పారిశ్రామిక మండళ్ల సమాఖ్య), భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ), అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్)లు సంయుక్తంగా సుప్రీం కోర్టులో మధ్యవర్తిత్వ దరఖాస్తును దాఖలు చేశాయి. "చట్టబద్ధ పాలనను దెబ్బ తీసేలా, పారిశ్రామిక ప్రయోజనాలకు తీవ్రమైన పర్యవసానాలు కలిగించేలా విశ్వసనీయమైన ఒప్పందాల ఉల్లంఘన" గురించి ఈ పారిశ్రామిక సంస్థలు మాట్లాడుతున్నాయి. వివిధ క్విడ్ ప్రోకో ఒప్పందాలతో సంబంధం వున్న నేపథ్యంలో తమ రహస్య ఒప్పందాల గురించి బయటకు వెల్లడవ్వాలని కార్పొరేట్లు కోరుకోవడం లేదు. అయితే, సుప్రీంకోర్టు వారి దరఖాస్తును విచారణకు స్వీకరించడానికి నిరాకరించింది.

ఆర్ఎస్ఎస్‌కు సంబంధించినంతవరకు, అఖిల భారతీయ ప్రతినిధి సభ మూడు రోజుల సమావేశాలు ముగిసిన తర్వాత, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలె మాట్లాడుతూ, ఎన్నికల బాండ్లను సమర్థించారు. "ఎన్నికల బాండ్ల పథకమనేది ఒక ప్రయోగం, అనేక స్థాయిల్లో అనేక అంశాలను పరిశీలించిన మీదట తీసుకువచ్చిన ఈ పథకాన్ని ఏదో అకస్మాత్తుగా ప్రవేశపెట్టలేదు." అని చెప్పుకొచ్చారు. "ఏదైనా ఒక మార్పును తీసుకువచ్చినపుడు, అనేక ప్రశ్నలు తలెత్తుతాయి. ఇవిఎంలను ప్రవేశపెట్టినపుడు కూడా ఇలాగే అనేక ప్రశ్నలు తలెత్తాయి." అని ఆయన పేర్కొన్నారు. ఆ రకంగా ఆర్ఎస్ఎస్‌కు సంబంధించి నంత వరకు, ఎన్నికల బాండ్ల పథకమనేది ఒక విలువైన ప్రయోగం. అనవసరంగా దీన్ని ఆపరాదు. అని చెప్పడం ద్వారా హిందూత్వ ప్రాజెక్టుతో కార్పొరేట్లు అనుసంధానమయ్యారని ఆర్ఎస్ఎస్ పరోక్షంగా అంగీకరించినట్లే అయ్యింది.

ఇప్పుడు, ఎన్నికల బాండ్లకు సంబంధించిన డేటా మొత్తాన్ని- వాటి విశిష్ట సంఖ్యలతో సహా మార్చి 21కల్లా ఎన్నికల కమిషన్‌కు వెల్లడించాలని ఎస్‌బిఐని సుప్రీం కోర్టు ఆదేశించింది. దీనితో జారీచేసిన బాండ్ల విశిష్ట గుర్తింపు సంఖ్యతో దాన్ని రెడీమ్ చేసుకున్న వివరాలు సరిపోలితే ఎవరు, ఎంత మొత్తాలను ఏ పార్టీకి, ఏ సమయంలో ఇచ్చారో తెలిసిపోతుంది. దీనివల్ల హిందూత్వ పార్టీకి, కార్పొరేట్లకు మధ్యగల లోతైన సంబంధాలు మరింతగా ధృవీకరించ బడతాయి. అవకతవకలు, అవినీతి ముడుపులు, మనీ లాండరింగ్, బ్లాక్‌మెయిల్, బెదిరింపుల ద్వారా బలవంతపు వసూళ్ల వంటి వాటికి సంబంధించి ఇబ్బడి ముబ్బడిగా అందిన ఈ సమాచారంతో ఎలా వ్యవహరిస్తారన్నది ఇప్పుడు తలెత్తే ప్రధానమైన ప్రశ్నగా వుంది. కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టడమొక్కటే సాధ్యమైన కార్యాచరణగా వుండనుంది. ఆ దర్యాప్తులో వెల్లడైన సమాచారం ప్రాతిపదికన ఎక్కడ అవసరమైతే అక్కడ చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వుంటుంది.

(మార్చి 18 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)



కార్యాలయం ముందు నిరసన చేపడుతున్న నేతన్నలు   వంటావార్పు కార్యక్రమం

వస్త్ర పరిశ్రమ
కార్మికులకు ఉపాధి కల్పించాలి

పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్

- చేనేత జౌళిశాఖ కార్యాలయం ఎదుట వంటా వార్పు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించి వస్త్ర పరిశ్రమపై ఆధారపడ్డ కార్మికులందరికీ ప్రభుత్వం వెంటనే ఉపాధి కల్పించాలని తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేనేత జౌళిశాఖ కార్యాలయం ఎదుట వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. మూడు నెలల నుంచి సిరిసిల్లలో నెలకొన్న సంక్షోభంతో నేతన్నలు ఉపాధి లేక రోడ్డున పడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నేతన్నల సమస్యలను పరిష్కరించాలని పలు దఫాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వస్త్ర పరిశ్రమ సమస్యలను పరిష్కరించి ఉపాధి కల్పించాలని, లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణ, నేతన్నల ఉపాధి కోసం సీఐటీయూ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఐక్య పోరాట కార్యాచరణ రూపొందించి ముందుకెళ్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, ఎలిగేటి రాజశేఖర్, సిరిమల్ల సత్యం, ఉడుత రవి, ఒగ్గు గణేష్, కుమ్మరి కుంట కిషన్, సబ్బని చంద్రకాంత్, సదానందం, సురేష్, వేణు, రాజు, రవీందర్, సంపత్, సతీష్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ల గోవా ట్రిప్



- మున్సిపల్ చైర్‌పర్సన్ హస్తగతానికి ప్లాన్
- అవిశ్వాసం నేపథ్యంలో 30న నేరుగా మున్సిపల్‌కు..

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై అవిశ్వాస తీర్మానం పెడుతూ పలువురు కౌన్సిలర్లు.. కలెక్టర్‌కు 15 రోజుల క్రితం నోటీసులు అందజేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కౌన్సిలర్లను ప్రత్యేక శిబిరానికి తరలించారు. ప్రస్తుతం గోవా ట్రిప్‌లో ఉన్న కౌన్సిలర్ల ఫొటోలు గురువారం కలకలం రేపాయి. మున్సిపల్ కౌన్సిలర్ల క్యాంప్‌ను డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా ఖర్చు మాత్రం ఉరదొండ వనిత రవి భరిస్తున్నట్టు సమాచారం. అదే జరిగితే కౌన్సిలర్లందరూ వనితకి మద్దతు తెలుపుతారా? లేకా ఇందూప్రియకు పట్టం కడతారా అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కాగా, అవిశ్వాసంపై ఉత్కంఠ రేపుతున్న కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎవరనేది ఇంకా కాంగ్రెస్ పార్టీ ఒక నిర్ణయానికి రాలేకపోతుందని ఆ పార్టీలోని కొందరి నాయకుల చర్చ. ఇప్పటికి 12 రోజుల నుంచి కౌన్సిలర్లు క్యాంప్‌లో ఉండగా.. ఇప్పటి వరకు ఎవరిని చైర్‌పర్సన్ చేయాలనే ఆదేశాలు కాంగ్రెస్ పార్టీ చెప్పకపోవడంతో కౌన్సిలర్లందరూ ఉరదొండ వనిత వైపే మొగ్గు చూపుతున్నట్టు సమాచారం.

ఆర్థిక ఇబ్బందులతో.. దంపతుల ఆత్మహత్య

- మరో ఘటనలో బాసరలో రైలుకింద దూకి.. ప్రేమజంట ఆత్మహత్య



నందిత, శ్రీకాంత్ (ఫైల్)

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్‌లో ఆర్థిక ఇబ్బందులతో దంపతులు, మరో ఘటనలో ఓ ప్రేమ జంట ఆత్మ హత్యలకు పాల్పడటం కలకలం సృష్టించాయి. నిజామాబాద్ నగరానికి చెందిన దంపతులు కర్నాటకలోని ఓ లాడ్జిలో గురువారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ మేరకు నిజామాబాద్ పోలీసులకు కర్నాటక పోలీసులు ప్రాథమిక సమాచారం అందించారు. అప్రమత్తమైన నాల్గవ పోలీస్ స్టేషన్ అధికారులు విచారణ చేపట్టారు. మృతులు గాయత్రీ నగర్ ప్రాంతానికి చెందిన మేడవరపు రాజు(55), మేడవరపు స్వాతి(53)గా పోలీసులు గుర్తించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కర్నాటకలోని కొడగు జిల్లా సోమవార్ పేట్ పరిధిలోని లాడ్జిలో సూసైడ్ చేసుకున్నారు. అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

నిజామాబాద్ నగరానికి చెందిన సూరం శ్రీకాంత్(28), నందిత(20) నిర్మల్ జిల్లా బాసరలోని రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద దూకి ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. శ్రీకాంత్.. స్థానిక విశ్వభారతి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. సీతారాంనగర్ కాలనీకి చెందిన నందిత.. నిశిత కళాశాలలో డిగ్రీ సెకండియర్ చదువుతోంది. వీరిద్దరూ కొంతకాలంగా ప్రేమలో ఉన్నట్టు తెలిసింది. అయితే సూసైడ్‌కు గల కారణాలు తెలియాల్సి ఉందని రైల్వే ఎస్ఐ సాయారెడ్డి తెలిపారు. ఇద్దరి మృతితో వారి కుటుంబాల్లో విషాదం నెలకొంది.

న్యూడెమోక్రసీ పార్టీల మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా..
మోకాళ్ళ మురళీకృష్ణ

- బీజేపీ దాని సహచర రాజకీయ పార్టీలను ఓడించాలి
- విప్లవశక్తులను, ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలి: కేంద్ర కమిటీ సభ్యులు చిట్టిపాటి



నవతెలంగాణ-ఇల్లందు

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న, మధు గ్రూపుల రెండు పార్టీల నుంచి.. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా మోకాళ్ళ మురళీకృష్ణ పోటీ చేస్తున్నాడని, ఆయన విజయానికి రెండు పార్టీల కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పార్టీ కార్యాలయంలో గౌని ఐలయ్య అధ్యక్షతన రెండు పార్టీల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ప్రధాని మోడీ.. హిందూత్వ ఫాసిస్టు విధానాలకు పాల్పడుతున్నారని, పౌరహక్కులను హరించివేస్తున్నారని విమర్శించారు. పరిశ్రమలను, ఖనిజ సంపద, వనరులను, అడవులు, భూములను, కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. బీజేపీ దాని సహచర రాజకీయ పార్టీలను ఓడించాలని, విప్లవశక్తులను, ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రెండు న్యూడెమోక్రసీ పార్టీల నాయకులు జే.సీతారామయ్య, తుపాకుల నాగేశ్వరరావు, ఎండి రాసుద్దీన్, కే.సారంగపాణి, యదళ్లపల్లి సత్యం, ఎల్.విశ్వనాథం, కోలా లక్ష్మీనారాయణ, మోకాళ్ల రమేష్, సంగయ్య, వెంకన్న, ఉమ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' రేట్లు స్వల్పమే

- చెల్లింపుల పెరుగుదల యూపీ, ఉత్తరాఖండ్‌లలో చాలా తక్కువ
- 2023-24 ఆర్థిక సంవత్సరం కంటే రూ.7 మాత్రమే అధికం
- కొత్త వేతన రేట్లను ఇటీవలే నోటిఫై చేసిన కేంద్రం
- బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏపై చిన్నచూపు

న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ)ను కేంద్రంలోని మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆది నుంచీ చిన్న చూపే చూస్తున్నది. ఏటికేడు బడ్జెట్‌లో కోతలు విధిస్తూ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను చేసిందని నిపుణుల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఇప్పుడు, కేంద్రం చూపిన దారిలోనే బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నట్టు కనిపిస్తున్నది. కేంద్రం ఇటీవలే ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కార్మికులకు కొత్త వేతన రేట్లను నోటిఫై చేసింది. అయితే, ఈ 'ఉపాధి' రేట్లు బీజేపీ పాలిత యూపీ, ఉత్తరాఖండ్‌లలో పెరుగుదల ఆశించినంతగా లేకపోవటమే దీనిని తెలియబరుస్తున్నదని సామాజిక కార్యకర్తలు అంటున్నారు.

అరుణాచల్‌లో తక్కువ వేతనం

2024-2025 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ చట్టం, 2005 కింద నైపుణ్యం లేని కార్మికులకు కొత్త వేతన రేట్లను కేంద్రం రెండ్రోజుల క్రితమే నోటిఫై చేసింది. గోవాలో ప్రస్తుత వేతన రేటు కంటే గరిష్ఠంగా 10.56 శాతం పెరుగుదల కనిపించింది. యూపీ,





ఉత్తరాఖండ్‌లలో మాత్రం అత్యల్పంగా 3.04 శాతం చొప్పున పెంచాయి. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ, 2005 సెక్షన్ 6(1) కింద గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నోటిఫై చేసిన కొత్త వేతన రేట్లు ఏప్రిల్ 1, 2024 నుంచి అమలులోకి వస్తాయి.నోటిఫికేషన్ ప్రకారం.. హర్యానాలో అత్యధిక ఉపాధి వేతనం (రోజుకు రూ. 374) ఉన్నది. బీజేపీ పాలిత అరుణాచల్ ప్రదేశ్‌తో పాటు నాగాలాండ్‌లలో అత్యల్పంగా (రోజుకు రూ. 234) వేతన చెల్లింపులు ఉన్నట్టు తెలుస్తున్నది.

కొత్త వేతన రేట్లు

రాష్ట్రాలవారీగా చూస్తే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2023-2024) గోవాలో ఉపాధి వేతనం రూ.322గా ఉండగా.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి అది గరిష్ఠంగా 10.56 శాతం (రూ. 34) పెరుగుదల కనిపించింది. అంటే రోజుకు రూ. 356 వేతనంగా ఉండనున్నది. అలాగే, కర్నాటక, ఏపీ, తెలంగాణలు కూడా ఉపాధి వేతనాలలో 10 శాతానికి పైగా పెరుగుదలను చూశాయి. కర్నాటకలో, కొత్త వేతన రేటు రోజుకు రూ. 349 ఉంటుంది. ప్రస్తుతం ఉన్న రోజుకు రూ. 316 రేటు కంటే 10.44శాతం ఎక్కువ.

> తెలంగాణ, ఏపీలకు 2024-2025కి ఉపాధి వేతన రేట్లు రోజుకు రూ. 300గా నిర్ణయించబడ్డాయి. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రోజుకు రూ.272తో పోలిస్తే 10.29 శాతం ఎక్కువ. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లు దాదాపు 10 శాతం పెరుగుదలను చూశాయి.

యూపీ, ఉత్తరాఖండ్‌లలో 3.04 శాతమే..

యూపీ, ఉత్తరాఖండ్‌లు రోజుకు రూ. 230 నుండి రూ. 237కి అత్యల్పంగా కేవలం 3.04 శాతం మాత్రమే పెరుగుదలను నమోదు చేశాయి. హర్యానా, అసోం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, రాజస్థాన్, కేరళ, లక్షద్వీప్‌లు 5 శాతం కంటే తక్కువ పెరుగుదలను చూశాయి. మొత్తమ్మీద, వేతనాలు సగటున కేవలం ఏడు శాతం పెరుగుదలను చూశాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రోజుకు రూ. 267.32 ఉన్న ఆలిండియా సగటు వేతన రేటు రూ. 285.47కి చేరి స్వల్ప పెరుగుదలను నమోదు చేసింది.

కొడంగల్.. రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి



- భూముల ధరలు కోకాపేట్ భూముల ధరల వలె పెరగాలి
- త్వరలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు
- పట్టా భూముల ధరకు సమానంగానే అసైన్డ్ భూములకు పరిహారం
- వంశీచందర్‌రెడ్డికి 50 వేల మెజార్టీ ఇవ్వాలి
- ఏప్రిల్ 6న తుక్కుగూడలో కాంగ్రెస్ సభ
- కొడంగల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ అభివృద్ధికి ప్రజలు సహకరించినప్పుడే రాష్ట్రానికి మన ప్రాంతం ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. కొడంగల్‌కు మంచి అవకాశం వచ్చిందని, అభివృద్ధికి సహకరించాలని.. అప్పుడే కోకాపేట్ భూముల వలె మన భూములకు ధరలు పెరుగుతాయని నియోజకవర్గ ప్రజలను కోరారు. గురువారం మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి కొడంగల్‌కు వచ్చిన సీఎం.. ఆయన నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ చైర్మెన్ గుర్నాథ్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొడంగల్ అభివృద్ధి కోసం.. మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్, నర్సింగ్, కళాశాలకు పర్మిషన్ ఇచ్చామని, వీటికి భూములిచ్చి ప్రజలు సహకరించాలని కోరారు. మన ప్రాంతంలో ఫార్మా కంపెనీలు రావడంతో ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడంతో పాటు వ్యాపారం కూడా పెరుగుతుందన్నారు. పట్టా భూములకు ఎంత నష్టపరిహారం అందిస్తామో.. అసైన్డ్ భూములకు అంతే నష్టపరిహారం అందించి రైతుల దగ్గర భూములు సేకరించాలని అధికారులకు సూచించినట్టు తెలిపారు. కస్తూరిపల్లి ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్నారు. అపారమైన సున్నపు గనులు ఉన్నా గత పాలకులు పట్టించుకోకపోవడం వల్లనే ఇక్కడ పరిస్థితులు మారలేదన్నారు. పరిశ్రమలు రావడం వల్ల కొడంగల్‌లో భూముల రేట్లు భారీగా పెరుగుతాయన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు నిధులు తెచ్చి ఫౌండేషన్ వేసుకున్నామన్నారు. ఏప్రిల్ 6న తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ బహిరంగసభకు కొడంగల్ నుంచి 25వేల మంది తరలిరావాలన్నారు. ఈ సభలో రాహుల్‌గాంధీ 5 గ్యారంటీలు ప్రకటిస్తారని తెలిపారు.

వంశీచందర్‌రెడ్డికి 50వేల మెజార్టీ ఇవ్వాలి

మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థిగా వంశీచందర్ రెడ్డిని సోనియాగాంధీ మనపై నమ్మకంతో ప్రకటించారని సీఎం తెలిపారు. ఈ నియోజకవర్గం నుంచి వంశీచందర్ రెడ్డికి 50వేల మెజార్టీ ఇవ్వాలన్నారు. ఇందుకోసం మూడంచెలుగా సమన్వయ కమిటీలు వేసుకొని పనిచేయాలని సూచించారు. కొడంగల్‌లో ఐదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు వేసుకోవాలని, ఇలా మొత్తం 275 పోలింగ్ బూత్‌లలో పని జరగాలన్నారు. తాను మళ్లీ ఏప్రిల్ 8న ఇక్కడికి వస్తానని, ఆ రోజు ఒక్కో మండలానికి సంబంధించిన కమిటీతో కూర్చొని మాట్లాడుతానని తెలిపారు. ఈ కమిటీలే తర్వాత ఇందిరమ్మ కమిటీలుగా రూపాంతరం చెందుతాయని, ప్రతి పథకం కూడా ఈ కమిటీలు చెప్పిన వారికే అందుతుందని అన్నారు. పోలింగ్ రోజూ ఎన్ని కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ఇనియోగించుకోవాలని తెలిపారు. సమావేశంలో పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



సాగునీరు లేక
ఎండుతున్న పంటలు

ఆదుకోవాలని బాధిత రైతుల వేడుకోలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని లక్నవరం చెరువుకోట కాలువ రబీ తైబందీ ఆయకట్టు చివరి భూములకు సాగు నీరందక వేసిన పంటలు ఎండి పోతున్నాయి. 163వ జాతీయ రహదారి పెట్రోల్ బంక్ వెంబడి కోట కాలువ ఆయకట్టు సుమారు 50 ఎకరాల పైబడి ఉంది. ప్రస్తుతం నీరు అందక రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సాగునీరు అందించి ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకున్నారు. కాలువలు శుభ్రం చేసుకోవాలంటూ అధికారులు సలహాలిస్తే ఎకరానికి రూ.1000 చొప్పున సొంతంగా కాలువలను శుభ్రం చేసుకున్నారు. అయినా పంటలకు నీరు వదలకుండా మంత్రి చెప్పిందంటూ నీటిని వాగుకు వదులుతున్న పరిస్థితి. ఈ క్రమంలో తైబందీ ప్రకటించకుండా ఉంటే బాగుండేదని రైతులు పేర్కొంటున్నారు. వర్షాకాలం నీళ్లకు వేల రూపాయలు పెట్టి కాలువలు బాగు చేసుకున్నామని, మళ్లీ యాసంగికి వేలకు వేలు పెట్టి కాలువలు బాగు చేసుకుంటున్నామని వాపోతున్నారు. కానీ, ప్రభుత్వం కాంట్రాక్టర్ల పేరు మీద బిల్లులు చేసి పర్సంటేజీలు తీసుకుంటూ రైతుల నోట్లో మట్టి కొడుతోందని ఆరోపిస్తున్నారు. గతంలో ఒకసారి మొరపెట్టుకుంటే నీటిని విడుదల చేసిన అధికారులు ఇప్పుడు తమ గోడును పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై నీటిపారుదల శాఖ ఏఈని వివరణ కోరగా.. నీటిని విడుదల చేశామని, సాయంత్రంలోగా నీరు అందుతుందని చెప్పారు. తీరా రైతులు అక్కడకు వెళితే సద్దిమడుగు తూములు బంద్ చేసి జేసీబీ సహాయంతో దయ్యాలవాగుకు నీటిని వదులుతున్నారని ఇది ఎంతవరకు న్యాయమని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సాగునీరందించి తమను ఆదుకోవాలని ఆయకట్టు రైతులు వేడుకుంటున్నారు.

రైతులను ఆదుకోవాలి : మోపిదేవి రామకృష్ణ, బాధిత రైతు

తైబందీ ప్రకటించింది అధికారులే. ఆలస్యంగా నీటిని విడుదల చేసింది అధికారులే.. పైగా ప్రస్తుతం సరిపడా నీటిని విడుదల చేయలేక చేతులెత్తేస్తున్నారు. అక్రమ సాగును అరికట్టలేకపోతున్నారు. వేలకు వేల రూపాయల పెట్టుబడి పెట్టి పొట్టకు వచ్చిన పంటను ఎండబెట్టుకోవాల్సిన దుస్థితి దాపురించింది. గతంలో వ్యవసాయం చేయాలన్న సంతోషం ఉండేది. ఇప్పుడు వ్యవసాయం చేయాలంటేనే భయం వెంటాడుతోంది. పంటలు ఎండినా పరవాలేదు కాని, దయ్యాలవాగుకు నీరు వదలబోమని చెప్పడం సమంజసం కాదు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సాగునీరందించి తమను ఆదుకోవాలి.

పన్ను వసూళ్లలో హుజురాబాద్ మున్సిపల్..
రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు

నవతెలంగాణ - హుజూరాబాద్

తెలంగాణ వ్యాప్తంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూళ్లలో కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ పురపాలక సంఘం రెండవ స్థానం సాధించిందని మున్సిపల్ కమిషనర్ ఎస్.సమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుజురాబాద్ పురపాలక సంఘానికి మొత్తం ఆస్తి పన్ను డిమాండ్ రూ.2 కోట్లా 49 లక్షలు కాగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బిల్ కలెక్టర్లతో కలిసి ప్రతిరోజూ మోకాపై పన్నుల వసూలు చేస్తూ నేటికి రూ.2 కోట్లా 29 లక్షలు వసూలు చేసి 92.12 శాతంతో రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ నెల చివరి వరకు ట్రేడ్ లైసెన్స్, ఇతర షాపింగ్ గదుల కిరాయి బకాయిలను యజమానులు వెంటనే చెల్లించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మేనేజర్ కె.రాంమోహన్‌రాయ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.సంపత్‌రావు, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ యం.కిషన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గుడ్ ఫ్రైడే పండుగ సందర్భంగా క్రైస్తవులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏసు క్రీస్తు త్యాగానికి, ధైర్యానికి ప్రతీకగా ఈ పండుగను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని గుర్తు చేశారు. శాంతి, కరుణ సందేశాలతో పాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. క్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా జరుపుకునే ఈ వేడుకలను క్రైస్తవ సోదర, సోదరీ మణులందరూ ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

భారీ మెజార్టీకి కాంగ్రెస్ ఎత్తుగడలు

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటికి ప్రతిష్టాత్మకం
- మహబూబాబాద్ పార్లమెంట్ ముఖచిత్రం
- గతంలో పోటీ చేసి గెలిచిన వారే ఈ సారి రంగంలోకి..





(ఫైల్)

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబాబాద్ పార్లమెంటు (ఎస్టీ) నియోజకవర్గంలో ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రకటించి ప్రచారాన్ని సైతం ప్రారంభించాయి. ఈ నియోజకవర్గంలో భారీమెజార్టీ సాధించడానికి కాంగ్రెస్ పార్టీ ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ముందుకుసాగుతోంది. ఈ పార్లమెంటు నియోజకవర్గానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తుండటంతో భారీ మెజార్టీ రావడానికి ఆయన శైలిలో రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఒక్కో నియోజకవర్గంపై ఫోకస్ చేస్తూ కాంగ్రెస్‌లో జోష్ నింపుతున్నారు. తాజాగా డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, ఆయన అనుచరులు పెద్దసంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత 1.46 లక్షల ఓట్ల భారీమెజార్టీతో విజయం సాధించింది. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ స్థానాల్లో 6 కాంగ్రెస్ గెలుచుకుంది. దాంతో బీఆర్‌ఎస్‌కు వచ్చిన గత మెజార్టీని అధిగమించి రికార్డు సృష్టించాలన్నది కాంగ్రెస్ నేతల ప్లాన్‌గా ఉన్నది.

1957లో ఏర్పడిన మహబూబాబాద్ నియోజకవర్గం 1967లో రద్దయ్యింది. తిరిగి 2008లో పునరుద్ధరణ జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన మూడు ఎన్నికల్లో ఒకసారి గెలిచిన వారు మరోసారి గెలవకపోవడం గమనార్హం. 2009లో జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పోరిక బలరాంనాయక్ ఎంపీగా విజయం సాధించి కేంద్రంలో సహాయ మంత్రిగా పనిచేశారు. 2014 ఎన్నికల్లో టీఆర్‌ఎస్ నుండి పోటీ చేసిన అజ్మీరా సీతారాంనాయక్ గెలుపొందారు. తాజాగా సీతారాంనాయక్ బీఆర్‌ఎస్‌ను వీడి బీజేపీలో చేరి ఆపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో టీఆర్‌ఎస్ అభ్యర్థి గా పోటీ చేసి 1.46 లక్షల భారీ మెజార్టీతో విజయం సాధించిన సిట్టింగ్ ఎంపీ మాలోత్‌కవిత, మళ్లీ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా రెండోసారి పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో మూడు సార్లు ఎన్నికలు జరగ్గా, ఇప్పటి వరకు ఎంపీలుగా గెలిచిన వారే ఇక్కడ తాజా ఎన్నికల్లోనూ పోటీపడుతుండటం ఆసక్తికర పరిణామం.

నాడు.. నేడు..

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో 2019లో ఎన్నికలు జరిగిన సందర్భంలో మహబూబాబాద్, డోర్నకల్, ములుగు, నర్సంపేట, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలన్నింటిలో బీఆర్‌ఎస్‌కే మెజార్టీ రావడంతో 1 లక్షా 46 వేల భారీ మెజార్టీని సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత సాధించారు. ఇప్పుడు తాజాగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఒక భద్రాచలం నియోజకవర్గం మినహా మిగతా 6 నియోజకవర్గాలు కాంగ్రెస్ ఖాతాలో ఉన్నాయి. భద్రాచలంలో మాత్రమే బీఆర్‌ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయన కూడా కాంగ్రెస్‌లో చేరిపోయినట్టే. కాంగ్రెస్ అభ్యర్థులు మహబూబాబాద్‌లో డాక్టర్ మురళీనాయక్, డోర్నకల్‌లో డాక్టర్ రామచంద్రునాయక్, ములుగులో ధనసరి అనసూయ అలియాస్ సీతక్క, నర్సంపేటలో దొంతి మాధవరెడ్డి, పినపాకలో పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందులో కోరం కనకయ్య ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. దీంతో ఈ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పోటాపోటీగా ప్రచారం చేసి గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ మెజార్టీని అధిగమించేలా వ్యూహం ఖరారుచేశారు. భద్రాచలం నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ మెజార్టీ సాధించేలా వ్యూహరచన చేస్తున్నారు. ఇప్పటికే పలు నియోజక వర్గాల నుంచి కీలక నేతలను కాంగ్రెస్‌లో చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్కొక్కరు జారుకోవడంతో నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పరిస్థితి నీరసించింది. ఈ నియోజకవర్గంలో బీజేపీ గత ఎన్నికల్లో మాత్రమే పోటీ చేసి 25,487ఓట్లు సాధించింది. ఈ నియోజకవర్గ పరిధిలో ఏ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ బీజేపీ రెండోస్థానంలో కూడా లేదు. దీంతో బీజేపీ గెలిచే అవకాశాలు కనుచూపు మేరలో కూడా లేవు. డిపాజిట్ దక్కడం కూడా అనుమానమే.



హైదరాబాద్‌లో..
బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	67,310	▲ 380
22 క్యారెట్లు	61,700	▲ 350
కిలో వెండి	80,500	▲ 300



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	120
రిటైల్ (లైవ్)	రూ.	142
స్కిన్‌తో	రూ.	206
స్కిన్‌లెస్	రూ.	234

జస్టిస్ చంద్రచూడ్‌ను కలిసిన సీఎం రేవంత్



నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

హైకోర్టు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన నిమిత్తం హైదరాబాద్ విచ్చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి డీ.వై.చంద్రచూడ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని తాజ్ ఫలక్ నుమాలో చంద్రచూడ్ తో భేటీ అయ్యారు.

మరోవైపు మెదక్ ఎంపీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపికైన నీలం మధు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. గురువారం హైదరాబాద్ లోని సీఎం నివాసంలో ఆయన రేవంత్‌ను కలిశారు. ఫ్రాన్స్ రాయబారి థియరీ మాథౌ, ముంబై లీలావతి హాస్పిటల్ ట్రస్టీ ప్రశాంత్ మెహతా బృందం ముఖ్యమంత్రితో వేర్వేరుగా భేటీ అయ్యారు.

చామలకు ఘన స్వాగతం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్‌అభ్యర్థిగా ఎంపికైన చామల కిరణ్ కుమార్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అభ్యర్థిగా ఆ పార్టీ అధిష్టానం ఆయన్ను ప్రకటించడంతో చామల గురువారం ఢిల్లీ నుంచి హైదరాబాద్ రాజీవ్ గాంధీ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో పూలమాలలు వేసి పుష్పగుచ్చాలు ఇచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీ బండి సంజయ్‌పై కేసు నమోదు

- ఎమ్మెల్యే రాజాసింగ్ హౌస్ అరెస్ట్
- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన.. మరో 9 మందిపైనా..

నవతెలంగాణ-బోడుప్పల్/ధూల్‌పేట్

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇటీవల మేడ్చల్ జిల్లాలోని చెంగిచెర్లలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన వారిని పరామర్శించేందుకు బుధవారం అక్కడకు చేరుకున్న బండి సంజయ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పెద్ద ఎత్తున జనం గుమిగూడ వద్దని, మీరు ఇక్కడికి రావాలంటే ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకొని రావాలని బండి సంజయ్‌కు పోలీసులు చెప్పారు. అయినా వినిపించుకోకుండా బండి సంజయ్‌తో పాటు బీజేపీ నాయకులు.. పోలీసులు పెట్టిన బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెళ్లారు. ఈ క్రమంలో అడ్డుకున్న పోలీసులపై బీజేపీ శ్రేణులు విచక్షణ రహితంగా దాడి చేయడంతో వారికి గాయాలయ్యాయి. గాయపడిన పోలీసుల ఫిర్యాదు మేరకు బండి సంజయ్‌తో పాటు 9 మంది బీజేపీ నేతలపై కేసులు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యే రాజాసింగ్ హౌస్ అరెస్ట్

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను మంగళహాట్ పోలీసులు గురువారం హౌజ్ అరెస్ట్ చేశారు. చెంగిచెర్లలో ఇటీవల రెండు గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించిన బాధితులను పరామర్శించేందుకు కార్యకర్తలతో రాజాసింగ్ వెళుతున్నారన్న సమాచారం మేరకు పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలు ఆయన ఇంటి వద్ద మోహరించి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన బయటికి వెళ్లనివ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ.. పండుగ రోజు చెంగిచర్లలో దాడి జరిగితే అక్కడి పోలీసులు కేవలం ఏడుగురిపై మాత్రమే కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంత పెద్ద సంఘటన జరిగితే సీఎం స్పందించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా ఎంఐఎం కనుసైగల్లో కొనసాగుతున్నదని ఆరోపించారు. గాయాలైన వారిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని.. వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. తాను ఒక ప్రజాప్రతినిధిగా పరామర్శించడానికి వెళ్తుంటే అడ్డుకోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సీఎం స్పందించి ఘటనకు కారణమైన వందలాది మందిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై మంగళ హాట్ ఇన్‌స్పెక్టర్ ఎం మహేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి పర్మిషన్ లేకుండా రాజాసింగ్ చెంగిచెర్లకు వెళ్లేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తకుండా ముందస్తుగా ఇంటివద్దే అరెస్ట్ చేశామన్నారు.

జెన్‌కో ఏఈ, కెమిస్ట్ పరీక్ష వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (జెన్‌కో)లో ఉద్యోగాల నియామకం కోసం ఈ నెల 31న జరగాల్సిన పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు ఆ సంస్థ తెలిపింది. ఈ మేరకు గురువారం జెన్‌కో సర్క్యులర్ జారీ చేసింది. 339 అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ), 60 కెమిస్ట్ ఉద్యోగాల కోసం గతంలో నోటిఫికేషన్ జారీ చేసిన విషయం విదితమే. ఈ నెల 16న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సంస్థ తెలిపింది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పరీక్షల తేదీని ప్రకటిస్తామని పేర్కొంది.

టెన్త్ పరీక్షల సిబ్బందిలో నలుగురిపై వేటు

- ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు కృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా గురువారం ఆరోరోజు బయలాజికల్ సైన్స్ పరీక్షను నిర్వహించామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 4,95,146 మంది దరఖాస్తు చేస్తే, 4,93,741 (99.72 శాతం) మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు. 1,405 (0.28 శాతం) మంది గైర్హాజరయ్యారని వివరించారు. ప్రయివేటు విద్యార్థుల్లో 7,524 మంది దరఖాస్తు చేసుకుంటే, 6,587 (87.55 శాతం) పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. 937 (12.45 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ఆరోరోజు ఒక్క విద్యార్థిపై మాల్‌ప్రాక్టీస్ కేసును నమోదు చేశామని వివరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పదో తరగతి పరీక్షల సిబ్బందిలో నలుగురిపై వేటు వేశామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారి, కరీంనగర్ జిల్లాలో ఒక ఇన్విజిలేటర్, సంగారెడ్డి జిల్లాలో ఒక ఇన్విజిలేటర్‌ను విధుల నుంచి తొలగించామని పేర్కొన్నారు. ఈ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు.

టెట్‌పై ఉపాధ్యాయుల్లో గందరగోళం

ఏ పేపర్ ఎవరు రాయాలో స్పష్టత ఇవ్వని విద్యాశాఖ

- ప్రత్యేక టెట్ నిర్వహించాలి
- ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల విడుదల చేసిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)పై ఉపాధ్యాయుల్లో పలు సందేహాలు నెలకొన్నాయి. గతంలో విడుదల చేసిన అన్ని నోటిఫికేషన్లలో 2010, ఆగస్టు 23కు ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత మినహాయించబడింది. కానీ ప్రస్తుత నోటిఫికేషన్‌లో ఆ నిబంధనను విద్యాశాఖ తొలగించింది. ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు ఎవరు రాయాలో, ఏ పేపర్ రాయాలో పేర్కొనలేదు. ఇది ఉపాధ్యాయుల్లో తీవ్రమైన గందరగోళానికి దారితీస్తున్నది. ఈనెల 27 నుంచి టెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. వాటి సమర్పణకు వచ్చేనెల పది వరకే గడువున్నది. దీంతో దరఖాస్తు చేయాలా? వద్దా?, ఏ పేపర్ రాయాలనే మీమాంసలో ఉపాధ్యాయులున్నారు. కానీ అధికారులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఆందోళన చేయాలన్నా ముఖ్యమంత్రి లేదా ప్రజా ప్రతినిధుల జోక్యం కోరాలన్నా ఎన్నికల కోడ్ ఆటంకంగా ఉందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆవేదన చెందుతున్నారు. విద్యాశాఖ అధికారులే స్పందించి టెట్‌పై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ఒకటి, రెండు రోజుల్లో అన్ని సంఘాల నాయకులు ఐక్యంగా అధికారులను కలవటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది.



పదోన్నతి పొందాలంటే టెట్ తప్పనిసరి

రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ), విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) 2009 ప్రకారం ఒక స్థాయి నుంచి మరో స్థాయికి పదోన్నతి పొందాలంటే ఆ స్థాయికి సంబంధించిన పూర్తి అర్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నాయి. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి పొందాలంటే ఎన్‌సీటీఈ నిబంధనలు కచ్చితంగా పాటించాలంటూ 2023, సెప్టెంబర్ 27న హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దాని ప్రకారం సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందే ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత కావాలి. 2014, నవంబర్ 12న ఎన్‌సీటీఈ నోటిఫికేషన్ ప్రకారం ప్రీప్రైమరీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ఇంటర్మీడియెట్‌గా ఐదు స్థాయిలుగా పాఠశాలలను విభజించింది. విద్యాహక్కు చట్టం ప్రకారం ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకే టెట్ అవసరమని ఎన్‌సీటీఈ స్పష్టం చేసింది.

ఉపాధ్యాయుల్లో సందేహాలు

- ఎస్జీటీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (పీఎస్‌హెచ్‌ఎం (ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం)) పోస్టులు రెండూ ఒకే స్థాయికి చెందినవి. 2010, ఆగస్టు 23కు ముందే ఎస్జీటీగా నియామకమైన ఉపాధ్యాయులు పీఎస్‌హెచ్‌ఎం పదోన్నతి పొందాలంటే టెట్ పేపర్-1 ఉత్తీర్ణత కావాలా? వద్దా? స్పష్టత ఇవ్వాలి.
- టెట్ నోటిఫికేషన్‌లో ఇంటర్, డీఎడ్ అర్హత ఉన్నవారు మాత్రమే టెట్ పేపర్ -1 రాయటానికి అర్హులు. కానీ 2010కి ముందు ఇంటర్, టీటీసీ/డీఎడ్, డిగ్రీ, బీఎడ్ అర్హతలు కలిగిన వారు కూడా ఎస్జీటీలుగా నియామకమయ్యారు. పీఎస్‌హెచ్‌ఎం పదోన్నతికి టెట్ పేపర్-1 తప్పనిసరి చేస్తే వారందరూ ఆ అవకాశాన్ని శాశ్వతంగా కోల్పోతారు. ఒకే స్థాయిలో పదోన్నతి పొందుతున్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు వర్తింపజేయాలి.
- స్కూల్ అసిస్టెంట్లు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో బోధిస్తారు. ఆర్టీఈ చట్టం ప్రకారం ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు మాత్రమే అది వర్తిస్తుంది. తొమ్మిది, పది తరగతులకు టెట్ నిబంధన వర్తించదు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు జీహెచ్‌ఎం పదోన్నతి కోసం టెట్ పేపర్-2 ఉత్తీర్ణత కావాల్సిన అవసరం లేదు. కావున ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.
- భాషా పండితులు (ఎల్పీలు) ప్రాథమికోన్నత (6,7,8 తరగతులు) పాఠశాలల్లో నియమించబడ్డారు. వారికి స్కూల్ అసిస్టెంట్ (భాషలు)గా ఉన్నత పాఠశాల స్థాయికి పదోన్నతి కల్పించే సందర్భంలో ఆర్టీఈ చట్టం ప్రకారం టెట్ నిబంధన వర్తించదు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి కోసం టెట్ పేపర్-2 ఉత్తీర్ణత కావాల్సిన అవసరం లేదు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పష్టతనివ్వాలి.
- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, ఎన్సీటీఈ నిబంధనల ప్రకారం ప్రాథమిక స్థాయి ఎస్జీటీ నుంచి ప్రాథమికోన్నత స్థాయి స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి పొందాల్సిన ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ పేపర్-2 ఉత్తీర్ణత కావాలనే నిబంధన వర్తిస్తుంది. దీనిపైనా స్పష్టత కావాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ఎన్‌సీటీఈ అనుమతితో ప్రత్యేక టెట్ నిర్వహించాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

2010, ఆగస్టు 23కు ముందే నియామకమైన ఉపాధ్యాయులు టెట్ అర్హత నుంచి మినహాయించబడ్డారని గత పదేండ్లుగా రాష్ట్ర ప్రభుత్వమే చెప్పిందని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ రాయటానికి గరిష్ట వయోపరిమితి 44 ఏండ్లుగా నిర్ణయించబడిందని పేర్కొన్నారు. ఆ కారణాలతో ఇప్పటివరకు పలువురు ఉపాధ్యాయులు టెట్ రాయాలనే ఆలోచన చేయలేదని వివరించారు. ఇప్పుడు టెట్ సిలబస్ నిబంధనలతో పరీక్ష రాసి ఉత్తీర్ణత కావటం అంత సులువు కాదని తెలిపారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల కారణంగా స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికి టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి కావడంతో ఇన్ సర్వీసు ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయని పేర్కొన్నారు. అవసరమైతే విద్యారంగంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితిని ఎన్‌సీటీఈకి వివరించి అనుమతి తీసుకుని ప్రత్యేక టెట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

తప్పుదారి పట్టిస్తున్న ప్రకటనలు

- పలు రోగాలకు చికిత్స అంటూ కల్తీ మందులు
- డీసీఏ దాడుల్లో పట్టివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తప్పుడు ప్రకటనలు చేస్తూ ఔషధాల పేరుతో కల్తీ మందుల అమ్మకాలు డీసీఏ దాడుల్లో బయటపడుతున్నాయి. తాజాగా డ్రగ్ కంట్రోల్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఇలాంటి కల్తీ మందులను గుర్తించి సీజ్ చేశారు. జనగామలో మూత్రపిండాల రాళ్లకు చికిత్స పేరుతో తప్పుడు ప్రకటనలు చేస్తూ అమ్ముతున్న స్టోన్ ఫిట్ లిక్విడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. కీళ్లనొప్పులకు చికిత్స పేరుతో అమ్ముతున్న పనియన్ టాబ్లెట్లను గండిపేట, పుప్పాలగూడలో స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా కంటి వ్యాధులకు ఆయుర్వేద ఔషధాల పేరుతో సరఫరా చేస్తున్న సప్తమ్రిత్ లాహ్ టాబ్లెట్ లను సిరిసిల్ల డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ, తప్పుడు ప్రకటనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



జోక్యం చేసుకోలేం

(మొదటిపేజీ తరువాయి)

కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన నేపథ్యంలో ఆయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించడానికి ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ విషయంలో న్యాయపరంగా జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అవకాశం లేదని, పాలనా పరమైన జోక్యం చేసుకోలేమని వ్యాఖ్యానించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ ఈడీ కస్టడీలో వుంటూనే పాలన కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏ అధికారంతో ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్నారో వివరణ ఇవ్వాలంటూ సూర్జిత్ సింగ్ యాదవ్ అనే వ్యక్తి ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్‌ను కొనసాగించడం వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని, రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కూలిపోవడానికి దారి తీస్తుందని యాదవ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపైకోర్టు స్పందిస్తూ, 'ఇందులో న్యాయపరమైన జోక్యానికి అవకాశం లేదని కోర్టు అభిప్రాయపడుతోందని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్, జస్టిస్ మమీత్ అరోరాలతోకూడిన బెంచ్ వ్యాఖ్యానించింది. జైలు నుండి ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహించకపోవడానికి అడ్డుపడుతున్న చట్టపరమైన కారణాలు ఏమైనా వుంటే అవి చూపించాలని కోర్టు యాదవ్‌ను కోరింది.

రాజ్యాంగ వైఫల్యం వున్నట్లైతే, రాష్ట్రపతి దానిపై చర్య తీసుకుంటారు. లేదా గవర్నర్ పరిశీలిస్తారు, అంతేకానీ న్యాయ స్థానాలు ఏ చర్య తీసుకోలేవని హైకోర్టు పేర్కొంది. ఆచరణాత్మకమైన ఇబ్బందులు వుండి వుండవచ్చు, ఈ రోజు కూడా ముఖ్యమంత్రి ముందు ఫైల్ వుంచమని చీఫ్ సెక్రటరీని కోరిన విషయం తెలుసు, ఇది ఎలా జరుగుతుందన్నది మాకు తెలియదు,కానీ ఇవి ఆచరణలో ఇబ్బందులేనని కోర్టు పేర్కొంది. 239ఎబి నిబంధనను హైకోర్టు ఉపయోగించలేదు. అది గవర్నర్ అధీనంలో వున్న విషయం, అవసరమైతే రాష్ట్రపతి దగ్గరకు వెళ్లాల్సిన అంశం. కానీ మీరు (పిటిషనర్) మమ్మల్ని కోరుతున్నారు. కానీ ఇది మా పరిధిలో లేదు." అని బెంచ్ పేర్కొంది.

నా భర్తను వేధిస్తున్నారు : సునీత కేజ్రీవాల్

మద్యం విధానం కేసులో అరెస్టు చేసిన తన భర్తను ఈడీ అధికారులు తీవ్రంగా వేధిస్తున్నారని అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ చెప్పారు. తన భర్త ఆరోగ్యం బాగా లేదని, షుగర్ లెవెల్స్ ఒడిదుడుకులకు గురవుతున్నాయని తెలిపారు. ప్రతి రోజూ రెండు పరీక్షలు చేయడానికి అనుమతించారని, డాక్టర్ల సలహా ప్రకారం ఇంటి భోజనానికి కూడా అనుమతించారని చెప్పారు. అరవింద్ చాలా ధైర్యవంతుడని, దేశభక్తిపరుడని, ఆయన పట్టుదల, దీక్ష కూడా చాలా బలంగా వుంటాయని ఆమె పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలన ఇక ఎన్నాళ్లో సాగదని, ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆమె వ్యాఖ్యానించారు. గురువారంతో ఈడీ కస్టడీ ముగియనుండడంతో కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరుపరిచేందుకు తీసుకువచ్చారు. అక్కడకు వచ్చిన సునీత విలేకర్లతో మాట్లాడారు.

బిగిస్తున్న ఉచ్చు...

(మొదటిపేజీ తరువాయి)

టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు, రాచకొండ కమిషనరేట్ ఇన్‌స్పెక్టర్ గట్టుమల్లును ప్రత్యేక దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. ఈ కేసు వెలుగు చూడగానే.. మాజీ డీసీపీ రాధాకిషన్ రావు అమెరికాకు వెళ్లిపోయిన విషయం తెలిసిందే. అయితే, రాధాకిషన్‌రావు ఆచూకీ కోసం పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులను జారీ చేసిన నేపథ్యంలో బుధవారం రాత్రి నాటకీయంగా అమెరికా నుంచి తన నివాసానికి చేరుకున్నారు. ఈ విషయమై సమాచారం అందుకున్న స్పెషల్ టీమ్ పోలీసులు రాత్రి రాధాకిషన్‌రావు నివాసానికి వెళ్లి విచారణకు హాజరు కావాలని నోటీసులిచ్చారు. అదే సమయంలో మరో అనుమానితుడు ఇన్‌స్పెక్టర్ గట్టుమల్లు నివాసానికి వెళ్లి విచారణకు హాజరు కావాలని నోటీసులిచ్చారు.

ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు అధికారులు గురువారం ఉదయం బంజారాహిల్స్‌లోని స్పెషల్ టీం కార్యాలయానికి చేరుకున్నారు. దాంతో వారిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నట్టు వారికి దర్యాప్తు అధికారులు ప్రకటించినట్టు సమాచారం. అలాగే, ప్రణీత్‌రావు డ్రైవర్‌ను కూడా స్పెషల్ టీం అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నది. ముఖ్యంగా, మాజీ ఐజీ ప్రభాకర్‌రావుతో పాటు రాధాకిషన్‌రావు, గట్టుమల్లులు సైతం ప్రతిపక్ష రాజకీయ ప్రముఖులతో పాటు ప్రముఖ వ్యాపారులకు సంబంధించిన ఫోన్లను ట్యాపింగ్ చేసి బెదిరింపు చర్యలు, డబ్బులు దండుకోవటం వంటి చర్యలకు పాల్పడినట్టు ఆరోపణ లున్నాయి. దీంతో, ఆ దిశగానే స్పెషల్ టీం అధికారులు ఈ ఇద్దరు ఆఫీసర్లను విచారిస్తున్నట్టు సమాచారం. తమ వద్ద అప్పటి వరకు సేకరించిన కొన్ని ఆధారాలను ముందు పెట్టి మరీ ఈ ఇద్దరు అధికారులను స్పెషల్ టీం ఆఫీసర్లు ప్రశ్నించినట్టు తెలుస్తున్నది.ముఖ్యంగా, ప్రణీత్‌రావు ఇచ్చిన అనేక ఆధారాలు.. ఈ ఇద్దరు అధికారుల పాత్ర ఉన్నట్టు కూడా రూఢీ అవుతున్నట్టు స్పెషల్ టీమ్ అధికారులు భావిస్తున్నారు. అలాగే, ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించిన సాంకేతిక పరికరాలను ధ్వంసం చేయటంలోనూ వీరిచ్చిన ఆదేశాలు కూడా పని చేశాయనీ, అదే సమయంలో ప్రణీత్‌రావు డ్రైవర్ కూడా ఈ ఆధారాలను ధ్వంసం చేయటంలో కీలక పాత్ర వహించాడని అధికారులు అనుమానిస్తున్నారు. మొత్తమ్మీద, ప్రభాకర్‌రావును విచారిస్తే మరిన్ని ఆధారాలు ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించినవి బయటపడతాయని స్పెషల్ టీం భావిస్తున్నది. ఇప్పటికే అరెస్టైన ఇద్దరు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, డీఎస్పీ ప్రణీత్‌రావులలో ఇద్దరు అదనపు ఎస్పీలను మాత్రమే విచారించటానికి నాంపల్లి కోర్టు గురువారం అనుమతించింది. వారం పాటు వీరిని కస్టడీకి ఇవ్వాలని పంజాగుట్ట పోలీసులు కోరగా.. కేవలం ఐదు రోజులు మాత్రమే కస్టడీకిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అయితే, ప్రణీత్‌రావును కస్టడీకివ్వటానికి మాత్రం కోర్టు నిరాకరించింది. వీరిని శుక్రవారం నుంచి ఏప్రిల్ 2 వరకు పంజాగుట్ట స్పెషల్ టీం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించనున్నారు. ఇప్పటికే అదుపులో ఉన్న రాధాకిషన్‌రావు, గట్టుమల్లుతో పాటు ఈ ఇద్దరు అదనపు ఎస్పీలను కూడా కలిపి విచారించే అవకాశమున్నదని తెలుస్తున్నది. మరోవైపు, ఈ కేసులో మొదటి ముద్దాయిగా చేర్చబడిన ప్రభాకర్‌రావును ఏ విధంగా అమెరికా నుంచి ఇక్కడకు తీసుకురావాలనే విషయమై సీనియర్ పోలీసు అధికారులు తర్జన, భర్జన పడుతున్నట్టు తెలుస్తున్నది. అవసరమైతే ఇంటర్‌పోల్ సాయాన్ని కూడా తీసుకోవాలని యోచిస్తున్నట్టు సమాచారం.



ఉపాధి పనులే దిక్కు

వర్షాల్లేక ఎండుతున్న పంటలు

- కరువు ప్రభావంతో తగ్గిన వ్యవసాయ పనులు
- మండుటెండల్లో మగ్గుతున్న కూలీలు
- నీళ్లు, నీడ, మెడికల్ కిట్స్ కరువు
- వేసవి అలవెన్స్ తీసేసిన కేంద్రం

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలాశయాల్లో నీటి లభ్యత తగ్గడం.. భూగర్భ జలాలు అడుగంటడం వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. యాసంగి పంటల సాగు తగ్గడమే కాకుండా నీటి ఎద్దడి వల్ల వేసిన పైర్లూ ఎండిపోయాయి. దాంతో గ్రామీణ పేదలకు వ్యవసాయ పనుల్లేకుండా పోయాయి. వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పనుల వైపు మొగ్గుతూ మండుటెండల్లో మగ్గుతూ పనిచేస్తున్నారు. కరువు వల్ల ఈజీఎస్ పనులకు కూలీల సంఖ్య పెరుగుతోంది. కూలీలకు కనీసం నీడ, నీళ్లు, ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్స్ కూడా లేవు. 30 నుంచి 40 శాతం అదనంగా ఇచ్చే వేసవి అలవెన్స్‌ను కేంద్రం రద్దు చేసింది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రతి ఇంటికీ ఏడాదిలో కనీసం 100 రోజుల ఉపాధి హామీ వేతనం అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి భద్రతను పెంపొందించడం లక్ష్యంగా తెచ్చిన ఈజీఎస్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ వచ్చింది. వ్యవసాయ పనుల్లేని పరిస్థితుల్లో ఈజీఎస్ పనులే ఆధారంగా మారుతున్నాయి. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఆశించిన రీతిలో పంటలు లేవు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు పనుల్లేకపోయే సరికి ఉపాధి పనులకు వెళ్తున్నారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాలో 2.3 లక్షల మంది కూలీలు పనులకు వస్తున్నారు. మెదక్ జిల్లాలో 2.24 లక్షల మంది కూలీలు ఈజీఎస్ పనులు చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో 2.38 లక్షల మంది కూలీలు పనులకు వెళుతున్నారు.ఉపాధి పనులకు గతం కంటే 15 శాతం మంది కూలీలు అదనంగా వెళ్తున్నారు.

కరువు వల్ల దెబ్బతిన్న వ్యవసాయ పనులు

రాష్ట్రంలో కరువు చాయలు నెలకొన్న జిల్లాలో ఉమ్మడి మెదక్ జిల్లా కూడా ఉంది. జలాశయాల్లో నీటి లభ్యత తగ్గడం వల్ల యాసంగి సీజన్‌లో మూడు జిల్లాల్లో కలిపి 2.50 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గింది. నీటి ఎద్దడి వల్ల వరి, ఇతర మెట్ట పైర్లు ఎండిపోయాయి. అకాల వర్షాల వల్ల కూడా పంటలు దెబ్బతిన్నాయి. దాంతో వ్యవసాయ పనుల్లేకుండా పోయాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పండించే వరితో పాటు ఉల్లి, మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు, ఆలు, మినుము వంటి పంటలు దెబ్బతినడం వల్ల కూలీలకు పనులు దొరకట్లేదు. గతేడాది ఫిబ్రవరిలో సిద్దిపేట జిల్లాలో 8.65 మీటర్ల లోతుల్లో భూగర్భ జలాలుండగా ప్రస్తుత ఫిబ్రవరి చివరి నాటికి 11.07 మీటర్లకు పడిపోయింది. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోనూ గతేడాది కంటే ప్రస్తుత నీటి మట్టం 2 మీటర్ల వరకు పడిపోవడంతో కరువు నెలకొంది. కూలీలు, సన్నకారు రైతులు ఉపాధి పనులు కల్పించాలని కోరుతున్నారు.



గిట్టని కూలి.. పెరగని పని దినాలు

ఉపాధి హామీలో రోజంతా కష్టపడి పనిచేసినా కూలి గిట్టట్లేదు. కనీసం పని దినాలు పెంచే పరిస్థితిలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రస్తుతం ఉపాధి హామీ కింద పనులకు కూలీల సంఖ్య పెరుగుతోంది. సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న కూలీలకు రోజు కూలి రూ.180, సిద్దిపేట జిల్లాలో రూ.191, మెదక్ జిల్లాలో రూ.175 చొప్పున చెల్లిస్తున్నారు. ఈజీఎస్ చట్టం ప్రకారం పెంచిన రోజు వారి కూలి రూ.271 ఇవ్వాలి. కొరతల పేరిట కూలీలు చేసిన పనిని లెక్కించి కోతలు పెట్టి సగటు కూలి రూ.180కి మించి ఇవ్వట్లేదు. గట్టిపడిన మట్టిని తవ్వే పనులు కష్టంగా మారాయని కూలీలు ఆవేదన చెందుతున్నారు.

వేసవి అలవెన్స్ రద్దు చేసిన కేంద్రం

ఉపాధి హామీ చట్టం కింద పనిచేసే కూలీలకు ఎండాకాలంలో అదనపు అలవెన్స్‌లు చెల్లించాలి. ఎండల తీవ్రతను బట్టి మార్చి, ఏప్రిల్, మే నెలల్లో 30 నుంచి 40 శాతం వేసవి అలవెన్స్ చెల్లించాలి. కూలీలకు అది కాస్త ఉపసమనంగా ఉండేది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఈజీఎస్‌లో ఇచ్చే వేసవి అలవెన్స్‌లను రద్దు చేసింది. ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తుంటే ఇచ్చే వేసవి అలవెన్స్‌లను కూడా కేంద్రం రద్దు చేయడమేంటని కూలీలు ప్రశ్నిస్తున్నారు.

మండుటెండల్లో మగ్గుతున్నం



మండుటెండల్లో మగ్గుతన్నం. మట్టితవ్వకం పని కష్టంగా ఉంది. గుణపం పట్టి పనిచేస్తుంటే చేతులు బొగ్గలొచ్చి అల్లాడుతున్నం. మేమెంత పని చేసినా కొలతలంటూ రోజు కూలి రూ.180కి మించట్లేదు. మా కష్టానికి రూ.600 కూలి ఇవ్వాలి. ఎండా కాలంలో అదనంగా 35 శాతం అలవెన్స్ ఇచ్చేది.. దాన్నీ బంద్ చేసింద్రు. ఎండకు మాడిపోతున్నం. నీడ, తాగే నీళ్లు పెట్టట్లేదు. దెబ్బతగిలినా వడదెబ్బకు గురైనా చికిత్స కోసం ముందులిచ్చేది.. అవీ ఇవ్వట్లేదు.

\- రాములు, ఉపాధి కూలి

రూ.600 వేతనమివ్వాలి



ఉపాధి కూలీలకు రూ.600 వేతనమివ్వాలి. వంద రోజుల పని కల్పించాలి. నీళ్లు, నీడతోపాటు మెడికల్ కిట్స్ పని ప్రదేశాల్లో ఉంచాలి. వ్యవసాయ పనుల్లేక కూలీల సంఖ్య పెరిగింది. సరిపడా పని దినాలు కల్పించాలి. వారం వారం కూలీలకు వేతన బిల్లులు చెల్లించాలి. జీయో ట్యాంగింగ్ పద్ధతి తీసేయాలి.

\- నర్సింహులు, వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన హైదరాబాద్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పి.మాణిక్ రావు ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనను అభినందించిన డిప్యూటీ సీఎం తదితరులు
నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజా ఏక్తా పార్టీ ఎంపీ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ విడుదల



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఫస్ట్ లిస్టును ప్రజ ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ విడుదల చేశారు. గురువారం గౌలిగూడలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటరీ ఎన్నికల అభ్యర్థులు చేవెళ్ల ఎంపీ స్థానానికి సానెం రాజు గౌడ్, ఉత్తర ప్రదేశ్ అక్బర్పూర్ ఎంపీ స్థానానికి అనుజ్ కుమార్ తివారీ, ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్ ఎంపీ స్థానానికి సరోజ్ కర్ ఇలా పేర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మిగతా ఎంపీల స్థానానికి అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. తమ పార్టీ భారతదేశ వ్యాప్తంగా అభ్యర్థులను నిలుపుతుందని తెలిపారు. యువత, మహిళలు, అణగారిన వర్గాలకు అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నరేష్ దుప్పల తదితరులు పాల్గొన్నారు.



సాహిత్య విమర్శపై అధ్యయన శిబిరం..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సాహిత్య విమర్శపై తెలంగాణ సారస్వత పరిషత్తు త్వరలో అధ్యయన శిబిరం నిర్వహిస్తుంది. ఆధునిక తెలుగు సాహిత్య రంగంలో విమర్శకు ఎంతో ప్రాధాన్యం ఉన్న దృష్ట్యా విమర్శ చేసే వారికి తగిన అవగాహన కల్పించడం కోసం ఈ శిబిరం నిర్వహించాలని నిర్ణయించినట్టు పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విమర్శ- విమర్శకుడు, విమర్శ రీతులు, ఆధునిక సాహిత్య విమర్శ వికాసం, వ్యాఖ్యానం, సమీక్ష,సాహిత్య చరిత్ర, పరిశోధన భేద సాదృశ్యాలు, విమర్శ ధోరణులు మొదలైన అంశాలపై ప్రముఖ సాహిత్య విమర్శకులు ప్రసంగాలు చేస్తారని, ఆసక్తి ఉన్నవారు వెంటనే 9603727234 వాట్సాప్ నెంబర్ కు తమ వివరాలు పంపి పేరు నమోదు చేసుకోవాలని పరిషత్తు అధ్యక్ష కార్యదర్శులు కోరారు.

జంటపై దౌర్జన్యం చేసిన వారిపై సుమోటో కేసు

నవతెలంగాణ-ధూల్‌పేట్

రంజాన్ మార్కెట్ సందర్శనకు వచ్చిన ఓ గుర్తు తెలియని కుటుంబంపై మక్కా మసీదు గ్రానైట్ రోడ్డులో అమర్యాదగా, దురుసుగా ప్రవర్తించిన సంఘటన చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. దీనిపై సుమోటో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని చార్మినార్ ఇన్‌స్పెక్టర్ కమతం చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం ఓ మహిళ తన భర్తతో పాటు చిన్నారిని ఎత్తుకుని రంజాన్ మార్కెట్‌ను సందర్శించింది. మక్కా మసీదు రోడ్డులోని ఫుట్‌పాత్ వద్ద కొంత మంది ఆకతాయిలు వీరిని అడ్డుకుని అన్యమతస్తురాలిని ఎందుకు వివాహం చేసుకున్నావని దూషించి దౌర్జన్యానికి దిగారని తన భర్తను కొట్టవద్దని బతిమిలాడినా పోకిరీలు వదిలిపెట్టలేదని అందరూ చూస్తుండగా ఈ దౌర్జన్యం కొనసాగింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వెంటనే స్పందించిన దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు చార్మినార్ పోలీసులు సుమోటో కేసు నమోదు చేసుకుని సాంకేతిక ఆధారాలతో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నాం. ఎలాంటి ఫిర్యాదు లేనప్పటికీ..4 ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నారని ఇప్పటికే ఇద్దరు నిందితులను గుర్తించినట్లు సమాచారం.

ఘనంగా తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ అసోసియేషన్ 2వ వార్షికోత్సవం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మహిళ సాధికారతతో పాటు మహిళా ఉద్యోగుల సమస్యలపై తమ సంఘం కృషి చేస్తుందని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కాకుమాను శశి శ్రీ అన్నారు. గురువారం సుల్తాన్ బజార్ లోని శ్రీకృష్ణదేవరాయ భాష నిలయంలో సంగం రెండవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించి పలు రంగాల్లోని మహిళలను సత్కరించారు. ఈ సందర్భంగా కాకుమాను శశి శ్రీ మాట్లాడుతూ.. తమ సంఘం ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం ఈ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూనే వారికి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు దీనితో పాటు వారి సంక్షేమం కోసం తమ సంఘం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అవయవాదన సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కాట్రగడ్డ భారతి, గిరిజ సంపత్, రోటరీ క్లబ్ సికింద్రాబాద్ అధ్యక్షులు కళ్యాణి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయనిర్మల, కోశాధికారి డాక్టర్ షీలా రాణి, ఉపాధ్యక్షులు డాక్టర్ అనిత రెడ్డి డాక్టర్ రమాదేవి, సుజాత ,లక్ష్మి, ఈసీ మెంబర్లు ప్రశాంతి, హేమలత, సీనా, మాథ్యూస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్‌లో నోడల్ అధికారులు, ఏ.ఆర్.ఓలకు పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించు పోలింగ్, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అందజేయడం, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, నిబంధనలు, ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు, తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల కేటాయించిన సిబ్బందికి మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఫారం-12 అందించి, పోస్టల్ బ్యాలెట్‌పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పూర్తి వివరాలను పూరించి వెంటనే తిరిగి ఇచ్చేలా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో ఓటు వేసే విధంగా ఏర్పాట్లను చేయాలన్నారు. ఇతర జిల్లాలో ఓటు ఉన్న వారికి, ఇతర జిల్లాలో పని చేస్తూ హైదరాబాద్ జిల్లాలో ఓటు హక్కు ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యా లెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకో వడానికి ఎన్నికల కమిషన్ స్పెషల్ క్యాజువల్ లీవ్ వెసులు బాటు కల్పించిందన్నారు. నిబంధనల మేరకు ఆయా ప్రక్రియ పూర్తి చేయాలని,ఎన్నికల విధులలో ఉన్న అధికారులు సిబ్బంది అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య పరచాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి ఆయా అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, జీహెచ్ఎంసీ ఎన్నికల అడిషనల్ కమిషనర్ అలి వేలు మంగతాయారు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అది . కారులు, ఏ.ఆర్.ఓలు, ఎన్నికల విభాగం సిబ్బంది, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజాసింగ్ హౌజ్ అరెస్ట్ ..

నవతెలంగాణ-ధూల్ పేట్

చెంగిచర్లలో హెూలీ పండుగ సందర్భంగా జరిగిన సంఘటనలో నేపథ్యంలో అక్కడికి కార్యకర్తలతో వెళుతున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను మంగళ హాట్ పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. పెద్ద సంఖ్యలో పోలీసుల బలగాలు రాజాసింగ్ ఇంటి వద్ద మోహరించి ఆయనను ఉదయం నుంచి సాయంత్రం వరకు బయటికి వెళ్లనివ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఇన్‌స్పెక్టర్ ఎం.మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం ఎన్నికల కోడ్ సందర్భంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా చెంగిచర్ల కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల నేపథ్యంలో లా అండ్ ఆర్డర్ సమస్య తో ముందస్తుగా ఇంటివద్దే అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ... సంప్రదాయ పండుగైన హెూలీ రోజున వందలాది మంది వచ్చి హిందువులపై దాడి చేస్తే అక్కడి పోలీసులు కేవలం 7 మందిపై మాత్రమే కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇంత పెద్ద సంఘటన జరిగితే సీఎం స్పందించకపోవడం బాధకరమైన విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు వచ్చినా... ఎంఐఎం కనుసైగల్లో కొనసాగుతుందని ప్రజలు గమనించాలని ఆయన హితవు పలికారు. ఓ పక్క గాయాలతో ఆస్పత్రిపాలైన వారిపైన పోలీసులు అక్రమ కేసులు పెట్టారని.. వాటిని వెంటనే తొలగించాలని లేని పక్షంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. తాను ఒక ప్రజాప్రతినిధిగా హిందువు వాయినిగా బాధితున్ని పరామర్శించడానికి వెళ్లేందుకు అడ్డుకోవడం బాధకరమన్నారు. ఇప్పటికైనా సీఎం స్పందించి వందలాది మందిపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

'దేశవ్యాప్తంగా ఐరన్, క్యాల్షియం లోపంతో బాధపడుతున్న మహిళలు'

- డాక్టర్ హెచ్.నర్మదా



నవతెలంగాణ-హిమాయత్ నగర్

పేద, ధనిక అనే భేదం లేకుండా దేశవ్యాప్తంగా 70 శాతం మహిళలు ఐరన్, క్యాల్షియం లోపంతో బాధపడుతున్నారని డాక్టర్ హెచ్.నర్మదా తెలిపారు.కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో గురువారం నిజాం కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హెచ్.నర్మదా మాట్లాడుతూ ఇటీవల గ్రామాల్లో జరిపిన ఓ అధ్యయనం ప్రకారం నాలుగు పదుల వయస్సులోనే మహిళలు 80 ఏళ్ల వయస్సులో ఉన్నట్టుగా కనిపిస్తున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం ఒకవైపు ఐరన్ లోపం, మరోవైపు క్యాల్షియం విటమిన్ లోపాల వల్ల మహిళలు రక్తహీనత, ఎముకల బలహీనత తదితర రోగాల బారిన పడుతున్నారన్నారు.అందువల్ల ఐరన్ అండ్ క్యాల్షియం సమృద్ధిగా లభించే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల మహిళలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె సూచించారు. 12 ఏళ్ల నుంచి 22 సంవత్సరాల వయస్సు గల బాలికల ఆరోగ్యం పట్ల వారి కుటుంబాలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.బాలికలకు అన్ని రకాల విటమిన్లను సమృద్ధిగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. 40 ఏళ్లు దాటిన ప్రతి మహిళ గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండడానికి మూడు దశల్లో వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. రొమ్ము క్యాన్సర్ పరీక్షలను చేసుకోవాలని సూచించారు. జంక్ ఫుడ్ బేకరీ ఫుడ్ తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు శాతం విపరీతంగా పెరుగుతుందని, అలాగే థైరాయిడ్, హార్మోన్స్ ఇన్ బ్యాలెన్స్, డయాబెటిస్ మొదలైన రోగాలు వస్తాయని అందువల్ల వీటికి దూరంగా ఉండాలని సూచించారు.అనంతరం హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కోర్టు రిటైర్డ్ ప్రిన్సిపల్ జడ్జ్ ఉదయ గౌరీ మాట్లాడుతూ నీలో ఉన్న శక్తిని గమనించి నీవు కోరుకున్న రంగంలో అవకాశాలను వెతుక్కోవాలని విద్యార్థులను, మహిళలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ హైకోర్టు ప్లీడర్ షాజియా పర్వీన్ మాట్లాడుతూ మహిళల్లో ఎంతో శక్తి దాగి ఉందని పోరాడి ఎదగాలని కోరారు. పనితో పాటు కుటుంబ జీవితాన్ని సమతుల్యతతో సాగించాల న్నారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల ప్రిన్సిపాల్ బి.భీమా, నోవో స్పేస్ డైరెక్టర్, ఇంజనీర్ వి.చెన్నకేశ్వరి, కళాశాల ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ ఎస్.స్రవంతి, డిప్యూటీ రిజిస్టర్ గీత, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రేణుక, మహిళా సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 1నుంచి రాష్ట్రవ్యాప్తంగా టీవీవీపీ ఆస్పత్రుల్లో సమ్మె..

- మూడు నెలలుగా వేతనాలు చెల్లించనందుకు నిరసనగా..
- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ పిలుపు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో పని చేస్తున్నటువంటి ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లల్లో గత మూడు నెలలుగా వేతనాలు లేక అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని టీవీవీపీ కమిషనర్ డాక్టర్.అజయ్ కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ అందజేశారు. గురువారం కోఠిలో ఎం.నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా ఆసుపత్రుల్లో నాలుగు, ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని హైదరాబాదులోని ఆస్పత్రిల్లో మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఈనెల 26వ తేదీ నుండి ఆస్పత్రుల్లో రోజు ఒక గంట నిరసన కార్యక్రమం తెలియజేస్తున్నామని, ఈనెల 31వ తేదీ లోపు పూర్తి వేతనాలు చెల్లించానిచో తప్పనిసరి పరిస్థితుల్లో ఏప్రిల్ ఒకటి నుంచి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు కమిషనర్‌కు వివరించారు. అతి తక్కువ వేతనాలతో పనిచేయుచున్నటువంటి కాంట్రాక్టు శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది వేతనాలు లేక విద్యా సంవత్సరం ముగుస్తున్నందున పిల్లల ఫీజులకు, నిత్యవసర వస్తువులు కొనుక్కునేందుకు సైతం డబ్బులు లేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. జిల్లాలలోని చాలా ఆస్పత్రిలో కాంట్రాక్టర్లు కనీస వేతనం ఇవ్వడం లేదని టీవీవీపీ నుంచి తమరు ఇచ్చినటువంటి సర్క్యులర్‌ను సైతం అమలు చేయడం లేదని అతి తక్కువ వేతనాలు ఇస్తూ అడిగినటువంటి కార్మికులపై దాడులకు కాంట్రాక్టర్లు తెగబడుతున్నారని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి. సంతోషి, అంజమ్మ, తులసి, తలారి కృష్ణ, సత్యనారాయణ, పద్మ, సత్తెమ్మ, సంధ్య, నవీన్, బాలాజీ పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

- బీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్



నవతెలంగాణ-ముషీరాబాద్

వాటర్ వర్క్స్‌లో పని చేస్తున్న అధికారిపై దాడి చేసిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయు) రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదన్న పేటలోని వాటర్ వర్క్స్‌లో పని చేస్తున్న సిహెచ్.రమేష్ అనే అధికారిపై ఓ వ్యక్తి చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలో అధికారి పై చేయి చేసుకున్న వ్యక్తిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కానీ కొందరు యూనియన్ నాయకులు సదరు వ్యక్తికి వత్తాసు పలుకడం ఏమిటని ప్రశ్నించారు. ఒక ఉద్యోగిపై దాడి జరిగినప్పుడు రాజకీయాలు, యూనియన్లు, అసోసియేషన్లు పక్కన పెట్టి దాడి చేసిన వ్యక్తిపై కేసులు పెట్టించాలన్నారు. కానీ దాడి చేసిన వ్యక్తితో ఒప్పందాలు చేయించడం సరైంది కాదన్నారు. ఇలాంటి దాడులు జరుగకుండా ఉండాలంటే వాటర్ వర్క్స్ సెక్షన్ కార్యాలయాల్లో సీసీ కెమెరాలను ఏర్పా టు చేయాలన్నారు. ఉన్నతాధికారులు స్పందించి దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేస్తే దాడులు తగ్గుతాయ న్నారు. తక్షణమే దాడి చేసిన వ్యక్తిపై అధికారులు చర్యలు తీసుకోవాలని, చట్టరీత్యా శిక్షించాలని డిమాండ్ చేశారు.

జకాత్ విధి.. ఉపాధి కల్పనకు నిధి..



- వేలాది కుటుంబాలకు జెడ్సీఐ తోడ్పాటు..

నవతెలంగాణ-ధూల్‌పేట్

జకాత్ విధిగా.. ఉపాధి కల్పనకు నిధిలా ఉంటు వేలాది కుటుంబాలకు జెడ్సీఐ తోడ్పాటు అందిస్తుందని జెడ్సీఐ జాతీయ కార్యదర్శి అబ్దుల్ జబ్బార్ సిద్ధిఖీ అన్నారు. రంజాన్ సందర్భంగా పూరాని హవేలీలో జెడ్సీఐ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంపన్న ముస్లింల నుండి సేకరించిన వార్షిక జకాత్ దానాన్ని పేదలకు సక్రమంగా ఉపయోగించడం వల్ల అనేక కుటుంబాల్లో సంతోష, సౌభాగ్యాలు వెల్లివిరుస్తున్నాయన్నారు. తన నలుగురు పిల్లలను పోషించడానికి ఎంతో కష్టపడిన షాహీన్ అనే ఓ వితంతువు కథే ఇందుకు ఉదాహరణ. అయితే జకాత్ సెంటర్ ఆఫ్ ఇండియా (జెడ్సీఐ)లోకి ప్రవేశించిన తర్వాత ఆమె జీవితం మెరుగుపడిందన్నారు. జెడ్సీఐ హైదరాబాద్ చాప్టర్ ఆమెకు రూ.20 వేల విలువైన మసాలా గ్రైండింగ్ యంత్రాన్ని అందించిందన్నారు. దాంతో ఆమె వెంటనే తన జీవనోపాధిని ప్రారంభించిందన్నారు. ఆమె మరో రెండు మెషీన్లను కొనుగోలు చేసి తన ఆదాయాన్ని పెంచుకుందన్నారు. ఇద్దరు మహిళలను పనిలో పెట్టుకొని తన వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు ఆలోచిస్తున్నదని పేర్కొన్నారు. ఇస్లాం ఐదు ముఖ్యమైన బోధనల్లో జకాత్ ఒకటనీ, సమాజంలోని ధనికులు తమ మొత్తం పొదుపు, సంపదలో ఏటా 2.5 శాతాన్ని పేదల సంక్షేమం కోసం ఖర్చు పెడతారన్నారు. ఇలాంటి జకాత్ విరాళాల సాయంతో రెండు సంవత్సరాల క్రితం జెడ్సీఐ తన సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఆమె రెండు పూటలా తిండి కోసం ఎంతో కష్టపడేది. కానీ ఆమె తన కాళ్ల మీద తాను నిలబడటమే కాకుండా మరో ఇద్దరు మహిళలకు ఉపాధి కల్పిస్తోంది. హైదరాబాద్ పాతబస్తీలోని కిషన్ బాగ్‌కి చెందిన షాహీన్ జీవితంలో జకాత్(దానం)తో ఈ మార్పు ఎలా వచ్చింది. ఇలా జకాత్ డబ్బు చేసిన సహాయాలు మరెన్నో ఉదాహరణలు ఉన్నాయి. జకాత్ సొమ్ములో 69 శాతం ప్రజలు స్వావలంబన కోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు. 2022లో 633గా ఉన్న లబ్ధిదారుల సంఖ్య ఇప్పుడు 1516కు పెరిగిందన్నారు. జకాత్‌లో ఎక్కువ భాగం 69.4 శాతం పేదల జీవనోపాధికి వెచ్చిస్తున్నట్టు తెలిపారు. తాము చేసిన సాయం ద్వారా ఒక్క హైదరాబాద్‌లోనే 5 వేల కుటుంబాలు పేదరికాన్ని అధిగమించాయని జెడ్సీఐ ప్రతినిధి అబ్దుల్ ఖుద్దూస్ అన్నారు. కొందరు ఇస్లామిక్ పండితులు, కార్యకర్తలతో కూడిన జెడ్సీఐ భారతదేశమంతటా ఉనికిని కలిగి ఉందన్నారు. సమర్థవంతమైన కార్యకలాపాల కోసం క్లౌడ్-ఆ ధారిత ఈఆర్పీ సాంకేతికతను ఉపయోగిస్తుందన్నారు. "మేము జకాత్ విరాళాలను భారతీయ బ్యాంకు ఖాతాల నుండి ఆన్‌లైన్ బదిలీల ద్వారా మాత్ర మే స్వీకరిస్తామన్నారు. అలాగే పారద ర్శకత కోసం లబ్దిదారులకు అందించే ఆర్థిక సాయాన్ని కూడా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తాం 'అని సిద్ధిఖీ తెలిపారు.

ఎమ్మెల్యే సహకారంతో నీటి ఎద్దడి లేకుండా చూస్తా



నవతెలంగాణ-అంబర్‌పేట

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహకారంతో నీటి ఎద్దడికి లేకుండా కృషి చేస్తున్నానని బీఆర్ఎస్ నాయకులు సంతోష్ అన్నారు. గురువారం గోల్నాక డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లో 3 హ్యాండ్ బోరింగులను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహకారంతో మరమ్మత్తులు పూర్తి చేశామని భవిష్యత్తులో కూడా నీటి ఎద్దడి లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ రోహిత్, శ్రీనివాస్, సద్దాం, కిషన్, మోహిన్, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణపై అవగాహన

నవతెలంగాణ-ధూల్ పేట్

నీటి సంరక్షణ కోసం కుల్సుంపురా పార్క్ వాకర్స్ అసోసియేషన్, హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బీ ఏఆర్డీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. నీటి సంరక్షణ అనేది నీటిని సమర్థవంతంగా ఉపయోగించడంపై దాని వృధాగా, అనవసరమైన వాడకాన్ని తగ్గించాలని అవగాహన కల్పించారు.



సమగ్ర వైద్య విధానం అమలుతో ఆరోగ్యకరమైన శిశువును అందించిన రెయిన్‌బో ఆస్పత్రి

- రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి ఒబెస్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ కన్సల్టెంట్ డాక్టర్ సుమన్ సింగ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

'ఏపీఎల్ఏ' పాజిటివిటీ కారణంగా 9 గర్భస్రావాలను ఎదుర్కొన్న ఒక జంట కు సమగ్ర వైద్య విధానాన్ని అమలు చేసి ఆరోగ్యకరమైన శిశువును అందించగలిగామని రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి ఒబెస్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ కన్సల్టెంట్ డాక్టర్ సుమన్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గర్భధారణకు ముందే యాంటీ ఇన్ఫ్లమేటరీ యాంటీథ్రాంబోటిక్ ఏజెంట్లను ప్రారంభించడం ఒక కీలకమైన దశగా నిరూపించబడిందని, ఈ ప్రోయాక్టివ్ విధానం విజయ వంతమైన గర్భధారణ అవకాశాలను గణనీయంగా మెరుగుపరచిందన్నారు. అనేక సవాళ్ల మధ్య పిల్లలను కనాలనే ధృడ నిశ్చయతతో కూడిన ఈ జంట తల్లిదండ్రులుగా మారే ప్రయాణం, ఆశ, వైద్య పురోగతికి చిహ్నంగా పని చేస్తుందన్నారు. బుధవారం 2.08 కిలోగ్రాముల బరువున్న ఆరోగ్యవంతమైన మగ బిడ్డ పుట్టిన సందర్భంగా ఆ తల్లిదండ్రులు వేడుక చేసుకున్నారన్నారు. ఈ జంటకు ఆశ, సహాయం, విజయాన్ని అందించడం పరివర్తన వైద్య సంరక్షణ శక్తికి ఉదా హరణగా నిలిచిందన్నారు. ఖచ్చితమైన మూల్యాంకనం, సమయానుకుల జోక్యం టెలికన్సల్టేషన్ ఉపయోగించడం ద్వారా తాము ఈ కేసు సంక్లిష్టతలను నావిగేట్ చేయగలిగామని, ప్రపంచానికి విలువైన కొత్త జీవితాన్ని స్వాగతించగలిగామని, ఇలాంటి క్షణాలు మాకు ప్రత్యేక హక్కు, బాధ్యతను గుర్తు చేస్తాయని ఆమె పేర్కొన్నారు.

మురుగునీరు పొరుదలపై స్పందించిన రాజకీయ నాయకులు, పలు విభాగాల అధికారులు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రి ప్రధాన గేటు ఎదుట గత కొన్ని రోజులుగా మురుగు నిలిచి దవాఖా నాకు వచ్చే రోగులు మురుగు దాటడానికి నానా తంటాలు పడుతున్నారు. చిన్న చిన్న రాళ్ల వేసుకొని దాటే ప్రయత్నం చేస్తున్నారు. కొందరు మురుగులో పడిపోయిన ఘటనలు ఉన్నాయి. జీహెచ్ ఎంసీ సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆస్పత్రి వర్గాలు వాపోతున్నాయి కథనాలపై స్పందించిన జలమండలి అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించి ట్రాఫిక్ పోలీసులతో జీహెచ్‌ఎంసీ అధికారులు జలమండలి అధికారులు మురుగు నీరును వెళ్లేలా పనులు చేపట్టారు. దీంతో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, డాక్టర్ మల్లికార్జున్ ,డాక్టర్ సాధనలు హర్షం వ్యక్తం చేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శుక్రవారం | మార్చి 29, 2024 | www.navatelangana.com

పట్నం సునీతారెడ్డిని కలిసిన రజక సంఘం నాయకులు



నవతెలంగాణ-మేడ్చల్

కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్ రెడ్డిని రజక సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పంజాగారి ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం వారి నివాసంలో కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలోని ఏడు నియోజకవర్గలోని రజకులంతా కాంగ్రెస్‌కు మద్దతుగా పనిచేయుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రతీ నియోజకవర్గం నుంచి రాష్ట్ర రజక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఇన్‌చార్జిలను నియమించి ప్రచారం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పంజాగారి ఆంజనేయులు, రాష్ట్ర రజక సంఘాల జేఏసీ చైర్మెన్ రవితేజ, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రవి, నాయకులు సింగరేణి పోచయ్య, మునికొండ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- సీఐ నాగరాజు
- మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లపై కేసు నమోదు

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని జవహర్ నగర్ సర్కిల్ సీఐ నాగరాజు హెచ్చరించారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో నగరపాలక సంస్థ నిధులతో చేపట్టిన చలివేంద్రాలను మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌తో పాటు పలువురు కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించడమే, కాకుండా ఆసరా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ విషయమై ప్రతిపక్షాలు జవహర్ నగర్ కార్యాలయంలో ఎన్నికల కోడ్‌ను అతిక్రమించారని ఫిర్యాదు చేశారు. దీంతో మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, ఆర్ఓ ప్రభాకర్ పోలీస్ స్టేషన్‌లో ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు శారద మనోధర్ రెడ్డి, బింగి లావణ్య, మారగోని నాగరాణి, పల్లపు రవి, ప్రేమల శ్రీనివాస్‌లపై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగరాజు తెలిపారు.

మిగులు భూమి లెక్క తేలేనా?

- హద్దులు నిర్ధారించేందుకు ముందుకురాని రెవెన్యూ శాఖ
- పర్వతాపూర్ సీలింగ్ ల్యాండ్ కొలిక్కి వచ్చేదెప్పుడు?

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని పర్వతాపూర్ రెవెన్యూ పరిధిలోని సాలార్జంగ్ కంచె భూమి హద్దులు నిర్ధారించి లెక్క తేల్చేందుకు రెవెన్యూ అధికారులు ముందుకు రావడం లేదు. రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపంతో సీలింగ్ భూమి హారతి కర్పూరంలా రోజింతా కరిగిపోతుంది. వివరాల్లోకి వెళ్లితే.. ప్రస్తుత మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పర్వతాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1,10,11లో సుమారు 36 ఎకరాలకుపైగా సీలింగ్ ల్యాండ్ ఉన్నట్లు అప్పటి ఉమ్మడి ఘట్‌కేసర్ మండల తహశీల్దారు రికార్డులో రాసి ఉంచారు. అయితే ఈ సీలింగ్ ల్యాండ్‌పై కన్నేసిన కొందరు కబ్జాదారులు ఈ సర్వే నెంబర్లకు ఆనుకుని ఉన్న సర్వే నెంబర్లను వేసి సీలింగ్ ల్యాండ్‌లో లే అవుట్ చేసి అమ్మేశారు. దీనిని గమనించిన స్థానిక రెవెన్యూ అధికారులు వెంటనే తేరుకుని సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ రాశారు. 1,10,11 సర్వే నెంబర్లలో ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయరాదని లిఖిత పూర్వకంగా లేఖ రాశారు.



లెక్క తేలేది ఎప్పుడూ?

సర్వే నెంబరు 10,11లో ఉన్న సీలింగ్ భూములలో కబ్జాకు గురైన స్థలాన్ని గుర్తిస్తూ పీర్జాదిగూడ కార్పొరేషన్ కమిషనర్, మేడిపల్లి తహశీల్దారు సంయుక్తంగా 2022లో ఫెన్సింగ్ వేయడంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఆందోళన వ్యక్తం చేయగా అప్పటి సర్కారు జీవో నెంబరు 118 ద్వారా క్రమబద్దీకరణ చేసేందుకు వెసులుబాటు కల్పించింది. కానీ సదరు జీవో అప్పటికే నిర్మాణంలో ఉన్న వాటికి మాత్రమే క్రమబద్ధీకరణ వర్తిస్తుందని చెప్పడంతో ప్లాట్లపైఆశలు పెట్టుకున్న వారికి నిరాశే ఎదురైంది. బీఆర్ఎస్ సర్కారు దిగి కొత్త సర్కారు రావడంతో కథ మళ్లీ మొదటికే వచ్చింది. దీంతో అక్కడ చేపట్టిన నిర్మాణాలను కూల్చేశారు. అయితే 10,11 సర్వే నెంబర్లలో ఉన్న భూమిని గుర్తించిన రెవెన్యూ అధికారులు సర్వే నెంబరు1లో ఉన్న సీలింగ్ ల్యాండ్‌ను గుర్తించి కాపాడడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరి అధికారులు సర్వే నెంబరు1లో సీలింగ్ ల్యాండ్‌ను గుర్తించి రక్షించేవరకు ఉన్న భూమి సైతం కబ్జాకు గురవుతుంది. నిజంగా అధికారుల వద్ద సీలింగ్ ల్యాండ్‌కు సంబంధించిన రికార్డులు లేవా? ఉన్నా మనకేందుకులే అని మీనా వేషాలు వేస్తున్నారా? అనేది అందరి మదిలో మెదిలే ప్రశ్న..

సీలింగ్ ల్యాండ్ సర్వే చేసి రక్షించాలి



పర్వతాపూర్ పరిధిలో ఉన్న సీలింగ్ ల్యాండ్‌ను సర్వే చేసి హద్దులు నిర్ధారించాలి. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో ప్రజా అవసరాలకు అనుగుణంగా ఎక్కడ కూడా ప్రభుత్వ స్థలాలు లేవు. ఇలాంటి స్థలాలను కాపాడి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేందు కృషి చేయాలి.

-చింతల నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, పీర్జాదిగూడ కార్పొరేషన్.

హద్దులు నిర్ధారించి సీలింగ్ ల్యాండ్‌ను కాపాడుతాం



ఇప్పటికే సీలింగ్ ల్యాండ్ వివరాలను పరిశీలిస్తున్నాం. గతంలో ఉన్న భూ రికార్డులను కూడా పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వే చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. సర్వే నెంబరు 1లో ఉన్న సీలింగ్ ల్యాండ్‌లో ఎలాంటి నిర్మాణాలను జరుగకుండా చూడాలని ఇప్పటికే కార్పొరేషన్ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేశాం. ఎక్కడైనా ప్రభుత్వ భూముల పరిరక్షణే మా లక్ష్యంగా పని చేస్తాం. -హాసీనా, తహాశీల్దారు, మేడిపల్లి మండలం.

పీర్జాదిగూడలో ఎంఆర్ఎఫ్ టైర్ల షో రూం ప్రారంభం



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంచందర్ సింగ్ కాలనీలోజక్క దేవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన "ఎంఆర్ఎఫ్ హర్ష టైర్స్" షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంఆర్ఎఫ్ సంస్థ ప్రతినిధులు జాకబ్‌సి జాకబ్, అమర్నాథ్, మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎంఆర్ఎఫ్ టైర్లు నాణ్యతతో కఠినమైన భూభాగాలను తట్టుకునే విధంగా ఉండటంతో ఎంఆర్ఎఫ్ అంటే టైర్లకు పర్యాయపదంగా మారిందన్నారు. హర్ష టైర్స్ తమ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ మరింత అభివృద్ధి చెందాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, మంద సంజీవ రెడ్డి, కార్పొరేటర్లు సుభాష్ నాయక్, మద్ది యుగంధర్ రెడ్డి, కౌడే పోచయ్య, ఎంపల్ల అనంతరెడ్డి, పద్మారెడ్డి, కో ఆప్షన్ ఇర్ఫాన్,నాయకులు బండారి రవీందర్, లేతాకుల రఘుపతి రెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, ఆలవాల దేవేందర్ గౌడ్, పప్పులు అంజిరెడ్డి, జావీద్ ఖాన్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

మైనర్లతో చెత్త తరలింపు వాహనాల నిర్వహణ



- జీహెచ్ఎంసీలో ఇంత నిర్లక్ష్యమేలా...
- ప్రమాదం జరిగితే బాధ్యులెవరు?

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్‌మెట్‌లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న తడి, పొడి చెత్త తరలింపు వాహనాలను మైనర్లు నిర్వహిస్తున్నారు. కాలనీలు, బస్తీలలో బాలలే తమ ఇష్టారీతిన ఈ వాహనాలు నడుపుతున్నారు. బడికి వెళ్లే వయస్సున్న బాలల (మైనర్ల)లను పనిలో పెట్టుకోవద్దని, వారితో పనులు చేయించొద్దని ప్రభుత్వం అవగాహన కల్పిస్తున్నప్పటికి సాక్షాత్తు జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగంలో బాలకార్మికులతో పనులు చేయించడం విస్మయం కల్గిస్తోంది. నేరేడ్‌మెట్ డివిజన్‌లో గత కొంత కాలంగా మైనర్లే విధులు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు నోరు మెదపకపోవడం ఆశ్చర్యం కల్గిస్తోంది. వారికి కనీసం డ్రైవింగ్ లైసెన్సు లేక పోవడం గమనార్హం. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో మైనర్లు కాలనీలు, బస్తీలలో జీహెచ్ఎంసీ వాహనాలను తిప్పుతూ ఇంటి ఇంటికీ చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. తడి, పొడి చెత్త తీసుకు వెళ్లే మైనర్లతో వారి వయసుకు మించి పనులు చేయించడం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బాల కార్మికులతో తడి,పొడి చెత్త తీసుకెళ్లే పని చేయించడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వేగం అదుపు తప్పి, ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కనీస బాధ్యత లేకుండా తల్లిదండ్రులు పిల్లలతో ఇలాంటి పనులు చేయిండం, అధికారులకు, సిబ్బందికి తెలిసినా చూసీచూడనట్లు ఉన్నారని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇకనైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తా

- కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్
- సంతోషి మాత దేవాలయానికి రూ.10 వేలు విరాళం

నవతెలంగాణ-జవహర్‌నగర్

దేవాలయాల అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ అన్నారు. గురువారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ చంద్రపురి కాలనీలోని శ్రీ సంతోషిమాత దేవాలయ నిర్మాణానికి 12వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ తన తల్లి సక్కుబాయి భక్తి మేరకు రూ.10 వేల చెక్కును ఆలయ కమిటీ మెంబర్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉరుకులు పరుగుల జీవితంలో ప్రతీ ఒక్కరికి మానసిక ప్రశాంతత కోసం, ఆధ్యాత్మిక చింతన అవసరమని, ప్రతి ఒక్కరూ దేవాలయాల అభివృద్ధికి ఆర్థిక సాయం అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో 12 డివిజన్ అధ్యక్షులు యాదగిరి, మహిళా అధ్యక్షురాలు విజయ, లక్ష్మణ్ పాల్గొన్నారు.



సునీతారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం



- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డితో కలిసి మౌలాలి డివిజన్ పరిధిలోని స్వాగత్ గ్రాండ్ హెటల్ బ్యాంకెట్ హల్‌లో యునైటెడ్ కాలనీస్ కల్చరల్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్య క్రమానికి హజరయ్యారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడు తూ..కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హమీలన్నీ వరుసగా అమలు చేస్తోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ విషయంలో దూసుకుపోతుందని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో 6 గ్యారెంటీ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నా రని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే, మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జీఎస్‌వీ సతీష్, మంద భాస్కర్, ఎల్లం, ఫారుక్, తది తరులు పాల్గొన్నారు

చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-అల్వాల్

మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని బొల్లారంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్,నాయకులు బొబ్బిలి సురేందర్‌రెడ్డి, పుట్నాల కృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవి కాలంలో చలి వేంద్రం ద్వారా బాటసారులకు దాహార్తి నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. అన్ని దానాలలో కన్నా నీటి దానం మిన్న అని పేర్కొన్నారు. ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నరేందర్ రెడ్డి, విగ్నేశ్వర్ రెడ్డి, నర్సింగ్‌రావు, శ్రీశైలంయాదవ్, సంతోష్ రెడ్డి, కిట్టు ఆనంద్, రమేష్, గోపాల్, ఆంజనేయులు, సాయికుమార్, గణేష్, సంపత్, శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.



బీజేపీలో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో గురువారం బీజేపీలో చేరారు. కౌన్సిలర్లు మల్లికార్జున్, రజిత వెంకటేష్, నాయకులు పిడుగుల నాగరాజు, సురేష్, ఆంజనేయులు, మల్లేష్, మహేష్, యాదగిరి, రమేష్, గణేష్, బాలకృష్ణ, సంతోష్, రాంబాబులకు ఈటల రాజేందర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, నందారెడ్డి, కౌన్సిలర్ అమరం సరస్వతి మోహన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కృష్ణాగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శీనివాస్ పాల్గొన్నారు.

సఫీల్ గూడ పార్కులో వాకర్స్ మద్దతు కోరిన ఎమ్మెల్యే



- సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా : మర్రి రాజశేఖర్ రెడ్డి
- నన్ను గెలిపిస్తే మీకు అందుబాటులో ఉంటా : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడ్డి
- మార్నింగ్ వాక్‌లో..వాకర్స్‌కు హామీ

నవతెలంగాణ- నేరేడ్‌మెట్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్‌రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి సఫీల్ గూడ ట్యాంక్ బండ్ పార్కు వద్ద మార్నింగ్ వాకర్స్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను విని సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న ఒత్తిడి నుంచి బయట పడేందుకు వ్యాయామం దోహద పడుతుందన్నా రు. ఈ పార్కులో ఉన్న పలు సమస్యలతో పాటు గుర్రపు డెక్క తొలగింపు, జిమ్ పరికరాల మరమత్తు, దోమల నివారణకు ఫ్యాగింగ్, పారిశుధ్య నిర్వహణ తదితర సమస్యలను పరిష్కారిస్తాని హామీ ఇచ్చారు. మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తనను ఎంపీగా గెలిపిస్తే స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని వాకార్స్‌కు హామీ ఇచ్చారు. మల్కాజిగిరి సమస్యలను పార్లమెంట్‌లో మాట్లాడుతానని తెలిపారు. అనంతరం లాఫింగ్ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమై, సభ్యులు చెప్పిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డిలు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంటీసీ మాజీ చైర్మెన్ నందికంటి శ్రీధర్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, సీనియర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, రావుల అంజయ్య, రాము యాదవ్, నవీన్ యాదవ్, మల్లేష్ యాదవ్, ఉపేందర్, శ్రీనివాస్‌గౌడ్, ఇబ్రహీం, సాధిక్, ఫరీద్, ఏబీసీ లాఫ్టర్ క్లబ్ కమిటీ అధ్యక్షుడు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

'ఎంఎల్ఆర్ ఐటీ'లో జీఐ మహెూత్సవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ ఐటీ కళాశాలకు చెందిన ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్, జీఐ మహెూత్సవ్ 3 రోజుల భౌగోళిక సూచిక ఉత్పత్తుల ప్రదర్శనను ఈ నెల 26-28 తేదీల్లో నిర్వహించింది. దీనికి మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైస్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం మద్దతు ఇచ్చింది. 3 రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమం, భారతదేశం గొప్ప వైవిధ్యం సారాంశాన్ని సంగ్రహిస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న దేశీయ ఉత్పత్తులు, సాంస్కృతిక వారసత్వం శక్తివంతమైన శ్రేణిని ప్రదర్శించింది. కాలేజీ వ్యవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ..ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. "జీఐ మహెూత్సవ్ మన సాంస్కృతిక వారసత్వ సంపదకు, దానిని సంరక్షించడానికి అంకితమైన వారి అభిరుచికి నిదర్శనమని, జీఐల కింద గుర్తింపు పొందిన స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా "వోకల్ ఫర్ లోకల్" చొరవను ముందుకు తీసుకెళ్లడంలో జీఐ మహెూత్సవ్ కీలక పాత్ర పోషించిందన్నారు. మేము జీఐ ఉత్పత్తి విక్రేతలు తమ ఉత్పత్తులను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించినందుకు సంతోషిస్తున్నామని, భారత దేశ జీఐ సంపదను మరింత ప్రోత్సహించడానికి, రక్షించడానికి మేము ఎదురు చూస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. జానపద నృత్యాలు, సంగీత పఠనాలు, సాంప్రదాయ కళా ప్రదర్శనలతో సహా ఆకర్షణీయమైన సాంస్కృతిక ప్రదర్శనలు మహెూత్సవ్‌కు అదనపు కోణాన్ని జోడించాయి. భారతదేశ సాంస్కృతిక వస్త్రాల పట్ల లోతైన ప్రశంసలను పెంపొందించాయని మర్రి రాజశేఖర్‌రెడ్డి పునరుద్ఘాటించారు. జీఐ మహెూత్సవ్ విజయంపై వ్యాఖ్యానిస్తూ, కాలేజీ చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు జీఐ మహెూత్సవ్‌కు వచ్చిన అపూర్వ స్పందన పట్ల హర్షం వ్యక్తం చేశారు. జీఐ మహెూత్సవ్ భౌగోళిక సూచనల క్రింద గుర్తింపు పొందిన అనేక ఉత్పత్తులను ప్రదర్శించింది. ఇంజనీరింగ్ కమ్యూనిటీలో ఆవిష్కరణ స్ఫూర్తిని పెంపొందిస్తూ సంప్రదాయం, ఆధునికత మధ్య అంతరాన్ని తగ్గించడం. స్వదేశీ హస్తకళల నుంచి పాక ఆనందాల వరకు ఈ కార్యక్రమం సృజనాత్మకత, హస్తకళల కలయికగా పని చేసింది. సంపూర్ణ విద్య, సాంస్కృతిక సుసంపన్నత పట్ల కళాశాల నిబద్ధతను నొక్కి చెప్పింది. జీఐ మహెూత్సవ్ విజయానికి అధ్యాపకులు, ఏఐఎం క్లబ్, సీఐఈ విద్యార్థులు, ఈవెంట్ నిర్వాహకులు, ఐపీఎఫ్‌సీ హెడ్, డాక్టర్ వివేక్ ఆనంద్, ఏఐఎం ఎల్. ప్రొఫెసర్ విజయ్ జగడం, ఈఐఈ హెడ్ డాక్టర్ బలరాం యెలమశెట్టి సహకార ప్రయత్నాలే కారణమని చెప్పవచ్చు. సందర్శకులను ఆకర్షించే ఒక లీనమయ్యే అనుభవాన్ని క్యూరేట్ చేయడానికి అవిశ్రాంతంగా శ్రమించారు. వివేక్ ఆనంద్ ఎంఎస్ ఎంఈ ప్రభుత్వ మంత్రిత్వ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఐపీ ఈవెంట్, జీఐ మహెూత్సవ్‌ను హెూస్ట్ చేయడానికి భారతదేశం అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు, ఆవిష్కరణలు ఈవెంట్‌లో భాగమైన వారందరికీ శాశ్వత ముద్ర వేసింది.



అల్విన్ కాలని డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీ ఫేస్ 2 లో గల, న్యూ జెరూషలేమ్ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు. పాస్టర్ సి.ఎచ్.ఫిలిప్స్‌కి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, యాదగిరి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. త్యాగం, సేవ,శాంతి,సహనం కరుణ, అనే సందేశంతో పాటు ఏసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిని ఇస్తాయని, ఏసు ప్రభువు త్యాగానికి ప్రతీకగా నిలిచిన రోజున జరుపుకునే గుడ్ ఫ్రై డే సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి క్రైస్తవ సోదర సోదరీమణులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా పని చేయాలి



- కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ/బాలానగర్

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు, సైనికుల్లా పని చేయాలని పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ సూచించారు. అల్లాపూర్ డివిజన్ నుంచి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షఫీద్దీన్ ఆధ్వర్యంలో హైదర్ అలీ, ఎండీ ఇలియాజ్, సయ్యద్ సలావుద్దీన్, ఎండీ ఖలీం, మూసాపేట డివిజన్లో తూము శ్రీహరి పటేల్ ఆధ్వర్యంలో కొండల్ రావు, లక్ష్మీపతి, చిన్నారావు, పంచముఖ్ విజయ్, కె సతీష్, రోహిత్, సాయి, శంకర్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జయ, శారద, వారి అనుచరులు 20మంది మహిళలు భారీ ఎత్తున వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు గురువారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఎ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, శేరి సతీష్ రెడ్డి, నయీమ్, వారల స్వామి, కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అనాథలను పెద్ద మనసుతో ఆదరించాలి



- హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విధి వక్రించి అనాథలుగా మారిన వారిని ప్రతి ఒక్కరు పెద్ద మనసుతో ఆదరించి చేయూతనందించాలని హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్, అంజయ్య నగర్‌కు చెందిన వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తిరి మారయ్య తన తల్లి ఎత్తరి లక్ష్మమ్మ వర్ధంతి సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో గాజులరామారం డివిజన్ ద్వారకామయి సేవ సమితి (అనాథ ఆశ్రమం)లోని 43 మంది అనాథ చిన్నారులకు భోజనం, అరటి పళ్ళు, 25 కేజీల బియ్యం బ్యాగు ఇచ్చారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ అనాథలకు ఇటువంటి సహాయ సహకారాలు అందించిన ఎత్తారి మారయ్యను అభినందించారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఎత్తారి మారయ్య మాట్లాడుతూ తమ తల్లి ఎత్తారి లక్ష్మమ్మ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం తోచినంతలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు మల్లేష్, సీనియర్ నాయకులు గండయ్య, సామజిక కార్యకర్త మధుబాబు చికిలే, సంస్థ నిర్వాహకులు రఘునాథ్, సిబ్బంది పాల్గొన్నారు.


జేఎన్‌టీయూ యూనివర్సిటీతో వాద్వానీ సంస్థ అవగాహన ఒప్పందం



నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ

జేఎన్టీయూ యూనివర్సిటీతో ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ఇన్నోవేషన్, స్టాటరప్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గురువారం వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో నేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ నెట్‌వర్క్ , బెంగళూరు, కర్ణాటక, ఇండియాతో అవగాహన ఒప్పందం కుదురింది. ఎంఓయూ సంతకంలో సభ్యులుగా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ కుమార్ రెడ్డి, జెఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వంరావు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్. శ్రీదేవి ఉన్నారు.ఈ సందర్భంగా జెఎన్‌టియుహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టా నరసింహా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆలోచనకు పదును పెట్టి వారి చేత స్టార్టప్ కంపెనీలకు కావాలిసిన శిక్షణ ప్రొఫెసర్స్ ఉచితంగా ఇస్తారన్నారు. ఈ అవగాహన ఒప్పందం, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వ్యవస్థాపక నైపుణ్యాలు, మనస్తత్వాన్ని పెంపొందించడం, విజయవంతమైన ప్రారంభాన్ని నిర్మించడానికి రోడ్ మ్యాప్‌పై ఆచరణాత్మక అవగాహనతో వారిని శక్తివంతం చేశారు. వాద్వానీ సంస్థ జేఎన్టీయూ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థుల ఆలోచనకు తగిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యోగం అవకాశాలు కలిపించడమే కాకుండా, విద్యార్థులకు కొత్తగా ప్రారంభం చేసే కంపెనీలకు వీరు ఆయా స్టారప్‌కి కావాల్సిన ఆర్థికంగా సహాయం ఎలా పొందాలన్న విషయాలు తెలియచేస్తారు. వాధ్వనీ శిక్షణ సంస్థ దేశం మొత్తం మీద పలు రాష్ట్రాల్లో ఉన్న యూనివర్సిటీలో శిక్షణ తరగతులు నిర్వహించిన వారికి మంచి ఉద్యోగ వ్యాపారంలో ఎలా అభివృద్ధికి సూచనలు చేశారు. దేశంలో ఐఐటి ధన్ భాద్, భువనేశ్వర్, అన్న యూనివర్సిటీ, సింబాయిసిస్,ఎన్ఐటీ వరంగల్, పలు యూనివర్సిటీ వాద్వానీ సంస్థ వారి సంస్థ ద్వారా పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడమే కాక ఆయా యూనివర్సిటీలో విద్యార్థులకు ప్రొఫెసర్స్ కి స్టారప్ ప్రారంభం విషయాల మీద అవగాహన, శిక్షణ ఇస్తున్నారు. ఇన్నోవేషన్, స్టార్టప్‌లు, జేఎన్టీయూ హెచ్ ప్రొఫెసర్. ఎస్.వెంకట రమణ, డిప్యూటీ డైరెక్టర్, డీఎఎప్ పిఆర్ఓ డా.ప్రసన్న, నేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ నెట్‌వర్క్, సోనాలి అగ్నిహోత్రి, ఎన్ఈఎన్ ఇండియా ప్రాంతీయ డైరెక్టర్, అమిత్ సింగ్, సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ డబ్ల్యూఈఎన్, సెంట్రల్ అండ్ నార్త్ ఇండియా వారి బృందం తదితరులు పాల్గొన్నారు.

హిందూ,ముస్లింల ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్




- కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్ విందులు దోహదపడతాయని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్ విన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో మాజీ కౌన్సిలర్ అబ్దుల్ ఆరిఫ్ భాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయనతోపాటు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, నర్సారెడ్డి భూపతిరెడ్డిలు హాజరై ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలను విస్మరించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జహంగీర్ భాయ్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అన్న సమారాధనకు విరాళం అందించిన అనిల్ రెడ్డి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

రాబోయే శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో, అన్న సమారాధన కోసం రూ. 45 వేలు ఆల్విన్ కాలని డివిజన్ గౌరవాధ్యక్షులు అనిల్ రెడ్డి అందించారు. కూకట్‌పల్లి ఆల్విన్ కాలని డివిజన్, ఎల్లమ్మ బండలోని దత్తాత్రేయ కాలని సాయిబాబా టెంపుల్‌లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రామనవమి రోజున నిర్వహించ నున్న సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదీష్, సత్య నారాయణ, అరవింద్, ఆదర్శ్, కన్న ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట్ జెడ్‌పీహెచ్‌ఎస్‌కు కుర్చీలు అందించిన ఆర్య వైశ్య సంఘం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

హైద్రాబాద్ ఆర్య వైశ్య యువ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో, మూసాపేట్‌లోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 10 కుర్చీలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంతోష్ కుమార్ నల్లా మాట్లాడుతూ.. ఉత్తమ విద్యార్థులను సమాజానికి అందించడంలో ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర ఉంటుందని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మించబడుతుందన్నారు. అలాంటి జాతి నిర్మాతలకు కూర్చునేందుకు, మా సంస్థ తరపున నాణ్యమైన 10 ఎస్ ట్రైప్ కుర్చీలను అందజేయడం సంతోషంగా ఉందని సంతోష్ కుమార్ తెలిపారు. ఇంకా విద్యార్థులకు అవసరమైన 60 బెంచ్ లను వచ్చే ఏడాది అందించే ప్రయత్నం చేస్తామని సంస్థ అధ్యక్షుడు మెడిశెట్టి నరేష్ గుప్త తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగార్జున, ప్రాజెక్ట్ మేనేజర్ విజయ్ కుమార్ గుప్తా, పాఠశాల ఇన్‌చార్జి కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి



- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ మేరకు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి మహాదేవపురం కాలనీ లోని"బ్లాక్ ఏబ్లాక్ డి" వీధిలో సీసీ రోడ్డు పనులను అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్న పడకుండా రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మీ ప్రాంతంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీశ్వర్ రెడ్డి, దాసారం లక్ష్మణ్, లక్కోజీ, మురళి కృష్ణ, గోవర్ధన్ రెడ్డి, చిన్న చౌదరి, కాలనీవాసులు తదితర పాల్గొన్నారు.

ఎస్టీపీ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి




- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ

ఎస్టీపీ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం బాలాజీ నగర్ డివిజన్ రెయిన్‌బో విస్తా వద్ద నిర్మిస్తున్న ఎస్టీపీ ప్లాంట్ పనులను ఆయన పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ అధికారులతో మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏమైనా స్థలం విషయంలో కానీ ఇతర ఇబ్బందులు ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎస్టీపీ ప్లాంట్ల వల్ల నియోజకవర్గంలోని మురుగు నీరు శుద్ధి చేసి మంచినీరు వదిలే విధంగా ఉపయోగపడతాయన్నారు. ప్రజల ఆరోగ్యంకు మేలు కలగడమే కాకుండా పర్యావరణానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలి



- వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

థాయ్‌లాండ్‌లో మార్చి 10 నుంచి 17వరకు సఫాన్ హిన్ స్టేడియంలో నిర్వహించిన, వరల్డ్ జీత్ కునే దో స్పోర్ట్స్ కౌన్సిల్‌లో, 6వ అంతర్జాతీయ థాయ్ మార్షల్ ఆర్ట్స్ గేమ్స్‌లో పూర్తి కాంటాక్ట్ ఫైట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన, మిస్టర్ రైలా విశాల్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు తన నివాస కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విశాల్ గోల్డ్ మెడల్ సాధించి, హైదరాబాద్ నగరానికి పేరు తెచ్చారని, భవిష్యత్‌లో మరిన్ని మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ఇప్ప రవీందర్, సంతోష్, ప్రవీణ్ ఉన్నారు.

'పోస్టల్ బ్యాలెట్'ను పకడ్బందీగా నిర్వహించాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాన-సిటీబ్యూరో

లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వి సి హాల్ లో నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఫారం 12ని వినియోగించుకోవాలన్నారు. ఇందుకు గాను సీఈఓ కార్యాలయపు వెబ్ సైట్ నందు ఉన్న పోస్టల్ బ్యాలెట్ వివరాలను ఎస్‌బిసి ద్వారా పొందు పరిచి పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ క్రమంలో ప్రతి జిల్లా అధికారి తమ కార్యాలయ సిబ్బందితో సహా తమ వివరాలను పొందు పరిచే బాధ్యత కార్యాలయ అధికారి, నోడల్ అధికారిదేనని కలెక్టర్ స్పష్టం చేసారు. మే 6వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు తీసుకుంటామన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటింగ్ వేసే విధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తామని తెలిపారు. ఓటర్లను గుర్తించడం, వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, పొలిసు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంటినెంటల్ హాస్పిటల్స్ మరో ముందడుగు

- కాంటినెంటల్ హాస్పిటల్స్ ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి
- 'కాంటినెంటల్ హెల్త్ ఫౌండేషన్ అండ్ ప్రాజెక్ట్ ఎంబ్రేస్' ఆధ్వర్యంలో 5 గ్రామాల్లో రూ.50 లక్షల వ్యయంతో 1000 యూనిట్ల వైద్య పరికరాల పంపిణీ..



నవతెలంగాన-సిటీబ్యూరో

అందరికీ అందుబాటులో ఆరోగ్యమే ధ్యేయంగా.. కాంటినెంటల్ హెల్త్ ఫౌండేషన్ అండ్ ప్రాజెక్ట్ ఎంబ్రేస్ చేపట్టిన ఉచిత వైద్య ఆరోగ్యశిబిరం ఈ రోజు నా చేతుల మీదుగా ప్రారంభమవడం చాలా సంతోషంగా ఉందని కాంటినెంటల్ హాస్పిటల్స్ ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ గురు ఎస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డా. గురు ఎస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి తనకు సేవా భావం ఉండేదన్నారు. ఇది కార్యరూపం దాల్చడానికి తనకు 40ఏళ్ల పట్టింది అన్నారు. ఇప్పుడు తాము ఆర్థికంగా సేవ చేసే స్థితిలో ఉన్నాం అని, కాంటినెంటల్ హెల్త్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. సంవత్సరం దాటిన ఇప్పుడు తాము తమ చిన్న కొడుకు రేవా రెడ్డి చొరవతో ఇది కార్యరూపం దాల్చింది అని తెలిపారు. ఇక ముందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలను కుంటున్నాం అన్నారు. ఇప్పటికి ఐదు గ్రామాలలో కొన్ని సేవా కార్యక్రమాలు చేశాం అని, రానున్న రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నాం అని తెలిపారు.

హెల్త్ క్యాంప్ చేయడమే కాకుండా వారి ఆరోగ్య పరిస్థితులపై అప్ డేట్ సేకరిస్తూ ఉంటూ అందరికీ ఆరోగ్యమే ధ్యేయంగా ముందుకు వెళ్లనున్నామని తెలిపారు. ఆపన్నులకు అభయహస్తం అందించాలనే లక్ష్యంతో పని చేస్తోన్న తమ కాంటినెంటల్ ఫౌండేషన్ నుంచి వస్తోన్న.. మరో మంచి సామాజిక సేవా కార్యక్రమమే ఈ ఉచిత వైద్య పరికరాల పంపిణీ అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 21న రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం, మోకిలలో, 23 న సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం, జిన్నారం గ్రామంలో, 25 వ తేదీన సూర్యాపేట జిల్లా రాయనిగూడెంలో, 26 వ తేదీన వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలో, 27 న సంగారెడ్డి జిల్లా సింగూరు మండలం పెద్దారెడ్డి పేటలో నిర్వహించామని తెలిపారు. మేము అనుకున్నదాని కన్నా మంచి స్పందన లభించిందని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరంతరాయంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంటినెంటల్ హాస్పిటల్స్ డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి, హాస్పిటల్స్ డాక్టర్స్, ప్రాజెక్ట్ ఎంబ్రేస్ టీమ్ మెంబర్స్ రేవారెడ్డి, ఫౌండర్ అండ్ సీఈవో మోహన్ సుద్ధబట్ల, సీఓఓ సామ్ ఫిలిప్స్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అభిజిత్ హరికుమార్ పాల్గొన్నారు.

మ్యాక్స్ ఫ్యాషన్ స్టోర్ ప్రారంభం



నవతెలంగాన-సిటీబ్యూరో

ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మ్యాక్స్ ఫ్యాషన్ తమ 70వ స్టోర్‌ను నగరంలోని సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని త్రినిటీ మాల్‌లో ప్రారంభించింది. విశాలమైన విస్తీర్ణం గల ఈ నూతన మ్యాక్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత, ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. ఈ స్టోర్ సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్ పల్లి ఫ్యాషన్ వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా ఉంది. అందుబాటైన ధరలో, తాము చెలించిన ధరకు అత్యాధునిక విలువని కలిగి ఉంది. కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్ల ఫ్యాషన్ యాక్సెసరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక, గొప్ప షాపింగ్ అనుభవం కోసం మ్యాక్స్ స్టోర్‌ను సందర్శించవచ్చు. ప్రత్యేకమైన ప్రారంభోత్సవ ఆఫర్ కింద రూ. 4,999.. ఆ పైన షాపింగ్ చేసిన వారికి ఆకర్షనీయ మైన బహుమతులు అందిస్తుంది. అంతే కాకుండా అతి తక్కువ ధర రూ.199 నుంచి ఫ్యాషన్ దుస్తులును అందిస్తున్నదని మ్యాక్స్ ఫ్యాషన్ హెడ్ ఏపీ అండ్ తెలంగాణ ఆనంద్ రామ్ పెద్దిరాజు తెలిపారు.

సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాజెక్ట్ ఎక్స్‌పో



నవతెలంగాణ-దుండిగల్

దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ స్థాయి ఆవిష్కరణల పోటీ, ప్రాజెక్ట్ ఎక్స్‌పో టెక్నో వేషన్ "-2024"ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డా.పి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ప్రాజెక్ట్ ఎక్స్‌పోను సందర్శించి, తమ ప్రాజెక్ట్‌ల ద్వారా వినూత్న నైపుణ్యాలను ప్రదర్శించినందుకు పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ టెక్నికల్ ఫెస్ట్ వాస్తవ-ప్రపంచ ఇంజినీరింగ్ అప్లికేషన్‌ల ద్వారా ఆచరణాత్మక అంశాలను మెరుగుపరుస్తుందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించేందుకు సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల ఎల్లవేళలా ముందుంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో వివిధ ప్రాజెక్ట్‌లను పరిశ్రమకు చెందిన నిపుణులు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొని నూతన ఎక్స్‌పోలపై విద్యార్థులకు విశ్లేషించారు. ఇంజినీరింగ్ విభాగాలలో నిర్దిష్ట లక్ష్యం డిజైన్, విశ్లేషణ అభివృద్ధిలో వినూత్న ఆలోచనలు ప్రదర్శించడానికి ఒక వేదికను అందించడం ద్వారా వివిధ ఇంజినీరింగ్ విభాగాలలోని పరిణామాలను అర్థం చేసుకోవడానికి వాటిని బహిర్గతం చేయడానికి ఎక్స్‌పో విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో వివిధ కళాశా లకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. టెక్నోవిజన్ ఎక్స్‌పోలో ఉత్తమ ప్రాజెక్టులకు ఆకర్షణీయమైన బహుమతులు అందించడంతోపాటు పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ ఎం.లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్రశేఖర్ యాదవ్, కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బోరబండ పీఎస్ పరిధిలో నగదు పట్టివేత



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

డివిజన్ పరిధిలో వాహనాల తనిఖీలో భాగంగా నగదును పట్టుకొని స్వాధీనం చేసుకున్న ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటు చేసుకుంది. ఈ సందర్భంగా బోరబండ పరిధిలోని లేబర్ అడ్డా వద్ద వాహనాల తనిఖీలను ఎస్సార్‌నగర్ ఏసీ పి.వెంకట రమణ, బోర బండ ఇన్‌స్పెక్టర్, శేఖర్, ఎస్ఐ నాగుల మీరా, సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు నిర్వ హించారు. దీనిలో భాగంగా కోటిపల్లి గ్రామానికి చెందిన వికారాబాద్ జిల్లా గోవర్ధన్‌రెడ్డి తన ఐ20 కార్‌లో రూ.లక్ష 16వేల పదిరూపాయలు తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకు న్నట్టు తెలిపారు. అయితే ఆ నగదుకు ఎటువంటి ఆధారాలు చూపించలేదని, అందువల్ల అ నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

దివ్యాంగులకు ఈ నెల 30న బస్సు పాస్‌ల మేళా

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఉన్న మనోహరాబాద్ మండల కార్యాలయంలో ఈ నెల 30న దివ్యాంగుల బస్సు పాస్‌ల స్పెషల్ క్యాంప్ మేళాను నిర్వహిస్తామని గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు గురువారం పేర్కొన్నారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దివ్యాంగులకు బస్సు పాసులు జారీ చేస్తామని ఆయన తెలిపారు. మనోహరాబాద్, పాలాట, ధర్మరాజపల్లి, కునాయిపల్లి, కూచారం, పోతారం, జీడిపల్లె, దండుపల్లి, లింగారెడ్డి పేట్, చాట్ల గౌరారం, కొండాపూర్, పరికి బండ, రామాయపల్లి, రంగాయిపల్లి, ముప్పిరెడ్డిపల్లి, అగ్రహారం తదితర పరిసర ప్రాంతాల్లో నివసించే దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. దివ్యాంగులు వారితో పాటు ఒక పాస్‌ఫొటో, సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డ్, ఐడీ కార్డు, సర్వీస్ ఛార్జ్ రూ.50 తీసుకురావాల్సి ఉంటుందని వివరించారు.

జి.నారాయణమ్మ కళాశాలలో ఎన్ఎస్ఐసీ శిక్షణ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

డివిజన్ పరిధిలో జీ.ఎన్.ఐ.టీ.ఎస్‌లో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఎస్ఐసీ) ఆధ్వర్యంలో గురువారం ఎంట్రెప్రీనియర్షిప్ ఓరియెంటెడ్ ప్రోగ్రాం" అనే అంశంపై ఒక రోజు శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ఉప నిర్వహణాధికారులు టి.ముత్తుకుమారన్, పి.అబ్దుల్ ఖదీర్, డైనమిక్ మోటివేషనల్ స్పీకర్ జి.వాసు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ స్టార్టప్స్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రుణ సదుపాయలు, స్కీమ్స్ గురించి చాలా క్లుప్తంగా విద్యా ర్థులకు వివరించారు. ప్రస్తుత సమాజంలో మనోవికాసంతో ధైర్యంగా విజయాన్ని సాధించాలని సభ లో ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా .కే.రమేష్ రెడ్డి, డీన్స్ డా.మల్లా రెడ్డి, డా.కళ్యాణి, ఫాకల్టీ కోఆర్డినేటర్స్ డా.హిమబిందు.టి, డా.కె.వి.ధనలక్ష్మి, కె.వి.సౌమ్య డా.పద్మజ, వందన లు విజయవంతంగా నిర్వహించారు.

కలుషిత తాగునీటి సమస్యను పరిష్కరిస్తా : జంపన



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని ఒకటో న్యూ బోయినపల్లి కడకుప్పారాలో గురువారం మాజీ ఉపాధ్య క్షుడు జంపన ప్రతాప్ పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు తమ సమస్యలను వివ రిస్తూ గత పదిహేను రోజులుగా తాగునీటితో పాటు మురుగునీరు సరఫరా అవుతోందని ఆయన తెలు పుగా సమస్యను పరిశీలించి, సమస్యను బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తీసుకుపోయి పరిష్కరించనున్నట్లు జంపన ప్రతాప్ తెలిపారు. నల్లాల ద్వారా సరఫరా అవుతున్న మురుగునీటిని పరి శీలించారు. 25 ఏండ్ల క్రితం వేసిన పైపులైన్ శిథిలావస్థకు చేరిందన, మార్చి నూతన పైపులైన్ వేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీచ్చారు. అదేవిధంగా వాటర్ వర్క్స్ అధికారులకు ఫోన్ చేసి తాత్కలికంగా సమస్య పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ్, చోటు,కుమార్, సిరాజ్, శౌకత్, షబీర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా వైద్యుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్

- నటి అమల



నవతెలంగాణ-బంజారాహిల్స్

మహిళ వైద్యుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసు కురావడం అభినందనీయమని సినిమా యాక్టర్ హీరో నాగార్జున సతీమణి, నటి, జంతు ప్రేమికురాలు అక్కినేని అమల అన్నారు. గురువారం ఫిలిం నగర్‌లో ప్రముఖ కల్పనాలజిస్ట్ డాక్టర్ కీర్తి రూపొందించిన డాక్టరీస్ డాట్ నెట్ వెబ్ సైట్‌ను ఆమె ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య వృత్తితో పాటు ఇంటి బాధ్య తను చూసుకునే మహిళ వైద్యులు ఒకేవేదికపైకి రావడానికి ఎంతకాల దోహదపడుతుందని అన్నారు. వృత్తిపరంగా వ్యక్తిగత ఇష్ట ఇష్టాలను పెంపొందించుకునేందుకు అనుగుణంగా ఈసైట్‌ను రూపొందించినట్లు కల్పనాలజిస్ట్ డాక్టర్ కీర్తి తెలిపారు.

ఇఫ్లూ ఎన్నికల్లో అంబేద్కర్ భావజాలం విద్యార్థుల ఫ్యానల్ గ్రూప్ క్లీన్ స్వీప్



INSAF



నవతెలంగాణ-ఓయు

ది ఇంగ్లీష్ అండ్ పారేన్ లాంగ్వేజస్ యూనివర్సిటీ (ఇఫ్లూ), విద్యార్థి సంఘాల ఎన్నిక బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. బుధవారం సాయంత్రం 6 గంటలకు మొదలైన ఎన్నికల కౌంటింగ్ పక్రియ గురువారం తెల్లవారుజామున 6 గంటలకు విజేతల పేర్లు ఇఫ్లూ ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో అంబేద్కర్ భావజాలంతో " ఇంక్లూసివ్ స్టూడెంట్స్ అలైడ్ ఫ్రేంట్ "తో (ఇన్సఫ్)ముందుకు పోయిన ఈ ఫ్రేంట్ నుండి 6 మంది సభ్యులు లే కాకుండా ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ కూడా 3కి 3గురు వీరే గెలుచుకున్నారు. అధ్య క్షుడు రాథోడ్ రఘువర్ధన్ (తెలంగాణ,ఆదిలాబాద్), ఉపాధ్యక్షుడు నీతా ఫాతిమా (కేరళ), జనరల్ సెకరేటరి రాణా బషీర్ (కేరళ), జాయింట్ సెక్రటరీ శ్వేతా సహా (వెస్ట్ బెంగాల్), కల్చరల్ సేకటరి ఉత్తర కిరణ్ (కేరళ),స్పోర్ట్స్ సెకరేటరి నిశాంత్ కుమార్ (న్యూఢిల్లీ), గెలుపొందారు.

ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ (ఐసీసీ):అయిషీ సహా (వెస్ట్ బెంగాల్),మంచికంటి వర్షిత (ఆంధ్రప్రదేశ్), ప్రీతీ రంజన (బీహార్) గెలుపొందారు.

2024-2025లో ఓయూ బడ్జెట్ 796.45 కోట్లు

- ఓయూ బడ్జెట్ ప్రవేశ పెట్టిన ప్రొ.వి.అప్పారావు
- వేతనాలు, పింఛన్స్ చెల్లింపు సింహ భాగం
- రూ 46.68 కోట్లా లోటు బడ్జెట్ పూడ్చేది ఎలా?
- అమలు నోచుకోని సీపీఎస్ విధానం
- కలగా టైం స్కెల్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ?



నవతెలంగాణ, ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం 2024 - 2025 ఆర్థిక సంవత్సరా నికి చెందిన వార్షిక బడ్జెట్ ను గురువారం ఓయూ పరిపాలనా భవన్ సెనేట్ హాల్లో సమావేశంలో ప్రవేశపెట్టారు. ఓయూ బడ్జెట్ మొత్తం ఆదాయం రూ.718.86 కోట్లు కాగా, గత ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి రూ.3291కోట్లు మిగులుతో కలిపి మొత్తం రూ. 751.77 కోట్ల నిధులు ఉండగా, రూ. 44.68 కోట్ల లోటుబడ్జెట్‌తో కలిసి అంచనా వ్యయం. రూ.796 .86 కోట్లు చూపించారు. ప్రభుత్వం ఇచ్చే బ్లాంక్ గ్రాంట్ రూ.487. 03 కోట్లు మిగిలిన నిధులను వర్సిటీ అంతర్గతంగా సమకూర్చుకోనున్నట్లు చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను వీసీ ప్రొ.డి. రవీందర్ చదివి వినిపించారు. ఈ నివేదికలో గత ఆర్థిక సంవత్సరం చేపట్టిన అభివృద్ధి పనులు తీసుకున్న ప్రత్యేక చర్యలు వివరించారు. వర్సిటీ నిర్వహించనున్న కామన్ ఎంట్రన్స్ టెస్టుల గురించి పేర్కొన్నారు. అనంతరం కామర్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్, మాజీ ప్రిన్సిపాల్, హెడ్,డీన్,ఈసీ సభ్యులు ప్రొ.వి.అప్పారావు 2024-25 బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సభ్యులు ఏకాభిప్రాయంతో బడ్జెట్ ను ఆమోదించారు. ఓయూకు ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం నుంచి రూ.487.03 గ్రాంట్ మంజూరు కాగా గత ఏడాది ఓపెనింగ్ బ్యాలెన్స్ రూ.32.91 కోట్లు యూని వర్సి టీ అధ్యాపకులకు యూజీసీ పేస్కేల్ బకాయిలు చెల్లించేందుకు ప్రత్యేక గ్రాంట్ రూపంలో ప్రభుత్వం నుంచి రూ.55.00 కోట్లు మంజూరైంది. మిగిలిన మొత్తం యూనివర్సిటీ భరించాల్సి ఉంది. ఇందులో రూ.35.63 కోట్లు అంతర్గత ఆదాయాల ద్వారా, పరీక్షల విభాగం, యూనివర్సిటీ ఫారిన్ రిలేషన్ ఆఫీస్, పీజీఆర్ ఆర్సీడీఈ, (ఓయూ దూరవిద్య కేంద్రం), డైరెక్టరేట్ ఆఫ్ పీజీ అడ్మిషన్స్ డైరెక్టరేట్ ఆఫ్ ఆకాడమిక్ ఆడిట్, టీఎస్ పీజీఈటీ కన్వీనర్, తదితర సంస్థల నుంచి నిధుల మళ్లింపు ద్వారా రూ.138.50 కోట్లు కాగా లోన్‌లు, అడ్వాన్స్‌ల వసూళ్ల ద్వారా రూ.2.70 కోట్లు సమకూర్చుకుంటామని పేర్కొన్నారు.

వేతనాలు, పింఛన్‌లకే సింహభాగం..

మొత్తం బడ్జెట్ అధ్యాపకులు, ఉద్యోగుల వేతనాలకు రూ.45128 కోట్లు కాగా, పెన్షన్స్ చెల్లింపుకు రూ.295 . 00కోట్లు కేటాయించారు. దీంతో పాటు అకస్మిక అవసరా లకు రూ. 47.17 కోట్లు, ఉద్యోగుల లోన్లకు రూ.3.0కోట్లు కేటాయించారు. మరి 44.68 కోట్లా లోటు బడ్జెట్ ఎలా పూడ్చుకుంటారో అధికారులు చెప్పలేదు. అంతర్గత నిధులు ద్వారా పూడ్చుకుంటామని వారు అంతర్గతంగా చెప్పుకుంటున్న అవి వచ్చే పలు సంస్థలు కుడా రాను రాను ఆదాయం తగ్గిపోవడం కాస్త కలవర పెడుతుంది.

సమస్యలు పరిష్కరించాలని ఆవేదన

మరొక వైపు గతంలో ఎన్నడు లేనంతగా ఈ సమావేశంలో పలువురు ప్రిన్సిపాల్స్, డైరెక్టర్స్ , ప్రొఫెసర్స్ ఈ సమావేశంలో గతంలో ఎన్నడూ ఈ బడ్జెట్ సమావేశంలో మాట్లాడలేదు కానీ దానికి భిన్నంగా వారు మాట్లాడుతూ తాము ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించాలని ఎరుకోవాక పెట్టడం చర్చమశానియంగా మారింది. మళ్ళీ నేను వీసీ గా వస్తే చూద్దాం అంటు వీసీ చెప్పడం గమనార్హం.

ఆశలు ఆడియాశలే

ఓయూలో బోధన బోధనేతర ఉద్యోగులు ఎదురు చూస్తున్న" సీపీఎస్" అమలు చేయలేదు. టైంస్కెల్ ఉద్యోగు లను రెగ్యులర్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసిన అవి అమలు నోచు కోలే దు. కాంట్రాక్టు ఉద్యోగులకు 1500 ఇంక్రిమెంట్స్ తొలగించడము వా రు తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బోధనేతర ఉద్యోగులకు సంవత్సరానికి ఒకసారి ఇచ్చే రెమ్యునరేషన్‌ను గత 2 సంవత్సరాల నుండి తొలగించడంతో పాటుగా ఛార్జ్అలవెన్స్ బంద్ చేయడం తో కక్కలేక మింగలేని దుస్థితిలో ఉన్నారు. రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీ నారా యణ, డీన్స్, ప్రిన్సిపాల్స్ , డైరెక్టర్స్ , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తవ్వేస్తున్నారు..వదిలేస్తున్నారు..!





- మంచినీటి సమస్యతో విలవిల్లాడుతున్న ప్రజలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

శాఖల సమన్వయ లోపం ప్రజల పాలిట శాపంగా మారుతున్నాయి. బంజారాహిల్స్‌లోని పలు ప్రాంతాలలో విద్యుత్ శాఖ నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రజలకు చుక్క నీరు లేకుండా చేస్తుందని పలువురు స్థాని కులు తెలిపారు. స్వయంగా వాటర్‌వర్క్స్ అధికారులు వేసవిలో తవ్వకాలు జరపొద్దంటూ ఆదేశాలు జారీ చేసిన పట్టిం చుకోకుండా నడి రోడ్డుపై తవ్వకాలు చేపట్టారు. విద్యుత్ శాఖ తవ్వకా లలో బంజారా హిల్స్ వైపు నీటిని సరఫరా చేసే పైప్ లైన్ ధ్వంసం కావడంతో నీటి సరఫరాకూ ఆ యా ప్రాంతాలలో అంతరాయం కలిగి ప్రజలు అల్లాడి పో యే పరిస్థితి ఏర్పడనుందని అధికారులు తెలియజేస్తు న్నారు. ఈ విషయమై స్థానిక కార్పొరేటర్ బుధవారం డివిజన్‌లోని పలు బస్తీలలో పర్యటించి మురుగునీరు రహ దారులపై ప్రవహించడం, దుర్గంధపు వాసనకు ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ లేదని, మంచినీటి సరఫరాలో అంతరాయం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నా మంటూ వాటర్ వర్క్స్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము చెప్పినా వినకుండా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా తవ్వకాలు జరపడంతోనే ఈ విధంగా జరి గిందని చెప్పినా కార్పొరేటర్ మాత్రం మీ కోల్డ్ వారు ప్రజలపై రుద్దొదని చెప్పారు. అయినా వారు సమస్యలను ఎదుర్కొనకుండా పరిష్కరించే బాధ్యత మన అందరిపై ఉందని ఇది వేసవికాలం దయచేసి అర్థం చేసుకుంటారన్నారు. వాటర్ వర్క్స్ అధికారులపై అసహన వ్యక్తం చేశారు. ఖైరతాబాద్ లో ఓవైపు ఎమ్మెల్యే మరోవైపు కార్పొరేటర్ వీరితో పాటు ఎమ్మెల్యేగా పోటీ చేసిన మహిళ నేత ఇదే నియోజకవర్గం మంచి బరిలో దిగేందుకు ప్రయత్నించి చివరి నిమిషంలో మరో నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన మరో నా యకుడి విధానాలతో అధికారులకు ఏం చేయాలో పాలు పోక సందిగ్ధంలో ఉన్నట్లు సమాచారం.

అందంగా కనిపించాలన్న ఆశ ప్రతీ ఒక్కరిది





- నటి అనసూయ, సింగర్ రేవంత్

నవతెలంగాణ-బంజారాహిల్స్

అందంగా కనిపించాలన్న ఆశ ప్రతి ఒక్కరికి ఉంటుందని ప్రముఖ నటి బుల్లితెర ఫెమ్ అనసూయ భరద్వాజ్ సింగర్ రేవంత్‌లు అన్నారు. గురువారం ఫిలింనగర్ లోని అపోలో బస్‌స్టాప్ ఎదురుగా పేరుగాంచిన లగ్జరీ సెలూన్ మేక్‌ఓవర్ స్టూడియో ఫేజ్-3 సెలూన్ వారు ప్రారం భించారు. వారు మాట్లాడుతూ కేవలం హెయిర్ కట్‌లు కాకుండా ఇది వ్యక్తుల సహజ సౌందర్యాన్ని పెంపొందించడానికి నిపు ణుల సమక్షంలో అహర్నిశలు శ్రమించి విలాసవంతమైన సేవలతో, పేజ్-3సెలోన్ తన కస్టమర్‌లను గ్లామరస్‌గా చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. గ్లామర్ రంగంతో పాటు సాధా రణ ప్ర జలు సైతం అందంగా ఉండాలని ఆలో చన శైలిలో ఉన్నారన్నారు. పేజ్-3 లగ్జరీ సెలూన్ అనేది డైనమిక్ ఎంటర్‌ప్రెన్యూర్స్ సి.కె.కుమారవేల్,వీణా కుమారవేల్, ఆలోచన శైలిలో రూపుదిద్దుకొని ప్రస్తుతం సీఈ ఓ అండ్ డైరెక్టర్ షణ్ముగ కుమార్, నేతృ త్వంలో భారతీయలందరికీ సెలూన్ ప్రతి ఒక్కరికీ ఉత్తమమైన లగ్జరీ సేవలను అం దించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఫిల్మ్‌నగర్ బ్రాం చ్ ఫ్రాంచైజీ యజమాని వంశీ,రాఘవేంద్రలు మాట్లాడుతూ 11 సంవత్సరాల క్రితం తెలుగు రాష్ట్రాలలో మొదటి పేజీ-3 సెలూన్‌లలో ఒకటిగా పేరుగాంచిందని, ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన కెరాస్టేస్, స్కేండర్ డెపెలివ్ వంటి లగ్జరీ బ్రాండ్‌లతో అను బంధించబ డినందుకు గర్వంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

కులకర్ణి రంగాచార్యకు మానవతావాది అవార్డు



నవతెలంగాణ-కంటోన్మెంట్

లాల్ దర్వాజా నివాసి కులకర్ణి రంగాచార్యకు ఇండియన్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ హైదరాబాద్ వారు మానవతావాది అవార్డును గురువారం రంగాచార్యకి అందజేశారు. ఈకార్యక్ర మానికి సుప్రీంకోర్టు న్యాయ వాది డాక్టర్ వరప్రసాద్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించి కులకర్ణి రంగాచార్యను తన సామాజిక సేవలకుగాను, విశిష్టమైన సాటిలేని వ్యక్తిత్వానికి "దమ్యాన్‌ఆఫ్ విజనరీ"గా గౌరవించి, సత్కరిం చిందని మన ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచీ రమాదేవి అనూహ్య ప్రశంసలు అందజేశారు. నిరు పేదలకు సేవ చేయడం ద్వారా, భావావేశంతో, అభిరుచితో సహాయం చేయాలనే కోరికతో స్పష్టమైన ఊహాశక్తిని కలపడం ద్వారా అతను భవిష్యత్తు గురించి బలమైన దృక్పథంతో అసాధ్యమైన వాటిని సుసాధ్యం చేస్తున్నారన్నారు. భవిష్యత్ తరాలకు ఎనలేని స్ఫూర్తి , రమాదేవి వారు వెల్లడించారు.

50కేజీల గంజాయి పట్టివేత

పరారైన నిందితులు



నవతెలంగాణ-బేగంపేట్

పోలీసులు లాడ్జిలో చేపట్టిన తనిఖీల్లో భాగంగా ఒకచోట గంజాయిని స్వాధీనం చేసుకోగా నిందితులు పోలీసులను తప్పించుకున్నా సంఘటన గోపాలపురం పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు పోలీసులు లాడ్జిల తనిఖీలను శ్రీకారం చుట్టారు. ఇందులో భాగం గా బుధ వారం రాత్రి సికిం ద్రాబాద్‌లో గోకుల్ లాడ్జిలో ఎస్సై వేణుగోపాల్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపపట్టారు. లాడ్జిలోని 507 వ నెంబరు గది ఉన్న ఇద్దరు వ్యక్తులు అనుమానస్ప ందంగా తనిఖీ చేయగా గదిలోకి వెళ్లి అక్క డున్న 4బ్యాగులను తనిఖీలు చేసిన పోలీసులు అందులో 50 కేజీల గంజాయి ఉన్నట్లుగా గుర్తించారు. పక్కనే నిల్చుని ఉన్న నిందితులను పో లీసులు విచారించే ప్రయత్నంలో ఉండగా పోలీసులను పక్కకు నేట్టేసి పరారైనట్లు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ ఫలితం దక్కలేదు. లాడ్జిలో రిజిస్టర్లో నిందితులు అమను కు మార్(26), అర్జునుకు మార్(25)లుగా పేర్లు నమోదు చేశారని, గుర్తింపు కార్డును యజమానికి పంపిస్తామని అక్కడున్న బాయు కు తెలియజేయడంతో అతడు కూడా గుర్తింపు కార్డును తీసుకోలేదని తెలిసింది.

ఘనంగా ముగిసిన జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్

- విజేతలకు బహుమతులు ప్రదానం
- అనుభవాలు పంచుకొని సూచనలు
- సలహాలు చేసిన సినీ ప్రముఖులు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల జర్నలిజం విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ " జషన్‌ఎసైన్మా "సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ఆట పాటలు, కేరింతల నడుమ గురువారం ఘనంగా ఠాగూర్ ఆడి టోరియంలో ముగిసింది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన షార్ట్ ఫిల్మ్స్ లో ఉత్తమమైన వాటికి నిర్వాహకులు బహుమతులు అందించారు. సినీ ప్రముఖుల చేత జరిపిన వర్క్ షాప్, ప్యానెల్ డిస్కషన్ ద్వారా సినీ ఔత్సహికులకు ఫిల్మ్ మేకింగ్‌పై అవగాహన కల్పించారు. సౌండ్ డిజైన్ అండ్ సింక్ సౌండ్ పై జరిగిన వర్క్ షాప్ లో ఇండీ ఫిల్మ్ మేకర్స్, శీష్ మహల్ ఫేమ్ రోహిత్-శశి, సౌండ్ డిజైనర్ స్వప్నిక్ రావ్ పాల్గొని నూతన దర్శకులతో తమ అనుభవాలను పంచుకున్నారు. విజువల్స్‌తో సమానంగా సౌండ్‌కి ప్రాముఖ్యత ఇవ్వాలని శశి సూచించారు. సింక్ సౌండ్ టెక్నిక్‌తో సినిమా చేస్తున్నప్పుడు సౌండ్‌ని నేరుగా కెమెరాలో కాకుండా సౌండ్ రికార్డర్స్‌లో నిక్షిప్తం చేయాలని అన్నారు. నూతన దర్శకులు కాస్ట్యూమ్స్ వంటి వాటికన్నా సౌండ్ మీద ఖర్చు పెట్టాలని రోహిత్ సూచించారు. ఆరంభంలో కనీసం ఒకటి రెండు సినిమాలకు సౌండ్ టెక్నీషియన్స్ తో పని చేస్తే ఎంతో నేర్చుకోవచ్చని, ఎన్నో నూతన ఐడియాలు వస్తాయని సూచించారు. సింక్ సౌండ్‌తో సినిమా చెయ్యడానికి మంచి నటులు ఎంతో ముఖ్యమని, మన దగ్గర నాటకాల సంస్కృతి లేనందువల్ల మంచి నటుల కొరత ఉందని శశి అభిప్రాయపడ్డారు. ఇక డాల్బాయ్‌ఫ్లూరలెస్ వంటి యాప్ లతో సౌం డ్‌ని నాణ్యంగా రూపుదిద్దవచ్చని స్వప్నిక్ అన్నారు. అనంతరం సరి హద్దులను అధిగమించడం - సినిమాల్లో మహిళల పాత్ర అనే అంశంపై జరిగిన ప్యానెల్ డిస్కషన్ లో సౌండ్ ఇం జనీర్ డా.సాజిదాఖాన్, క్యాస్టింగ్ డైరెక్టర్ పుష్ప భాస్కర్, సినిమాటోగ్రాఫర్ ఉమ పెమ్మసాని పాల్గొ న్నారు. ఒక మహిళగా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టడం, అవకాశాలు అందుకొని రాణించడం అంత సులువు కాదని పుష్ప అన్నారు. ముందుగానే ఏదైనా ఆదాయ వనరు పెట్టుకోవాలని సూచించారు. మహి ళలతో పని చేసేందుకు మగవారింకా పూర్తి సంసిద్ధంగా లేరన్నారు. ఇండస్ట్రీలోకి అడుగు పెట్టేందుకు ఇదే సరైన సమయమని, నిర్మాతలు ఇప్పుడు స్త్రీ పురుష బేధం లేకుండా ప్రతిభ ఆధారంగా అవకాశాలు ఇస్తున్నారని ఉమ చెప్పారు. పనిని ఒక ప్రొఫెషనల్‌గానే చేయాలని, తాను ఒక మహిళ అని మనసు లోంచి తీసే యాలని సాజిదా సూచించారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ భాష, సాంస్కృతిక విభాగం నుంచి పలువురి కళాకారుల పేరిణి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం వివిధ కళా శాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఆటపాటలు, కవితలతో ప్రేక్షకులని అలరింప చేశారు. అనంతరం టీజర్ కట్, న్యాచురల్ షార్ట్ ఫిల్మ్ కల్చర్ ఓపెన్ మైక్ లాంటి పోటీలో గెలుపొందిన విజేతలకు బ హుమతులకు విభాగం హెడ్‌ప్రొ.టి.సతీష్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అంద జేశారు. డా.రామస్వామి, విద్యార్థులు శ్యాముల్ రాజ్, గౌరవ్, హేమంత్, రాకేష్, దివ్య, ధరణి, శ్రీజ, సౌమ్య, పవన్ శ్రీనివాస్, వినోద్ పాల్గొన్నారు.

గండిపేట సమీపంలో భారీ అగ్ని ప్రమాదం

- 25 కార్లు దగ్ధం

నవతెలంగాణ-సిటీబ్యూరో

రంగారెడ్డి జిల్లా గండిపేట సమీపంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపూర్‌లోని ఓ కార్ల గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో గోదాంలో ఉన్న కార్లు మంటల్లో కాలిపోయాయి. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గోదాంలో 25 కార్లు ఉండగా అవన్నీ పూర్తిగా దగ్ధమైనట్టు తెలిసింది. మంటల కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. దాంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదానికి గల కారణం షార్ట్ సర్క్యూట్ అని స్థానికులు చెబుతున్నారు.

బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన నీతా అంబానీ




నవతెలంగాణ-సిటీబ్యూరో

బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి, రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ భార్య నీతా అంబానీ సందర్శించారు. హైదరాబాద్ వచ్చినపుడు తప్పనిసరిగా ఆమె బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి వెళ్తారు. ఐపీఎల్‌లో భాగంగా బుధవారం రాత్రి ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్- ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ చూసేందుకు వచ్చిన నీతా అంబానీ.. అందులో భాగంగానే బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఆమె ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీతా అంబానీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రలోభాల కట్టడికి.. 'సి-విజిల్'తో చెక్!



- గత అసెంబ్లీ ఎన్నికల్లో యాప్ పనితీరు భేష్
- పార్లమెంట్ ఎన్నికల కోడ్‌తో అందుబాటులోకి తెచ్చిన ఈసీ
- ఈ యాప్‌తో ఫోటో, ఆడియో, వీడియో ఆధారంగా ఫిర్యాదు
- 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి.. 100 నిమిషాల్లో చర్యలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తుంటారు. వారికి తాయిలాలు పంచి ప్రలోభాలకు గురిచేయడంతో పాటు భయభ్రాంతులకు లేదా బలవంతంగా ప్రభావితం చేసే అవకాశముంది. సదరు అభ్యర్థుల చట్టవ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకోవడంతో పాటు ఓటర్లు ఫిర్యాదు చేసేందుకుగాను ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్‌తో ఎన్నికల ప్రవర్తన నియమావళికి వ్యతిరేకమైన ఓటర్లకు డబ్బు పంపకాలు, ఇతరత్రా వంటి వాటిపై ఫిర్యాదు చేయవచ్చు. ఫోటోలు, ఆడియో, వీడియోల ఆధారంగా వాటిపై ఫిర్యాదు చేసేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ యాప్ మంచి ఫలితాలు ఇచ్చిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

15 నిమిషాల్లో ఘటనా స్థలానికి..

త్వరలో లోక్‌సభకు జరగనున్న ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు, మద్యం, డబ్బు పంపిణీపై నిఘా పెట్టేందుకుగాను ఎన్నికల కమిషన్ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనుంది. రాష్ట్రంలో 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఈసీ మొదటిసారి ఈ యాప్‌ను ఉపయోగించింది. అప్పట్లో ఈ యాప్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ సీ-విజిల్ యాప్‌ను వినియోగించగా. 7 వేలకు పైగా ఫిర్యాదులు అందగా.. ఇందులో దాదాపు 90శాతం ఫిర్యాదులకు నిర్దిత 100 నిమిషాల్లోనే చర్యలు తీసుకున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. ఇదిలావుంటే ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న వారెవరైనా ప్లే స్టోర్ నుంచి సీ-విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ఫోన్ నంబర్ నమోదు చేస్తే ఓటీపీ వస్తుంది. మీ పేరు, జిల్లా, పిన్‌కోడ్ వంటి వివరాలు ఎంటర్ చేయమంటుంది. అనంతరం ఫొటో, ఆడియో, వీడియో మూడు రకాల ఆప్షన్లు కనిపిస్తాయి. లైవ్ లోకేషన్ ఆన్ చేసి అక్కడి పరిస్థితుల ఆధారంగా ఆప్షన్ ఎంపిక చేసుకుని ప్రొసీడ్ కొడితే నేరుగా సంబంధిత అధికారులకు విషయం చేరిపోతుంది. ఇంగ్లిష్‌లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించవచ్చు. అప్‌లోడ్ చేసిన 5 నిమిషాల్లో సమాచారాన్ని ఫీల్డ్ యూనిట్‌కు పంపిస్తారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిస్టిక్ సర్వైలెన్స్, రిజర్వ్ బృందాల సభ్యులు 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుంటారు. 30 నిమిషాల్లో వివరాలు సేకరించి రిటర్నింగ్ అధికారికి నివేదిస్తారు. 50 నిమిషాల్లో బాధ్యులపై చర్యలకు ఉపక్రమిస్తారు. ఇలా ఫిర్యాదు చేసిన 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటారు. సీ-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచుతారు. కాగా, సీ-విజిల్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వారి పేర్లు, ఫోన్ నెంబర్లను ఈసీ రహస్యంగా ఉంచుతుంది. అంతేగాక బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారనే అంశాన్ని కూడా ఫిర్యాదుదారులకు చేరవేస్తారు. కాబట్టి ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కండ్ల ముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి. సి-విజిల్ యాప్‌ను ఎక్కువ మంది డౌన్‌లోడ్ చేసుకునేలా, ప్రలోభాలపై ఫిర్యాదు చేసేలా విస్తృత అవగాహన కల్పిస్తున్నామని అధికారులు వివరిస్తున్నారు. కాగా, ఈ యాప్ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల భౌగోళిక సరిహద్దుల్లో మాత్రమే ఇది పని చేస్తుంది. ముందుగా తీసిన చిత్రాలు, వీడియోలను అనుమతించదు. నేరుగా యాప్ ద్వారా తీసిన వాటినే అప్‌లోడ్ చేయడానికి వీలవుతుంది. ఒక వ్యక్తి ఎన్ని ఫిర్యాదు లైనా చేయవచ్చు.

స్వీప్ ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబశివ రావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికలలో యువత వంద శాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబశివ రావు అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో నిర్వహించిన కోర్ కమిటీ సమావేశంలో సాంబశివ రావు మాట్లాడారు. జిల్లాలోని 5 నియోజకవర్గాలలో స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. జిల్లాలో స్వీప్ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఓటు హక్కు పై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలన్నారు. యువత వంద శాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతీ విద్యార్థి ఓటరుగా నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రానికి వెళ్లి తప్పనిసరిగా ఓటు వేసేలా క్యాంపస్ అంబాసిడర్లు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేసేలా ప్రభుత్వం, ప్రయివేటు కాలేజీలకు క్యాంపస్ అంబాసిడర్లను నియమించాలన్నారు. డబ్బు, మద్యం, బహుమతుల ఎన్నికల వేళ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా అభ్యర్థులను ఎన్నుకుం టే తిరిగి వారి నుండి మనం మంచిని ఆశించ వచ్చన్న విషయాన్ని యువ ఓటర్లకు తెలియజేయడం కనీస భాద్యత అన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే వంద నిమిషాలలో పరిష్కరిస్తామని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా కూడా ఓటు హక్కుపై అవగాహన కల్పించే విధంగా ప్రసారాలు చేయవచ్చన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని స్వచ్ఛత, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు పొందేలా చూడాలన్నారు. హై స్కూల్, కళాశాలల్లో సంకల్ప పత్రాలు పంపిణీ చేయాలని, ఆ పత్రాలపై తల్లిదండ్రుల సంతకాలు సేకరించాలని తెలిపారు. మెస్సేజ్‌ల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అర్హత గల ప్రతీ ఒక్కరు ఓటు హక్కు పొందేలా, ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరు ఓటు వేసేలా చైతన్యం కల్పించాలన్నారు. ప్రతీ నియోజకవర్గ పరిధిలో స్వీప్ ప్రోగ్రాం కోసం బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం ఎక్కువగా ఉంటుందని, పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతీ కూడలి వద్ద ఓటు హక్కు గురించి ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు దేశంలోని ప్రతి ఒక్కరికీ సమానమని, అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. డి డబ్ల్యూ ఓ కృష్ణ రెడ్డి, కోర్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు



- రవాణాశాఖ కమిషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్
- రవాణాశాఖలో ఘనంగా దావత్-ఎ-ఇఫ్తార్
- హైదరాబాద్ జేటీసీ రమేష్ అధ్వర్యంలో ఏర్పాటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇఫ్తార్ విందులు దశాబ్దాలుగా మతాసామర స్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని, ఇరుమతాల మధ్య సోదర భావాన్ని ఈ కార్యక్రమాలు మరింతగా పెంపొందిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ అన్నారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకోని ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాల యంలో హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయ న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ముస్లింలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి రోజాను విరమింపచేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌పోర్టు కమిషనర్, జేటీసీలు ముస్లింలకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రవాణాశాఖ కమిషనర్ మాట్లాడుతూ హిందు, ముస్లిం, క్రైస్తవులు సోదరభావంతో ఆత్మీయ ఇఫ్తార్ విందులో పాల్గొనడం మతసామ రస్యానికి ప్రతీకగా నిలుస్తుం దన్నారు. భిన్న మతాలకు, విభిన్న సంస్కృతులకు నిలయం మన తెలంగాణ అని అన్నారు. జేటీసీ రమేష్ మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడుతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తారని, ప్రతియేటా ఆర్టీఏ కార్యాలయంలో అన్ని పండుగులతో పాటు రంజాన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి పనిచేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా కమిషనర్, జేటీసీలు, ఆర్టీవోలు కలిసి అనాథ పిల్లలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, ఖురాన్‌లు పంచిపెట్టారు. ఈ ఇఫ్తార్ విందును ఖైరతాబాద్ ఆర్టీవో పురుషోత్తం రెడ్డి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రాన్స్‌పోర్టు అడ్మిన్ జేటీసీ ప్రవీణ్ రావు, ఆర్టీవోలు రవీందర్ కుమార్, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సదానందం, కిష్టయ్య, ఎస్ఎస్ఎల్ సెక్రటరీ హైదరాబాద్ డోనాల్డ్ బాసిల్, సీనియర్ ఎంవీఐ సురేష్ రెడ్డి, ఏవోలు శ్రీనివాస్ రావు, పద్మావతి, సీనియర్ అసిస్టెంట్‌లు ఖాన్, మహ్మద్ పర్వేజ్, కార్తీక్, ఇక్బాల్, ఇమ్రాన్, ఇలియాజ్, అన్సార్, బేగ్ పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఈటల



నవతెలంగాణ -నాగోల్.

నాగోలు డివిజన్‌లోని శుభం కన్వెన్షన్ హాల్లో గురువారం రాత్రి నిర్వహించిన బీజేపీ ఎల్బీనగర్ అసెంబ్లీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిగిపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం అధికారుల్లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లి ప్రధాని మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న దేశ అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్య పరుస్తూ బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం శాయశక్తుల కృషి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రతీ పథకాలను బూత్ స్థాయిలో గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించి ఓట్లను సాధించాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బీజేపీ కార్పొరేటర్లు , పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈటల రాజేందర్ , రామచంద్ర రావు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్ , వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రడ్డి, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి లతో పాటు పలువురు కార్పొరేటర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

వార్షిక బ్రహ్మోత్సవాల్లో దేప భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం 50వ వార్షిక బ్రహ్మోత్సవంలో ముఖ్య అతిథులుగా మహాసంస్థాన పీఠాధిపతులు జగద్గురు పుష్పగిరి శంకరాచార్య, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, మహిందర్, శేఖర్, దుర్గప్రసాద్, శివ, శ్రీధర్, బాలరాజు, సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - సంతోష్‌నగర్

చంచల్‌గూడలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గోషా మహల్ ట్రాఫిక్ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంతోష్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరసింహా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై తప్పకుండా అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాలకు రాకపోకలు సాగించే క్రమంలో జీబ్రా క్రాసింగ్‌పై జాగ్రత్తగా వెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని కోరారు.

ఓటు వేయడం బాధ్యతగా భావించాలి



ఓటు వజ్రాయుధం లాంటిది

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో టీఎల్ఎఫ్, ఎస్.ఎల్.ఎఫ్ లీడర్స్, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగుల అసోసియేషన్ ప్రతినిధులు, థర్డ్ జెండర్, ట్రాన్స్ జెండర్స్ ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు వేయడం బాధ్యతగా భావించాలన్నారు. ఇప్పటికే ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 18 ఏండ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. ఓటరుగా నమోదు కాని వారు ఏప్రిల్, 15 వరకు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నదీ, లేనిదీ చూసుకోవాలని సూచించారు. ఆయా సంఘాల ప్రతినిధులు ఓటింగ్ శాతం పెంచడంపై కృషి చేయాలని రోనాల్డ్ రోస్ కోరారు. కళాశాల విద్యార్థులకు వారి ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటు హక్కు ప్రాధాన్యత, ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. రెసిడెన్షియల్ అసోసియేషన్ వారితో సమావేశాలు నిర్వహించి ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, విద్యార్థుల ద్వారా వారి కుటుంబంలో ఓటు వేయడంపై అవగాహన కల్పించాలని కోరారు. 85 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులు, పీడబ్ల్యుడి ఓటర్లు ఫారం -12డి కింద దరఖాస్తు చేసుకుంటే ఇంటి నుండి ఓటు వేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ యు.సి.డి చంద్రకాంత్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి అరుణ కుమారి, జాయింట్ కమిషనర్ పి.డబ్ల్యు.డి నోడల్ అధికారి వెంకట్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సౌజన్య, ఎన్నికల వ్యయ పరిశీలకులు శరత్ చంద్ర, అసిస్టెంట్ స్వీప్ నోడల్ అధికారులు, ఎస్.ఎల్.ఎఫ్.లీడర్స్, టీఎల్ఎఫ్ లీడర్స్, ఎస్.హెచ్.జీ ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, దివ్యాంగుల అసోసియేషన్, ట్రాన్స్ జెండర్, థర్డ్ జెండర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్లకు పెరిగిన డిమాండ్



- అదనపు ఫిల్లింగ్ స్టేషన్లు, ట్యాంకర్ల ఏర్పాటు
- రాత్రుల్లో నీటి సరఫరాకు ప్రత్యేక షిఫ్ట్
- ట్యాంకర్ల ద్వారా 24 గంటలూ నీటి సరఫరా
- కొత్తగా 250 ట్యాంకర్లు, డ్రైవర్ల కేటాయింపు
- పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఏప్రిల్ మొదటి వారం నుంచి 24 గంటల పాటు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దాన కిశోర్ తెలిపారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో వేసవి కార్యాచరణ, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాపై ఆయన జలమండలి ఉన్నతాధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాదితో పోలిస్తే, ఈ సారి ట్యాంకర్లకు డిమాండ్ 50 శాతం పెరిగిందన్నారు. వినియోగదారుల నుంచి వచ్చే డిమాండ్‌ను తట్టుకునేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రోజుకి 9 వేల ట్రిప్పుల నీరు సరఫరా చేసేలా యాక్షన్ ప్లాన్ రూపొందించినట్టు వివరించారు.

వాణిజ్య అవసరాలకు నీరు సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా నైట్ షిఫ్ట్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ ఫిల్లింగ్ స్టేషన్ నుంచి వాణిజ్య వినియోగదారుల కోసం 300 అదనపు ట్రిప్పులు సరఫరా చేస్తామన్నారు. దీని కోసం 250 కొత్త ట్యాంకర్లు ఏర్పాటు చేసుకుంటున్నట్టు తెలిపారు. జీహెచ్ఎంసీ, ఇతర మార్గాల ద్వారా 250 మంది డ్రైవర్లను కూడా సమకూర్చుకుంటామని పేర్కొన్నారు.



కొత్తగా 20 ఫిల్లింగ్ స్టేషన్స్

ఏప్రిల్ మొదటి వారం నాటికి అదనంగా ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో 6, ఓఆర్ఆర్ పరిధిలో కూడా భవిష్యత్తు అవసరాల కోసం 7 డివిజన్లలో డివిజన్‌కు ఒకటి చొప్పున 14, మొత్తం 20 కొత్త ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. డిమాండ్‌ను తట్టుకునేందుకు వీలుగా అవసరమైతే మరిన్ని ట్యాంకర్ల కొనుగోలు చేస్తామన్నారు. దాంతో వినియోగదారులకు మరిన్ని సేవలు అందించేందుకు వీలవుతుందన్నారు.

ట్యాంకర్ బుక్ చేసిన 24 గంటల్లో నీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఆలస్యమైతే 'ఎస్ఎంఎస్' ద్వారా సమచారం అందించాలని సూచించారు. ఈ సమీక్షలో ఎండీ సుదర్శన్ రెడ్డి, ఈడీ డా.ఎం.సత్యనారాయణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్. ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

'ఇబ్బందులు కలిగించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ - చైతన్యపురి

రోడ్లపై పండ్ల వ్యాపారాలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని చైతన్యపురి కార్పొరేటర్ రంగా నరసింహా గుప్తా అన్నారు. ప్రభాత్ నగర్, సాయినగర్ కాలనీ వాసులను వెంట పెట్టుకొని ఫ్రూట్ మార్కెట్ నుండి చైతన్యపురి కాలనీ బస్ రోడ్ వరకు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్ రోడ్, జాతీయ రహదారిపైన హోల్‌సేల్ పండ్ల వ్యాపారస్తులు పెద్దపెద్ద డీసీఎం వాహనాలు ట్రాలీ ఆటోలు జిగ్జాగ్‌గా ఇరువైపులా రోడ్డు పెడుతున్నారని, దీంతో రోడ్లపై నడిచే కాలనీవాసులు తదితరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మెట్రో కారిడార్ను మొత్తం దురాక్రమణ చేసి ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సంబంధించిన అధికారులు స్పందించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట కాలనీ వాసులు సుభాష్ చంద్ర బోస్, రాజగోపాలన్, బాలిరెడ్డి, నర్సింహా రావు, సురేందర్ రెడ్డి, రమణారెడ్డి, రుద్రారపు శంకర్, వెంకట్ రమణ, వినోద్ యాదవ్, మహేష్ యాదవ్, కృష ప్రకాష్, అర్జున్ సింగ్, రామ్మోహన్ పాల్గొన్నారు.



రాజగోపుర ప్రతిష్ట మహోత్సవంలో ఉప్పల

నవతెలంగాణ - నాగోల్

హైదరాబాద్ ఉప్పల్ పరిధిలోని రామంతాపూర్ వెంకట్ రెడ్డి నగర్‌లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం రామంతాపూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ రాజ గోపుర (గాలిగోపురం) ప్రతిష్ట మహోత్సవంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గంజి రాజమౌళిగుప్త, సంబు పాండు, బోనగిరి శ్రీనివాస్, శ్రవణ్, రమేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

'దావత్-ఎ-రంజాన్' అతిపెద్ద రంజాన్ ఎక్స్‌పో



ప్రారంభించిన బాలీవుడ్ నటి రవీనా టాండన్

ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 10 వరకు నిర్వహణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రంజాన్ పర్వదినం నేపథ్యంలో "దావత్-ఎ-రంజాన్" పేరుతో 14రోజుల పాటు ఎక్స్‌పోను ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సానియా మీర్జా సోదరి ఆనం మీర్జా ఆధ్వర్యంలో మెహిదీపట్నంలోని కింగ్ ప్యాలెస్ లో నిర్వహిస్తున్నారు. ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు ఈ ప్రదర్శన జరుగుతుంది. ఈ ప్రదర్శనను ప్రముఖ బాలీవుడ్ నటి రవీనా టాండన్ ప్రారంభించారు. ఈ నైట్ బజార్ ప్రదర్శనలో పిల్లలు మహిళలతో పాటు అన్ని వయస్సుల వారు ఇష్టపడే ఫ్యాషన్ దుస్తులతో పాటు రంజాన్ పండగకు అవసరమయ్యే అన్ని రకాల వస్తువుల స్టాల్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అనమ్ మీర్జా, ఆమె భర్త క్రికెటర్/లాయర్ అయిన అసదుద్దీన్ మొహద్(భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్ మొహద్ కుమారుడు)తో కలిసి మూడోసారి ఈ వేడుకను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని అతిపెద్ద ఎక్స్‌పో దావత్-ఎ-రంజాన్ ఈవెంట్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని రవీనా టాండన్ అన్నారు. హైదరాబాద్ అంటే చాలా ఇష్టం అని, చాలా రోజుల తర్వాత వచ్చినట్టు తెలిపారు. హైదరాబాద్ బిర్యానీ, హలీమ్ రుచులను ఎంతగానో ప్రేమిస్తానని అన్నారు. ఈ ప్రదర్శనలో భాగంగా అనేక రకాల స్టాల్స్, ఫుడ్ ఐటమ్స్, సరదాతో కూడిన అతిపెద్ద ప్రదర్శనగా ఇది నిలుస్తుందని ఆనం మిర్జా అన్నారు. రంజాన్ మాసంలో అందరికీ ఇష్టమైన ఈ 14 రోజుల ప్రదర్శనను నగర వాసులకు అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ నగరంలో నడిబొడ్డున ఉన్న ఓల్డ్ సిటీలో ఈ ప్రదర్శనను తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దావత్-ఇ-రంజాన్ వేదిక భాగస్వామి అయిన అబండెన్స్ రీజినల్ హెడ్ మిస్టర్ జాకీ జియావుద్దీన్ అలీ మాట్లాడుతూ.. ఈ రకమైన ఈవెంట్‌తో అనుబంధం కలిగి ఉన్నందుకు చాలా గొప్పగా ఉందన్నారు. ప్రదర్శనలో గాజుల మెరుపులు, హలీమ్ సువాసన, ఇరానీ చాయ్ రుచి, మెహందీ మెరుపును ప్రతిధ్వనిస్తుందన్నారు.

కంపోస్టింగ్ ప్లాంట్‌ను సందర్శించిన జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మ్యాపిల్ టౌన్ విల్లాస్‌లో గల ఎండిన ఆకులను అధిక పోషకాలు గల మట్టి కండిషనర్(ఆర్గానిక్ ఎరువు)గా మార్చే యాక్సిలరేటెడ్ ఎనరోబిక్ కంపోస్టింగ్ ప్లాంటును గురువారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ సందర్శించారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, హైదరాబాద్ వారు ఈ టెక్నాలజీని అభివృద్ధి చేశారు. ఈ టెక్నాలజీ ద్వారా మ్యాపుల్ టౌన్ నివాసులు నెలకి సుమారు 10 టన్నుల సాయిల్ కండిషనర్‌ను తయారు చేస్తున్నారు. కమిషనర్ దీనితోపాటు మురుగునీటి శుద్ధి ప్లాంట్‌ను సందర్శించి అక్కడ గేటెడ్ కమ్యూనిటీ నుండి వచ్చే మురుగు నీటిని శుద్ధి చేసి పునర్వినియోగానికి చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు, డాక్టర్ సునంద రాణి, జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్, సీ.ఎస్.ఐ.ఆర్- ఐ.ఐ.సీ.టీ బృందం డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ గంగాగ్ని రావు, డాక్టర్ శైలజ, డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ వెంకట మోహన్, డాక్టర్ సమీనా బేగం, ఆనందకుమార్, డాక్టర్ విజయలక్ష్మి, నవీన్ కుమార్, ప్రసాద్, మ్యాపిల్ టౌన్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ జెడ్ ఆర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







తనిఖీల్లో నగదు పట్టివేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా హైదరాబాద్ జిల్లాలో ప్రత్యేక తనిఖీలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. గురువారం సైతం వివిధ ప్రాంతాలల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల తనిఖీలు చేయగా రూ.23 లక్షల 92 వేల 610 నగదుతో పాటు రూ.14లక్షల 66వేల, 994 రూపాయల విలువ గల ఇతర వస్తువులను సీజ్ చేశారు. ఈ నెల 27 ఉదయం 6 గంటల నుండి 28వ తేదీ ఉదయం 6 గంటల వరకు గడిచిన 24 గంటల వ్యవధిలో ఫ్లయింగ్ స్క్వాడ్స్ రూ.1,01,610 స్వాధీనం చేసుకోగా, పోలీసులు రూ.19,61,000, యస్‌యస్‌టీ బృందాల ద్వారా రూ.3,30,000 నగదును సీజ్ చేశారు. పోలీస్, ఇతర తనిఖీ బృందాల ద్వారా మొత్తం రూ.14,66,994 విలువ గల ఇతర వస్తువులు పట్టుకొని సీజ్ చేశారు. నగదు, ఇతర వస్తువులపై 10 ఫిర్యాదులు రావడంతో వాటిని పరిశీలించిన అధికారులు పరిష్కరించారు. 5 ఎఫ్.ఐ.ఆర్.లు నమోదు చేశారు. నోటిఫికేషన్ జారీ చేసినప్పటి గురువారం వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా రూ.1,68,300, పోలీస్ శాఖ ద్వారా రూ. 1,68,65,300, యస్.యస్.టీ ద్వారా రూ.4,80,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ. 2,80,9800 నగదు సీజ్ చేయగా, రూ.51,72,283.5 విలువ గల ఇతర వస్తువులను సీజ్ చేశారు. ఇప్పటి వరకు 109 కేసులు నమోదు చేసిన అధికారులు 110 మందిని అరెస్టు చేశారు. 129 మందిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. 166 ఫిర్యాదులు పరిశీలించి పరిష్కరించారు.



పురస్కారాలే పురస్కారాలు



నవతెలంగాణ-కల్చరల్

నాలుగైదు రోజుల క్రితమే రెండు రోజుల పాటు కీర్తి పేరుతో తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారాలు ప్రదానం చేసింది. అయితే మరల గురువారం ప్రతిభా పురస్కారాలు పన్నెండు ప్రక్రియలలో 2023 సంవత్సరానికి గాను ప్రముఖులకు బహుకరించారు. చిత్ర నిర్మాత దర్శకుడు బి. నరసింగ రావు ముఖ్య అతిథిగా పాల్గొని రూ.20,116 నగదు శాలువాతో పురస్కారాలు బహుకరించారు. అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగేడు కిషన్ రావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నిలిచి పోయిన పురస్కారాలు తన హయాంలో ప్రదానం చేయటం అదృష్టం అన్నారు. తెలుగు నాట ఎందరో వివిధ రంగాలలో కృషి చేసిన వారు ఉన్నారని తెలిపారు. ఇంకా కొన్ని పురస్కారాలు రాబోయే రోజుల్లో ప్రకటిస్తామని చెప్పారు. రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ పురస్కార ఎంపిక ప్రక్రియ వివరించారు. విస్తరణ సేవా విభాగం సహాయ సంచాలకుడు రింగు రామ మూర్తి కార్యక్రమం పర్యవేక్షణ చేశారు.

పురస్కార గ్రహీతలు :

వైద్యం వేంకటేశ్వరాచార్యులు(కవిత్వం), డాక్టర్ డీ.రాజా రెడ్డి(పరిశోధన), అన్నవరం శ్రీనివాస్(చిత్ర లేఖనం), టీ.గంగాధర్(శిల్పం), డాక్టర్ పసుమర్తి రామ లింగశాస్త్రి(నృత్యం), డాక్టర్ పప్పు వేణుగోపాల రావు(సంగీతం), ఆర్.దిలీప్ రెడ్డి(పత్రికా రంగం), కల్యాణి(నాటక రంగం), కొంపెల్ల ఎల్లయ్య(జానపదం), డాక్టర్ గండ్ర లక్ష్మణ రావు (అవధానం), ఆచార్య కొలకలూరి మధు జ్యోతి(ఉత్తమ రచయిత్రి), దేవులపల్లి కృష్ణ మూర్తి (నవల/కథ).

పిల్లలకు పొదుపు పాఠాలు



పిల్లల్ని ప్రయోజకులను చేసేందుకు తల్లిదండ్రులు ఎంతో కష్టపడతారు. వారి చదువుకు ఎంతో ప్రాధాన్యం ఇస్తారు. అయితే చదువుతో పాటు పిల్లలకు ఆర్థిక క్రమశిక్షణ కూడా ఎంతో అవసరం. పిల్లలు అన్ని విషయాలు చాలా వరకు తల్లిదండ్రుల నుండే నేర్చుకుంటారు. ఆహారపు అలవాట్లు, మంచి చెడులే కాదు... ఆర్థిక అలవాట్లు కూడా వారే నేర్పించాలి. అయితే వాటిని పాఠాలు చెప్పినట్లుగా కాకుండా రోజు వారీ పనుల్లో భాగంగా నేర్పిస్తే ఎప్పటికీ గుర్తుంటాయి. అదెలాగో ఈ రోజు తెలుసుకుందాం...

మన దగ్గర చాలా మంది మహిళలు ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవాలంటే తమ భర్తపై ఆధారపడుతుంటారు. దాని వల్ల సొంత నిర్ణయాలు తీసుకోలేరు. అందుకే నేటి తరం అమ్మాయిలు ఉద్యోగం పొందరకముందే సొంతంగా నిర్ణయాలు తీసుకునేలా వారిని తీర్చిదిద్దడం అవసరం. దీనికోసం ఇంట్లో జరిగే ఆర్థిక చర్చల్లో వారిని భాగం చేయాలి. ఫలితంగా వారికి ఆర్థిక ప్రణాళిక, పన్నులు, ఖర్చులు వంటి వివరాలపై అవగాహన వస్తుంది. ఆర్థికపరమైన విషయాల గురించి మీ అమ్మాయితో చర్చించండి.



మూడు నుండి ఏడేండ్ల వయసులో

పారదర్శకంగా ఉండే రెండు జార్లను పిల్లలకు బహుకరించండి. ఒకదానిపై పొదుపు అని, ఇంకోదానిపై ఖర్చు అని రాయండి. పుట్టినరోజు వంటి సందర్భాల్లో పెద్దలిచ్చే డబ్బులను వాటిలో వేయమని చెప్పండి. మొదటిది పెద్ద పెద్ద వస్తువులను కొనుగోలు చేయడానికి వాడుకోవాలని, రెండోది వాళ్లకిష్టమైన చిరుతిళ్లు వంటివి కొనుక్కోవడానికి అని చెప్పండి. వీలైతే మూడో జార్ కూడా పెట్టండి. దాన్ని దాతృత్వానికి కేటాయించమని చెప్పండి. డబ్బులివ్వడమే కాదు. ఏదైనా లక్ష్యం పెట్టుకొమ్మని చెప్పండి. ఏం కొనుక్కోవాలనుకుంటున్నారో అడగండి. దానికి ఎంత అవుతుందో చెప్పి అది సాధించేంత వరకు ప్రోత్సహించండి. ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండండి. ఒక్కసారి ఆ మొత్తం సమకూరాక, ఆ డబ్బు ఇచ్చి చిన్నారి చేతుల మీదుగానే కొనిపించండి. అది వారికి డబ్బులు సంపాదించి, మనకు కావాల్సినదానిని కొనుక్కోవడానికి పడే కష్టం విలువను నేర్పిస్తుంది. ఎక్కడైనా మాల్స్‌లో మన వంతు వచ్చేంత వరకు నిలబడి ఉన్నప్పుడు, మనం కావాలనుకున్నది లభించడానికి వేచిచూడడం ఎంత ముఖ్యమో చెప్పండి. వారికీ అర్థమవుతుంది.

ఏడు నుండి పదమూడేండ్లపుడు

ఈ వయసులో ఆర్థిక నిర్ణయాల విషయంలో పిల్లల్ని పాలు పంచుకోనివ్వాలి. ఎలాగంటే ఒకే వస్తువు వేర్వేరు బ్రాండ్లలో తక్కువకు వచ్చేది ఏదో గమనించేలా చేయాలి. రోజూ మనం కొనుగోలు చేసే పాలు, గుడ్లు వంటి వాటిని కనీసం రూపాయి తగ్గేలా ఎలా పొందొచ్చో ఆలోచించమని చెప్పాలి. వీలైతే అవి విక్రయించే వేర్వేరు అంగళ్లకు తీసుకెళ్లి వారితోనే మాట్లాడించాలి. ఇంటిని శుభ్రం చేసినప్పుడు, కూరగాయలు తరిగినప్పుడు, ఇలా ఏవైనా పనులు చేసినప్పుడు వారిని ఉత్సాహపరుస్తూ కొంత కమీషన్ ఇవ్వండి. ఇది తమ కష్టానికి ఇచ్చే డబ్బు విలువను తెలియపరుస్తుంది. డబ్బులు పరిమితమని, అపరిమితం కాదని తెలిసేలా చేయాలి. ఎలాగంటే వారి చేతికి ఓ వంద ఇచ్చి సూపర్‌మార్కెట్లో దానితో నీకిష్టమైనవి కొనుక్కోమని చెప్పాలి. ఆ వందలోనే ఏవి కొనాలి, ఎంత మిగుల్చుకోవాలో తెలుసుకునేలా చేయాలి. ఏదైనా కొనడానికి షాపింగ్‌కు వెళ్లినపుడు మనం అడిగే ప్రశ్నలను విని వారూ అనుసరించేలా చూడాలి. నిజంగా ఈ వస్తువు అవసరమా? దీన్ని కొనాలా లేదంటే అద్దెకు తెచ్చుకోవచ్చా? మరో చోట ఇది తక్కువకు లభిస్తుందా? రెండు కొంటే ఒకటి ఉచితంగా వస్తుందా లేదంటే వేరే బ్రాండ్‌పై ఆఫర్లు ఉన్నాయా? వంటి వాటిని తల్లిదండ్రులు చర్చిస్తూ ఉంటే పిల్లలకూ అలవాటవుతుంది.

14 నుండి 18 ఏండ్ల పిల్లలకు



ఈ వయసు వారికి ఎలాగూ స్కూల్లో మ్యాథ్స్ పాఠాలు నేర్పుతారు. వాటిని మన జీవితంలోకి ఎలా అన్వయించుకోవాలో తెలియజేయాలి. 'ఈ చిన్న వయసులోనే ఏటా నువ్వు ఐదు వేల చొప్పున ఆదా చేస్తే 60 ఏండ్ల నాటికి ఎంత అవుతుంది? అదే 35 ఏండ్ల తర్వాత ఆదా చేస్తే 60 ఏండ్ల నాటికి ఎంత అవుతుందో లెక్కలేయమని చెప్పాలి. ఆ లెక్కల నుంచి తక్కువ వయసులో పొదుపు చేస్తే వచ్చే ప్రయోజనాలు తెలుస్తాయి. చిన్న వయసులో మదుపుకు అలవాటు పడతారు. సాధారణంగా షాపింగ్ మాల్‌కు వెళ్లినపుడు 'ఈ డ్రెస్సు ఎంత బాగుందో కదా! కొనివ్వవా' అంటుంటారు. అది మరీ ఎక్కువ ధర అయినపుడు, దాన్ని రేపటికి వాయిదా వేయండి. ఎందుకంటే ఇష్టంగా ఉన్నప్పుడు మెదడు పని చేయదు. తర్వాతి రోజు కచ్చితంగా మనసు మారుతుంది. తొమ్మిదో తరగతి నుంచే వారికి తమ చదువుకు ఎంత ఖర్చు చేస్తున్నామో చెప్పండి. మన ఆర్థిక వనరులు, ఇంటి పరిస్థితి గురించి స్పష్టంగా చెప్పండి. మంచి ర్యాంకు తెచ్చుకుంటే డబ్బుతో సంబంధం లేకుండా ఉచిత సీట్లు పొందే అంశాలనూ తెలియజేయండి. విద్యా రుణాలు, స్కాలర్‌షిప్‌ల వంటి వాటి గురించి అవగాహన కల్పించండి. ✦

18 నుండి 21 ఏండ్ల పిల్లలకు

ఈ వయసు వారికి మనం చెప్పడానికి ఏమీ ఉండదు. పైన చెప్పినట్లు చేసుకుంటూ వస్తే ఈ వయసుకల్లా వారు తమ కాళ్లపై తాము నిలబడే ఉంటారు. లేదంటే సొంత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం తెచ్చుకునే ఉంటారు. బ్యాంకు ఖాతాల నిర్వహణ, క్రెడిట్ కార్డుల వినియోగం ఈ వయసులోనే చెప్పాలి. ఇంకా వీలుంటే డీమ్యాట్ ఖాతాలనూ తెరిపించి మ్యూచువల్ ఫండ్‌లలో సిప్ చేయించవచ్చు. నెలకు కనీస మొత్తాన్ని వారితోనే అందులో పెట్టించవచ్చు. ఉద్యోగం చేయాలా లేదంటే సొంతంగా ఓ సంస్థనే పెట్టాలా అన్నదాన్ని వారికే వదిలేయండి. ఎందుకంటే వారి గురించి వారి కంటే ఎవరికి బాగా తెలుస్తుంది చెప్పండి.

మెగ్నీషియం లోపిస్తే...

మెగ్నీషియం మనకు అత్యంత అవసరమైన ఖనిజం. ఇది మనకు ఎనర్జీనిస్తుంది. చక్కటి నిద్ర వచ్చేలా చేస్తుంది. బ్లడ్ షుగర్‌ను కంట్రోల్ చేస్తుంది. హార్మోన్లు సరిగ్గా పనిచేసేలా సాయపడుతుంది. ఆకుకూరలు, కూరగాయల్లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. మనం ఫిట్‌గా ఉండాలంటే మెగ్నీషియం మన బాడీలో ఉండాలి. మన శరీరంలో వందల కొద్దీ ఎంజైముల పనితీరును మెగ్నీషియం మెరుగుపరుస్తుంది. కార్బోహైడ్రేట్స్ (పిండి పదార్థాలు), కొవ్వు, ప్రోటీన్స్ (మాంస పదార్థాలు) నుంచి మనకు ఎనర్జీ వచ్చేలా చెయ్యడంలో మెగ్నీషియంది కీలక పాత్ర. మన ఎముకలు గట్టిగా ఉండాలన్నా, మన నరాలు, నాడీ వ్యవస్థ చక్కగా ఉండాలన్నా మెగ్నీషియం అవసరం. బీపీ కంట్రోల్‌లో ఉండాలంటే మెగ్నీషియం కావాలి. పురుషులకు రోజుకు 400 మిల్లీ గ్రాముల మెగ్నీషియం అవసరం. మహిళలకు 300 మిల్లీ గ్రాములు అవసరం.

మెగ్నీషియం లేకపోతే ఏమవుతుంది : జనరల్‌గా మనం తినే ఆహారంలో సరిపడా మెగ్నీషియం లేకపోతే కిడ్నీలు తమ దగ్గరున్న మెగ్నీషియంను ఇస్తాయి. అలాగని పదే పదే కిడ్నీలపై ఆధారపడితే సైడ్ ఎఫెక్ట్స్ రావడమే కాదు.. కిడ్నీలు కూడా పాడవుతాయి. మన శరీరంలో సరిపడా మెగ్నీషియం లేకపోతే కొన్ని లక్షణాల ద్వారా దానిని మనం గుర్తించవచ్చు.



లక్షణాలు :

- ఆకలి వేయదు. వికారంగా ఉంటుంది. వామ్టింగ్ వస్తున్నట్లు అనిపిస్తుంది. నీరసంగా ఉంటారు. గుండె కొట్టుకునే వేగంలో హెచ్చుతగ్గులు వస్తాయి. కళ్లు మసకబారతాయి. కండరాల్లో నొప్పి వస్తుంటుంది. అలసట ఉంటుంది. టెన్షన్ పెరుగుతుంది.
- నిద్ర సరిగా పట్టదు. హైబీపీ వస్తుంది. ఆస్తమా సమస్య కూడా పెరుగుతుంది.
- మెగ్నీషియం వెంటనే కావాలంటే ఓ కాఫీ తాగేయాలి. లేదా డార్క్ చాక్‌లెట్స్ తినాలి. అదే పనిగా డార్క్ చాక్‌లెట్స్ తినడం మంచిది కాదు. మెగ్నీషియం కోసం కాయగూరలు, ఆకుకూరలు తినాలి.

మెగ్నీషియం ఉండే ఆహారాలు :

- ఖర్జూరాలు, బఠాణీలు, కోకో, జీడిపప్పు, బాదం, గింజలు, తృణధాన్యాలు, పప్పులు, ఆకు కూరలు
- పండ్లు (ఫిగ్స్, ఆవకాడో, అరటిపండ్లు, రాస్ బెర్రీస్)
- బ్రకోలీ, క్యాబేజీ, గ్రీన్ బఠాణీలు, మొలకల వంటివి.
- సీఫుడ్ (సాల్మన్, మాకెరెల్, ట్యూనా ఫిష్)
- బ్రౌన్ రైస్, ఓట్స్

మెగ్నీషియం లోపించినట్టు మీకు అనిపిస్తే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే దాన్ని అశ్రద్ధ చేస్తే అది రకరకాల వ్యాధులకు దారితీస్తుంది. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే వీలైనంతవరకూ వేపుడు పదార్థాలు తగ్గించాలి. పండ్లు, పప్పులు, ఆకుకూరలు తినండి. ✦

99.86 శాతం పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

అనివార్య కారణాల వల్ల తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. మహబూబ్‌నగర్‌లో 245, వనపర్తిలో 218, గద్వాలలో 225, కొల్లాపూర్‌లో 67, అచ్చంపేటలో 79, కల్వకుర్తిలో 72, షాదనగర్ 171 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగర్‌కర్నూల్‌లో 171 కి 170 మంది, నారాయణపేటలో 205 మందికి 204 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 14 మంది ఎమ్మెల్యేలు, ఆరు మంది ఎమ్మెల్సీలు, ఇద్దరు ఎంపీలు ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో ఉన్నారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకున్న దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ తదితరులు ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును.. కొడంగల్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో వినియోగించుకున్నారు. ముందుగానే పోలింగ్ సమాచారం తెలుసుకున్న పోలీసులు ముఖ్యమంత్రి రాకతో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ నియోజకవర్గంలో 56 మంది స్థానిక సంస్థల ఓటర్లు ఉండగా.. వారిలో 40 మంది ఎంపీటీసీలు, 12 మంది కౌన్సిలర్లు, స్థానిక సంస్థల ఎక్స్ అఫీషియో సభ్యులైన కొడంగల్ ఎమ్మెల్యే సీఎం రేవంత్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా గెలుస్తామన్న ధీమాను సీఎం వ్యక్తం చేశారు. వంద శాతం ఓటింగ్ నమోదైనట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. ఇక, ఎన్నికల బరిలో ముగ్గురు అభ్యర్థులు ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా నవీన్ కుమార్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్ గౌడ్ పోటీలో ఉన్నారు. బ్యాలెట్ పత్రాల ద్వారా జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏప్రిల్ రెండో తేదీన నిర్వహించి అదే రోజు ఫలితాన్ని వెల్లడిస్తారు. కాగా, ఈ ఎన్నికల్లో ఎవరికి వారే తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. 1439 ఓట్లలో 1000 మందికి పైగా బీఆర్ఎస్‌కు చెందిన వారు ఉన్నారు. అయితే 2023 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. తక్కువ స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి నిలబెట్టి కాంగ్రెస్ పార్టీ ఆశలు పెంచుకుంది. పోలింగ్ ప్రక్రియను ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పర్యవేక్షించారు.

మే 31 వరకు జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు

- ఇంటర్ బోర్డు హెచ్చరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రభుత్వరంగ, ఎయిడెడ్, ప్రయివేటు జూనియర్ కాలేజీలకు ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఈనెల 30 చివరి పనిదినమని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా తెలిపారు. ఈనెల 31 నుంచి మే 31 వరకు వేసవి సెలవులుంటాయని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని కాలేజీల ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలు ఈ సెలవులను విద్యార్థులకు వర్తింపచేయాలని ఆదేశించారు. ఏమైనా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు నిబంధనలకు విరుద్ధంగా తరగతులను నిర్వహించొద్దని సూచించారు. ఇంటర్ బోర్డు షెడ్యూల్ ఇచ్చిన తర్వాతే ప్రవేశాలు చేపట్టాలని కోరారు. వచ్చే విద్యాసంవత్సరంలో జూనియర్ కాలేజీల్లో జూన్ ఒకటి నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

ఔను వాళ్లిద్దరూ ఒక్కటయ్యారు..

(మొదటిపేజీ తరువాయి)

వ్యాపారాల్లోనూ పెద్దగా పోటీపడటం లేదు. 5జీ స్పెక్ట్రం వేలంలో అదానీ గ్రూపు దరఖాస్తు చేసుకున్నప్పుడు.. ఇరువురి మధ్య తీవ్ర పోటీ నెలకొననుందని అందరూ భావించారు. కానీ అంబానీలా కాకుండా, అదానీ 26 గిగాహెర్జ్ బ్యాండ్‌లో కేవలం 400 మెగాహెర్జ్ స్పెక్ట్రమ్‌ను మాత్రమే కొనుగోలు చేశారు. ఇది అదానీ కంపెనీల సొంత అవసరాలకు వినియోగించుకోవడానికి మాత్రమే. 2022లో ఎన్‌డీటీవీని అదానీ స్వాధీనం చేసుకున్న సమయంలో ఇందులో అంబానీకి ఉన్న స్వల్ప వాటాలను అదానీకి స్వాధీనం చేయడం ద్వారా విక్రయ ప్రక్రియను సులభతరం చేశారు. మరోవైపు ఈ నెల ప్రారంభంలో జామ్‌నగర్‌లో అంబానీ చిన్న కుమారుడు అనంత్ ప్రీ వెడ్డింగ్ వేడుకలకు అదానీ కూడా హాజరయ్యారు.

ఇదో పెద్ద కుట్ర

నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో

నన్ను , నా పార్టీని నాశనం చేయడమే లక్ష్యంగా బిజెపి కుట్ర పన్నిందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా విమర్శించారు. బీజేపీ రచించిన స్క్రిప్టు ప్రకారమే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) యాక్ట్ చేస్తోందన్నారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన లిక్కర్ వ్యాపారి మాగుంట కుటుంబం చేత ఈడీ ఎలా తప్పుడు వాంగ్మూలం ఇప్పించిందీ ఆయన వివరించారు. గురువారం నాడు ఈడీ ఢిల్లీ కోర్టులో కేజ్రీవాల్ స్వయంగా తన వాదనను వినిపించేందుకు అనుమతి కోరగా, న్యాయమూర్తి అందుకు అనుమతించారు. ముఖ్యమంత్రి కేజ్రీవాల్ హిందీలో తన వాదనను వినిపిస్తూ మద్యం పాలసీ వ్యవహారంలో ఎప్పుడైతే ఈడీ జోక్యం చేసుకుందో అప్పుడే అసలైన స్కాము మొదలైందన్నారు. ఇడి ప్రస్తుతం రెండు లక్ష్యాలు పెట్టుకొందని, అందులో ఒకటి ఆప్ పార్టీని నాశనం చేయడం, మరొకటి డబ్బుల దందాను సాగించడం అని ఆరోపించారు. ఎలాంటి ఆధారాలు లేకున్నా తనను ఇరికించడమే ఈడీ ఏకైక లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈడీ కస్టడీని తాను వ్యతిరేకించడం లేదు. ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు కస్టడీ లోకి తీసుకోమనండి. రెండేండ్ల క్రితం నుంచి ఈ కేసు నడుస్తోంది. 2022 ఆగస్టులో సీబీఐ కేసు నమోదైంది. అప్పుడు ఇసిఐఆర్ ఫైల్ చేశారు. దాదాపు 25,000 పేజీల చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా లిక్కర్ వ్యాపారి, రాజకీయ నాయకుడు మాగుంట శ్రీనివాసులు, రాఘవ గురించి కేజ్రీవాల్ ప్రస్తావించారు. వారు గత నెలలోనే బీజేపీ మిత్రపక్షమైన టీడీపీలో చేరి ఆ కూటమి తరపున బిజీగా ప్రచారం చేస్తున్నారు. వీరిలో ఒకరు అప్రూవర్‌గా మారిన తరువాత ఇచ్చిన వాంగ్మూలాన్ని ఆధారంగా చేసుకుని తనను ఈ కేసులో ఇరికించారని కేజ్రీవాల్ అన్నారు.



మాగుంట రాఘవను అరెస్టు చేయడంతో శ్రీనివాసులు రెడ్డి ఒక్కసారిగా బాణీ మార్చారని అన్నారు. శ్రీనివాసులు రెడ్డి ఈడీకి ఏడు సార్లు వాంగ్మూలాలిచ్చారని వాటిలో ఆరింటిలో తనకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా లేదని, అప్రూవర్‌గా మారిన తరువాత ఇచ్చిన ఒకే ఒక వాంగ్మూలంలో తన గురించి ప్రస్తావించారని, ఆ వెనువెంటనే రాఘవకు బెయిలు లభించిందని కేజ్రీవాల్ కోర్టుకు వివరించారు. మాగుంట సౌత్ గ్రూపునకు చెందిన నెల్లూరు, చెన్నై, ఢిల్లీ కార్యాలయాలపై దాడులు చేసిన ఈడీ వారిని నిందితులుగా పేర్కొనకపోవడం, అప్రూవర్‌గా మారిన తరువాత క్షమాభిక్ష ఇవ్వడం, సీబీఐ దాఖలు చేసిన ఒక కేసులో మందుస్తు బెయిలు మంజూరు చేశారని అన్నారు. మాగుంట శ్రీనివాసులు ఇచ్చిన చివరి స్టేట్‌మెంట్ ఆధారంగా ఇడి తనను అరెస్టు చేసిందన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ఒక ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసేందుకు ఈ వాంగ్మూలాలు సరిపోతాయా అని ఆయన ప్రశ్నించారు. అవినీతి జరిగిందంటున్నారు. ఆ అవినీతి డబ్బు ఎక్కడికి వెళ్లిందో ఈడీ చెప్పాలన్నారు. ఈ వ్యాఖ్యలపై జోక్యం చేసుకొన్న న్యాయమూర్తి... ఈ అంశాలను లిఖితపూర్వకంగా ఇవ్వగలరా? రికార్డులోకి తీసుకుంటామని అన్నారు.

ఏం లేదు..ఏం లేదు : మాగుంట

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గురువారం నాడు కోర్టులో తనపై చేసిన ఆరోపణలపై స్పందించాలని మీడియా కోరగా, ఏం లేదు..ఏం లేదు అని మాగుంట శ్రీనివాసులు దాటేశారు

శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.55 కోట్లు విరాళం

ఈడీ ఫైల్‌లో ఉన్న లక్ష పేజీలు తమకు అనుకూలంగా ఉన్నా రికార్డుల్లోకి తీసుకురాలేదని కేజ్రీవాల్ కోర్టుకు నివేదించారు.

ఈడీ ఆరోపిస్తున్నట్లు ఎక్కడా రూ.100 కోట్లు వాస్తవంగా లేవన్నారు. ఇడి విచారణ తరువాత అసలు మద్యం కుంభకోణం ప్రారంభమైందని అన్నారు. మద్యం కుంభకోణంలో నిందితులుగా ఉన్న శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.55 కోట్లు విరాళం ఇచ్చారని కోర్టుకు తెలిపారు. ఈ దందా సాగుతున్నట్లు తన దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. మనీ ట్రయల్ జరిగిందన్నారు. అరెస్ట్ తర్వాతే శరత్‌చంద్రారెడ్డి బీజేపీకి రూ.50 కోట్లు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు.

కేజ్రీవాల్ ఆరోపణలను ప్రభుత్వ తరపు న్యాయవాది అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు ఖండించారు. గోవా ఎన్నికల్లో వినియోగించిన లంచం మొత్తాలను ఆప్ స్వీకరించిందని ఆరోపించారు. ఆ డబ్బు సౌత్ గ్రూప్ నుంచి హవాలా రూపంలో వచ్చాయని చెప్పడానికి ఈడీ దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. లిక్కర్ స్కాంకు బీజేపీకి వచ్చిన డబ్బులకు సంబంధం లేదన్నారు. మద్యం విధానాన్ని రూపొందించే హక్కు ఢిల్లీ ప్రభుత్వానికి తప్ప మరెవరికీ లేదన్నారు. సీఎం అయినంత మాత్రాన అరెస్ట్ చెయ్యకూడదని లేదని కోర్టుకు వివరించారు. సీఎంకు భిన్నమైన ప్రమాణాలు లేవని, సామాన్యుల లాగానే సీఎంను అరెస్ట్ చేసే అధికారం ఉందన్నారు.

ఈ వ్యాఖ్యలపై కేజ్రీవాల్ తరపు న్యాయవాది రమేశ్ గుప్తా స్పందిస్తూ.. ఎలక్టోరల్ బాండ్స్‌తో ఈ కేసుతో సంబంధం లేకపోతే, దీనిపై కూడా విచారణ జరిపేలా కోర్టు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా తీర్పు రిజర్వ్ చేశారు. సాయంత్రం 4 గంటల తరువాత ఇచ్చిన ఉత్తర్వుల్లో కేజ్రీవాల్‌కు ఏప్రిల్ ఒకటి వరకు ఈడీ కస్టడీకి ఇస్తున్నట్లు వెల్లడించారు.

కాలం తెచ్చిన కరువు కాదు..కాంగ్రెస్ తెచ్చిన కరువు

(మొదటిపేజీ తరువాయి)

అన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసాకు కేసీఆర్ రూ.10 వేలు ఇస్తానంటే రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రూ.15 వేలు ఇస్తానని చెప్పి.. అది కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రైతుబంధు కోసమని కేసీఆర్ ప్రభుత్వం రూ.7 వేల కోట్ల ఖజానా ఉంచిపోతే.. కాంట్రాక్టర్ల కోసం, కాంట్రాక్టర్ల ఖజానా నింపడం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరతీసిందన్నారు. ఎండి పోయిన 15 లక్షల ఎకరాలను రాష్ట్రవ్యాప్తంగా తమ ఎమ్మెల్యేలతో పరిశీలిస్తున్నామని తెలిపారు. రైతులను చూస్తే నిజంగానే బాధేస్తున్నదన్నారు. మేడిగడ్డ వద్ద కుంగిపోయిన మూడు పిల్లర్ల వద్ద కాపర్ డ్యామ్ కడితే అయిపోయేది. దాన్ని రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీకి జాతరలు, యాత్రలు తప్పితే రాష్ట్రానికి రేవంత్ చేసిందేమీ లేదన్నారు. కౌలు రైతులు, రైతులకు చేస్తానన్న లబ్ది చేకూర్చాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇస్తానన్న క్వింటాలుకు రూ.500 బోనస్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తామున్నామని, రైతులు ధైర్యంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎలాంటి తీవ్రమైన చర్యలకు పాల్పడవద్దని కోరారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేలు నష్టపరిహారం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్‌పై తెలంగాణ ప్రజలకు అబద్ధాలు చెప్పి, మాయ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గోదావరిఖనిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రైతులు పడ్డ కష్టాలు మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రైతాంగం పడాల్సి వస్తుందన్నారు. సాగునీరు అందక రైతులు పంటలు ఎండిపోయి నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ఈ నెల 30న రైతు నిరసన దీక్షను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టనున్నట్టు తెలిపారు.మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఖానాపూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్య జాన్సన్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పంట దెబ్బతిన్న రైతులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆరుగాలం కష్టపడిన రైతులు పంట చేతికి వచ్చే దశలో, అకాల వర్షాలకు నేలపాలవడంతో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఉన్న పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. గ్రామంలో దాదాపు 70 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. కార్యక్రమంలో జన్నారం జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, మండల కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, జిల్లా అధికార ప్రతినిధి సిటీమల భరత్ కుమార్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

వ్యర్థమవుతున్న తిండి

(మొదటిపేజీ తరువాయి)

పారేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న మొత్తం ఆహారంలో దాదాపు ఐదో వంతు ఇలాగే వ్యర్థమవుతున్నది. యూఎన్‌ఈపీ ఆహార వ్యర్థాల సూచిక నివేదిక-2024 ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది.

ఈ నివేదిక సమాచారం ప్రకారం.. 2022లో 1.05 బిలియన్ టన్నుల ఆహార వ్యర్థాలు (తినదగని భాగాలతో సహా) ఉత్పత్తయ్యాయి. ఇది వినియోగదారులకు అందుబాటులో ఉన్న మొత్తం ఆహారంలో దాదాపు ఐదవ వంతు. ప్రతి వ్యక్తి, ప్రపంచంలోని గృహాలలో సంవత్సరానికి సగటున 79 కిలోల ఆహారాన్ని వృథా చేస్తున్నారు. భారత్‌లో మాత్రం ఇది సంవత్సరానికి తలసరి 55 కిలోలుగా ఉన్నది. సరఫరా గొలుసులో ఆహార నష్టం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై వ్యర్థాల సంఖ్య దాదాపు 1 ట్రిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది. 78.3 కోట్ల మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారు. మానవాళిలో మూడింట ఒక వంతు మంది ఆహార అభద్రతను ఎదుర్కొంటున్నారు. 2022లో ప్రపంచ ఆహార వ్యర్థాల మొత్తం.. 2022-23లో భారతదేశపు ఆహారధాన్యాలు, నూనెగింజలు, చెరకు, ఉద్యానవన ఉత్పత్తుల మొత్తం ఉత్పత్తి కంటే ఎక్కువ కావటం గమనార్హం. 2022లో ప్రపంచవ్యాప్తంగా వృథా అయ్యే మొత్తం ఆహారంలో 60 శాతం గృహ స్థాయిలో, 28 శాతం ఆహార సేవల స్థాయిలో, 12 శాతం రిటైల్‌లలో జరిగింది. దేశంలోని ఆహార వ్యర్థాల డేటా అటువంటి వ్యర్థాలు కేవలం 'సంపన్న దేశం' సమస్య కాదని చెప్పటం గమనార్హం.

గృహ స్థాయిలో ప్రతి సంవత్సరం తలసరి ఆహార వ్యర్థాలు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి. 2019లో 74కిలోల నుంచి 2022లో 79కిలోలకు పెరిగింది. అదేవిధంగా, అదే సమయంలో భారతదేశంలో ఏడాదికి తలసరి 50 కిలోల వ్యర్థాల నుంచి 55 కేజీలకు పెరిగింది. 2022లో మాల్దీవుల్లో ఏడాది 207 కిలోల తలసరి ఆహార వ్యర్థాలు గృహ స్థాయిలో అత్యధికంగా ఉన్నాయి. " ప్రపంచవ్యాప్తంగా ఆహారాన్ని వృథా చేయటంతో లక్షలాది మంది ఆకలితో అలమటిస్తున్నారు. ఇది ఒక ప్రధానాభివృద్ధి సమస్య మాత్రమే కాదు.. ఇటువంటి అనవసరమైన వ్యర్థాల ప్రభావాలు వాతావరణం, ప్రకృతికి గణనీయమైన ఖర్చులను కలిగిస్తున్నాయి" అని యూఎన్‌ఈపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంగర్ ఆండర్సన్ అన్నారు. ప్రస్తుతం, చాలా తక్కువ, మధ్య-ఆదాయ దేశాలు 2030 నాటికి ఆహార వ్యర్థాలను సగానికి తగ్గించే సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్ (ఎస్డీజీ)ని చేరుకోవటానికి, ముఖ్యంగా రిటైల్, ఆహార సేవలలో పురోగతిని ట్రాక్ చేయటానికి తగిన వ్యవస్థలు లేకపోవటం గమనార్హం.

సార్వత్రిక సమరానికి రెండో విడత నోటిఫికేషన్



న్యూఢిల్లీ: సార్వత్రిక సమరంలో రెండో విడత ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సుదీర్ఘంగా సాగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే మొదటి విడత నామినేషన్ల గడువు ముగిసింది. రెండో దశ ఎన్నికల్లో భాగంగా గురువారం ఉదయం 88 స్థానాలకు ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ రెండో విడతలో ఔటర్ మణిపూర్‌లోని ఒక సీటుతోపాటు దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఎంపీ స్థానాల్లో ఏప్రిల్ 26న పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. జమ్ము కాశ్మీర్ మినహా 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 5న జరుగనుంది. జమ్ములో మాత్రం ఏప్రిల్ 6న నామినేషన్ పత్రాలను పరిశీలించనున్నారు. రెండో విడతలో అసోం, బీహార్, ఛత్తీస్‌గఢ్, జమ్ముకాశ్మీర్, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మణిపూర్‌లో ఎన్నికలు జరగనున్నాయి. వీటితోపాటు మహారాష్ట్రలోని అకోలా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం, రాజస్థాన్‌లోని భాగిడోరా అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతాయి. కాగా, మొదటి విడత నోటిఫికేషన్‌ను మార్చి 20న విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం 102 ఎంపీ స్థానాలకు ఏప్రిల్ 19న ఎన్నికలు జరగనున్న విషయం విదితమే..

నవచిత్రం

శివమ్ మీడియా

మంచి సినిమాలకు కేరాఫ్ కావాలి : అలీ



టాలీవుడ్‌లో మరో నూతన నిర్మాణ సంస్థ 'శివమ్ మీడియా' పేరుతో ప్రారంభం అయ్యింది. సీనియర్ జర్నలిస్ట్ శివమల్లాల ఈ బ్యానర్ నిర్మాత. గురువారం ఈ సినిమా శివమ్ మీడియా లోగో, బ్యానర్‌ను నటులు అలీ నిర్మాత, దర్శకులు ప్రవీణా కడియాల, అనిల్ కడియాల చేతుల మీదుగా బ్యానర్‌ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ, 'శివ నా తమ్ముడు లాంటివాడు. చిన్న స్థాయి నుండి కెరీర్‌ను ప్రారంభించి ఈ రోజున నిర్మాతగా తన బ్యానర్‌ను స్థాపించి ముందుకు వెళ్లటం ఆనందంగా ఉంది' అని అన్నారు.

అనిల్ కడియాల మాట్లాడుతూ,'శివమల్లాల 'శివమ్ మీడియా' బ్యానర్ ద్వారా అనేక సినిమాలు తీసి మంచి విజయాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అని చెప్పారు.

'శివమల్లాల 'శివమ్ మీడియా' విషయంలో నేను ఎంతో ప్రౌడ్‌గా ఫీలవుతున్నాను. మంచి సినిమాలకు ఈ బ్యానర్ కేరాఫ్ కావాలని ఆశిస్తున్నాను' అని జ్ఞాపిక ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత ప్రవీణా కడియాల అన్నారు. నిర్మాత శివమల్లాల మాట్లాడుతూ,'నాకు ఎప్పుడు సపోర్టు చేసే ముగ్గురు స్నేహితులు అలీ, అనిల్, ప్రవీణా. ఈ ముగ్గురు చేతుల మీదుగా నా బ్యానర్‌ని ప్రారంభించటం ఎంతో హ్యాపీ' అని తెలిపారు.

హమరేశ్, ప్రార్థన సందీప్ హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న తొలి ప్రొడక్షన్ చిత్రానికి మాటలు : కె.యస్ విజయ్, పాటలు : రాంబాబు గోసాల, సంగీతం : సుందరమూర్తి కె.యస్, కథ, దర్శకత్వం : వాలీ మోహన్‌దాస్

ఆద్యంతం వినోదభరితం



సిద్ధు జొన్నలగడ్డ

జొన్నలగడ్డ హీరోగా నటించిన 'డీజే టిల్లు' ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఈ చిత్రానికి సీక్వెల్ గా వస్తున్న 'టిల్లు స్క్వేర్'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పాటలు, ప్రచార చిత్రాలు ఆ అంచనాలను రెట్టింపు చేశాయి.

ఈ చిత్రానికి సిద్ధు జొన్నలగడ్డ కథనం, సంభాషణలు అందించగా, మల్లిక్ రామ్ దర్శకత్వం వహించారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా నేడు (శుక్రవారం) ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో గురువారం మీడియాతో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, 'డీజే టిల్లు సమయంలో ప్రేక్షకుల్లో అంచనాల్లేవు. హీరో పాత్ర ఎలా ఉంటుంది అనేది ముందు తెలీదు. అందుకే ఆ పాత్రను చూసి ప్రేక్షకులు సర్‌ప్రైజ్ అయ్యారు. ఇప్పుడు అదే పాత్రతో మరోసారి మ్యాజిక్ చేయాల్సి రావడంతో కాస్త ఒత్తిడి ఉండటం సహజం. అయితే ఒత్తిడిని జయించి మెరుగైన అవుట్ పుట్‌ని అందించడానికి కృషి చేశాం.ఈ సీక్వెల్ పాత్రకి అలాగే కథకి కూడా కొనసాగింపుగా ఉంటుంది. పాత్ర కొనసాగింపు పూర్తి స్థాయిలో ఉంటుంది. కథ కొనసాగింపు కూడా కొంత ఉంటుంది కానీ.. అది పాత కథను గుర్తుచేస్తూ కొత్త అనుభూతిని ఇస్తుంది. టిల్లు పాత్ర కూడా సీక్వెల్‌లో ఇంకా ఎక్కువ ఎనర్జిటిక్‌గా ఉంటుంది. ఎందుకంటే ఈసారి ఇంకా పెద్ద సమస్యలో ఇరుక్కుంటాడు. ఆ సమస్య ఏంటి అనేది ఇప్పుడే చెప్పను. థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేస్తారు. చాలా సర్‌ప్రైజ్‌లు, షాక్‌లు ఉంటాయి. సినిమా అంతా నవ్వుకుంటూనే ఉంటారు. టిల్లు ఎక్కడా నవ్వడు.. కానీ అందరినీ ఫుల్‌గా నవ్విస్తాడు' అని అన్నారు.



భిన్న కథతో ఫైటర్ రాజా

'పచ్చీస్' సినిమాతో హీరోగా అరంగేట్రం చేసిన పాపులర్ స్టైలిస్ట్ రామ్స్ తన రెండవ సినిమా 'ఫైటర్ రాజా'ని కృష్ణ ప్రసాద్ వత్యం దర్శకత్వంలో చేస్తున్నారు. రన్‌వే ఫిల్మ్స్ ప్రొడక్షన్ నెం.2గా దినేష్ యాదవ్, పుష్కర్ జైన్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేసిన మేకర్స్ గురువారం హీరో విశ్వక్‌సేన్ చేతుల మీదుగా టీజర్‌ని లాంచ్ చేయించారు. ఈ సందర్భంగా విశ్వక్ సేన్ మాట్లాడుతూ,'ఈ సినిమాకి సంబంధించిన ప్రతీదీ చాలా ప్రామెసింగ్‌గా ఉంది. పోస్టర్ డిజైన్, కలర్ గ్రేడింగ్, విజువల్స్ అన్నీ బావున్నాయి. టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంది. చాలా రోజుల తర్వాత చంద్రశేఖర్ యేలేటి సినిమా వైబ్ ఈ టీజర్‌లో కనిపించింది. టీజర్ చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంది' అని తెలిపారు.

'లవ్, మనీ, ఫ్యామిలీ ఇలా ఏ సమస్యకైనా పరిష్కారం ఫైటర్ రాజా. టీజర్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా ఉంది' అని హీరో రామ్స్ చెప్పారు.

మత్స్యకారుల జీవితాలకు ప్రతిబింబం



రమాకాంత్, అవంతిక

కీర్తన ప్రొడక్షన్స్ పతాకంపై రమాకాంత్, అవంతిక, భానుశ్రీ హీరో హీరోయిన్లుగా నగేష్ నారదాసి దర్శకత్వంలో బధా వత్ కిషన్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'సముద్రుడు'. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గురువారం ట్రైలర్ విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో తలకోన ప్రొడ్యూసర్ శ్రీధర్ రెడ్డి, దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్, డైరెక్టర్స్ సముద్ర, నిర్మాతలు రామ సత్యనారాయణ, ముత్యాల రాందాస్, పీపుల్ మీడియా ఎగిక్యూటివ్ ప్రొడ్యూసర్ కాసుల శ్రీధర్, చిత్ర కో ప్రొడ్యూసర్స్ జ్ఞానేశ్వర్, సాములు, చిత్ర నిర్మాత కీర్తన తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు నగేష్ నారదాసి మాట్లాడుతూ 'మత్స్యకారుల జీవితాలను ప్రతిబింబిస్తూ రూపొందించిన చిత్రమిది. సముద్రమే వారి జీవనాధారం. అలాంటి సముద్రంలోకి వారు వెళ్లకుండా ప్రభుత్వం ఆంక్షలు విధించే పరిస్థితుల్లో వారి జీవన పోరాటం, వారి మనో వేదనే ఈ చిత్రం' అని తెలిపారు.

రిలీజ్‌కి ముందే 3 అవకాశాలు



ఆయుషి పటేల్

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయుషి పటేల్ హీరో, హీరోయిన్లుగా నటించిన చిత్రం 'కలియుగం పట్టణంలో'. కొత్త కాన్సెప్ట్‌తో రాబోతోన్న ఈ మూవీకి కథ, డైలాగ్స్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం రమాకాంత్ రెడ్డి వహించారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్ నిర్మించిన ఈ చిత్రం నేడు విడుదల కానుంది.

ఈ సందర్భంగా హీరోయిన్ ఆయుషి పటేల్ మీడియాతో ముచ్చటించారు.

- ఇందులో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. మల్టిపుల్ షేడ్స్ ఉంటాయి. రెగ్యులర్ హీరోయిన్ పాత్రలా ఉండదు. ఒక్కో సీన్‌లో ఒక్కోలా ప్రేక్షకులకు అనిపిస్తుంది. నా పాత్ర పై ఇంటర్వెల్‌లో ఒకలా, క్లైమాక్స్‌లో మరో ఒపీనియన్ వస్తుంది.
- దర్శకుడు రమాకాంత్ రెడ్డి రెండు గంటలకు పైగా నాకు కథను నెరేట్ చేశారు. ఆయనకు ఎంతో క్లారిటీ ఉంది. కథ ఏం చెప్పారో.. అదే తీశారు. ఆర్ఆర్ వల్ల సినిమా మరోస్థాయికి వెళ్లింది. ఈ సినిమా కోసం కడపలో షూటింగ్ చేసినప్పుడు మాకు ఎలాంటి ఇబ్బంది రాకుండా నిర్మాతలు చూసుకున్నారు. మంచి సినిమా తీశాం.. దాన్ని ఎలాగైనా జనాల్లోకి తీసుకెళ్లాలని మా నిర్మాతలు తపనపడుతుంటారు.
- హీరో విశ్వ కార్తికేయ ఎంతో సహకరించారు. ప్రస్తుతం మేం ఈ మూవీ ప్రమోషన్స్ కోసం టూర్స్ వేస్తున్నాం. వెళ్లిన ప్రతీ చోటా మంచి రెస్పాన్స్ వస్తోంది. మమ్మల్ని అందరూ గుర్తు పడుతున్నారు. మా సినిమా టీజర్, ట్రైలర్ గురించి చెబుతున్నారు. మా ఫ్రెండ్స్, ఫ్యామిలీ అందరూ కూడా నా గురించి, నా ఫస్ట్ సినిమా గురించి గొప్పగా మాట్లాడు కుంటున్నారు.
- ఈ సినిమా రిలీజ్ కాకముందే నాకు మూడు ప్రాజెక్టుల్లో అవకాశాలు వచ్చాయి. లిప్ లాక్, ఎక్స్‌పోజింగ్ వంటివి నాకు నచ్చదు. అందుకే చాలా సినిమాలు ఒప్పుకోలేదు.

ఆటలు



ఐపీఎల్‌లో నేడు
బెంగళూర్ X కోల్‌కత
వేదిక : బెంగళూర్, రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

క్వార్టర్ ఫైనల్లో సింధు

- రెండో రౌండ్లో అలవోక విజయం
- మాడ్రిడ్ స్పెయిన్ మాస్టర్స్ టోర్నీ



మాడ్రిడ్ (స్పెయిన్) : భారత బ్యాడ్మింటన్ స్టార్ క్రీడాకారిణి, తెలుగు తేజం పి.వి సింధు మాడ్రిడ్ స్పెయిన్ మాస్టర్స్ ఓపెన్‌లో క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ విభాగంలో రెండో సీడ్ సింధు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. గురువారం జరిగిన ప్రీ క్వార్టర్‌ఫైనల్లో సింధు 2-14, 21-12తో వరుస గేముల్లో విజయం సాధించింది. చైనీస్ తైపీ షట్లర్ హుయాంగ్ యుపై 36 నిమిషాల్లోనే ఫైచేయి సాధించిన సింధు క్వార్టర్స్ పోరుకు సై అనేసింది. తొలి గేమ్‌లో సింధుకు హుయాంగ్ గట్టి పోటీ ఇచ్చింది. ప్రథమార్థంలో ప్రతి పాయింట్ కోసం సింధు చెమటోడ్చింది. విరామ సమయానికి 11-10తో చైనీస్ తైపీ షట్లర్ ముందంజ వేసింది. 12-12 వద్ద స్కోరు సమం చేసిన సింధు.. వరుసగా 9 పాయింట్లు ఖాతాలో వేసుకుంది. తొలి గేమ్‌ను గెల్చుకుంది. ఇక రెండో గేమ్‌లో సింధుకు ఎదురులేదు. ఆది నుంచి ఆధిక్యంలో కొనసాగింది. 11-6తో విరామ సమయానికి ముందంజలో నిలిచిన సింధు.. ఆడుతూ పాడుతూ రెండో గేమ్‌ను గెల్చుకుంది.

అమెరికా క్రికెట్ జట్టులో ఇమ్మడి శాన్వి

- హైదరాబాద్ అమ్మాయి ఘనత



హైదరాబాద్ : అమెరికా మహిళల క్రికెట్ జట్టులో హైదరాబాద్ సంతతి తెలుగమ్మాయి ఇమ్మడి శాన్వికి చోటు లభించింది. యుఏఈలో జరిగే ఐసీసీ ప్రపంచకప్ క్వాలిఫయర్ టోర్నీలో తలపడే అమెరికా జట్టుకు లెగ్ స్పిన్ ఆల్‌రౌండర్ శాన్వి ప్రాతినిథ్యం వహించనుంది. 15 ఏండ్ల శాన్వి శాన్ రామన్ యూత్ క్రికెట్ అసోసియేషన్ తరఫున 2020లో అరంగేట్రం చేసింది. అండర్-13 అరంగేట్ర మ్యాచ్‌లోనే 9 వికెట్ల ప్రదర్శనతో మెప్పించింది. అండర్-15 ఎంఎల్‌సీ జూనియర్ లీగ్‌లో కెప్టెన్‌గా జట్టును విజయపథంలో నడిపించింది. ఇటీవల శాన్‌డియాగో టీ20 టోర్నీలో 10 వికెట్లు, అమెరికా నేషనల్ సెలక్షన్స్‌లో 9 వికెట్లు పడగొట్టి జాతీయ జట్టుకు ఎంపికైంది. హైదరాబాద్‌కు చెందిన ఐసీసీ లెవల్-3 కోచ్ జగదీశ్ రెడ్డి శిక్షణలో రాటుతేలింది. శాన్వి కుటుంబం సికింద్రాబాద్‌లోని సీతాఫల్‌మండిలో నివాసం ఉండేది. సిస్కో సిస్టమ్స్‌లో కన్సల్టెంట్‌గా పని చేసే శాన్వి తండ్రి రమేష్ 1997లో అమెరికా వెళ్లి కాలిఫోర్నియాలో స్థిరపడ్డారు.

హార్దిక్‌కు ఎందుకిలా?

మార్చి 24, అహ్మదాబాద్ మొతెరా స్టేడియం. గుజరాత్ టైటాన్స్‌తో ముంబయి ఇండియన్స్ మ్యాచ్. ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్య అరంగ్రేటం. హార్దిక్ పాండ్య మాతృ రాష్ట్రంలో అభిమానుల నుంచి ఊహించని ప్రతిఘటన. టాస్ కోసం పాండ్య మైదానంలో అడుగుపెట్టగానే అభిమానులు హేళన. మార్చి 27, హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ముంబయి ఇండియన్స్ పోరు. ఐపీఎల్17 సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌కు రెండో మ్యాచ్. హార్దిక్ పాండ్య గ్రౌండ్‌లోకి అడుగుపెట్టగానే అభిమానులు పెద్ద పెట్టున స్టార్ ఆల్‌రౌండర్‌ను హేళన చేయటం మొదలుపెట్టారు. ఇది అక్కడితో ఆగలేదు. మ్యాచ్ ఆఖరు వరకు హార్దిక్ పాండ్య ఫ్యాన్స్ నుంచి నిరసన సెగ ఎదుర్కొన్నాడు.





- స్టేడియంలో అభిమానుల హేళన
- సహచరుల నుంచీ దక్కని మద్దతు!
- కఠిన పరీక్ష ఎదుర్కొంటున్న పాండ్య

నవతెలంగాణ క్రీడావిభాగం

గుజరాత్ టైటాన్స్ కెప్టెన్సీ వదులుకుని ముంబయి ఇండియన్స్‌కు వెళ్లిపోయిన హార్దిక్ పాండ్యపై అహ్మదాబాద్‌లో అభిమానులకు ఏమైనా వ్యతిరేకత ఉంటే అది అర్థం చేసుకోవచ్చు. కానీ హైదరాబాద్‌లోనూ అదే సన్నివేశం పునరావృతమైతే...దీన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి. ఓ భారత క్రికెటర్‌లో స్వదేశంలో ఈ స్థాయిలో అభిమానుల నుంచి నిరసన సెగ ఎదుర్కొవటం బహుశా ఇదే ప్రథమం. ఎందుకు హార్దిక్ పాండ్య ఈ స్థాయిలో అభిమానుల ద్వేషానికి గురవుతున్నాడు?!.

బెడిసికొట్టిన కెప్టెన్సీ మార్పు : రెండేండ్ల క్రితం గాయంతో బాధపడుతున్న హార్దిక్ పాండ్యను ముంబయి ఇండియన్స్ వేలంలోకి వదిలేసింది. ఆ సమయంలో గుజరాత్ టైటాన్స్ పాండ్యను తీసుకుని నాయకుడిని చేసింది. టైటాన్స్ తరఫున హార్దిక్ పాండ్య సూపర్ సక్సెస్ సాధించాడు. ఐపీఎల్‌లో ధోని, రోహిత్ తర్వాత విజయవంతమైన కెప్టెన్‌గా పేరు గడించాడు. హార్దిక్ పాండ్య సారథ్య విజయం గమనించిన ముంబయి ఇండియన్స్ రోహిత్ శర్మ వారసుడు కాగలడలని విశ్వసించింది. రూ.30 కోట్ల వ్యయంతో హార్దిక్ పాండ్యను జట్టులోకి తీసుకుంది. రోహిత్ శర్మ కెప్టెన్సీపై ఆసక్తి చూపించినా.. అతడిని తప్పించి హార్దిక్ పాండ్యను ఈ సీజన్లోనే నాయకుడిగా ప్రకటించింది. ఇది ముంబయి ఇండియన్స్ అభిమానులకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, చెన్నై సూపర్‌కింగ్స్ సారథ్య బాధ్యతల నుంచి విరాట్ కోహ్లి, ఎం.ఎస్ ధోని తప్పుకున్నా.. ఆ జట్ల అభిమానులు ఆ మార్పును అర్థం చేసుకున్నారు. ఎందుకంటే, జట్టు కోసం కోహ్లి, ధోని స్వయంగా సారథ్య పగ్గాలు త్యజించారు. కానీ ఫ్రాంచైజీలు ఎప్పుడూ ఆ ఇద్దరిని కెప్టెన్సీ నుంచి తప్పించలేదు. కానీ ముంబయి ఇండియన్స్ అంశంలో పూర్తి భిన్నంగా జరిగింది. ఐదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మ ఉండగానే హార్దిక్ పాండ్యకు పగ్గాలు అందించారు. ముంబయి ఇండియన్స్ శిబిరంలోనే జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వంటి ఆటగాళ్లకు కెప్టెన్సీ అప్పగిస్తే ఈ స్థాయి వ్యతిరేకత వచ్చేది కాదేమో. కానీ గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌ను బదిలీ చేసుకుని మరీ కెప్టెన్సీ అప్పగించటం అభిమానులకు ఏమాత్రం నచ్చలేదు. ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ఆ ప్రభావం ఇప్పుడు మైదానంలో, ఆన్‌లైన్‌లో స్వయంగా చూస్తోంది.

ఆరంభ వైఫల్యం : ఎం.ఎస్ ధోని, రోహిత్ శర్మ వంటి మేటీ కెప్టెన్ల స్థానం భర్తీ చేయటం అంత సులువు కాదు. ఏమాత్రం పొరపాటు జరిగినా అందరూ నిందించటం మొదలెడతారు. హార్దిక్ పాండ్య విషయంలో ఇదే జరుగుతోంది. ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా తొలి రెండు మ్యాచుల్లోనూ హార్దిక్ పాండ్య నిరాశపరిచాడు. అహ్మదాబాద్‌లో ఆరంభంలో బుమ్రాకు బంతి ఇవ్వకపోటం, హైదరాబాద్‌లో పది ఓవర్ల వరకూ పేస్ దళపతిని బౌలింగ్‌కు దూరంగా ఉంచటం విమర్శలకు దారితీసింది. ఇక గుజరాత్ టైటాన్స్‌పై ఛేదనలో ఆఖరు ఓవర్లో పాండ్య క్రీజులో ఉన్నాడు. నెగ్గాల్సిన మ్యాచ్‌లో ఉమేశ్ యాదవ్‌కు వికెట్ కోల్పోయి ఓటమికి కారణమయ్యాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ గెలుపు కోసం పోరాడింది. సహచర బ్యాటర్లు సాధించాల్సిన రన్‌రేట్‌కు అనుగుణంగా 200 స్ట్రయికరేట్‌తో ఆడుతుండగా.. హార్దిక్ పాండ్య మాత్రం 120 స్ట్రయికరేట్‌తో పరుగులు చేశాడు. 278 పరుగుల రికార్డు ఛేదనలో అందరూ ఆ స్థాయిలో చెలరేగితేనే అద్భుతం ఆవిష్కృతమైతది. బ్యాటర్‌గా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయటంలో, కెప్టెన్‌గా బౌలింగ్ మార్పుల అంశంలో హార్దిక్ పాండ్య విఫలమయ్యాడు. పాండ్య సారథ్యం పట్ల విముఖంగా ఉన్న అభిమానులు.. అతడి పరాజయాన్ని ఆస్వాదించారు!.

ఫ్రాంచైజీ కింకర్తవ్యం : ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు, అభిమానుల ఆగ్రహం అంశంలో అందరూ హార్దిక్ పాండ్యను నిందిస్తున్నారు. కానీ ఇక్కడ అసలు దోషి ముంబయి ఇండియన్స్ యాజమాన్యం. హార్దిక్ పాండ్య కెప్టెన్సీ కోసం ముంబయికి రాలేదు. కెప్టెన్‌గా నువ్వే కావాలని పాండ్య కోసం ముంబయి యాజమాన్యం బలంగా కోరుకుంది. ప్రొఫెషనల్ క్రికెట్‌లో ఓ ఆటగాడు బహుళ జట్లకు ప్రాతినిథ్యం వహించటం, సారథ్యం చేపట్టడం సహజం. సారథ్య మార్పును ఫ్రాంచైజీ యాజమాన్యమే సజావుగా సాగేటట్టుగా చూడాలి. టైటాన్స్ కెప్టెన్‌గా గొప్ప గౌరవం దక్కించుకున్న పాండ్యను తీసుకొచ్చి ఇప్పుడు అభిమానుల ద్వేషానికి బలి చేసింది ముంబయి ఇండియన్స్ యాజమాన్యమే. ఐపీఎల్ వంటి గ్లోబల్ టీ20 లీగ్‌లో ఫ్రాంచైజీ యాజమాన్యాలు అభిమానుల పాత్రను తక్కువ చేయడానికి వీల్లేదు. ఐపీఎల్ కమర్షియల్ ఈవెంట్ కానీ భారత క్రికెట్ అభిమానులు ఇప్పటికీ స్టార్స్‌ను ఆరాధిస్తున్నారు. ఇప్పటికైనా ముంబయి ఇండియన్స్ యాజమాన్యం కెప్టెన్సీ మార్పు అంశంలో హార్దిక్ పాండ్యకు మద్దతుగా నిలవాలి. అహ్మదాబాద్, హైదరాబాద్‌లో ఎదురైన సంఘటనే ఏప్రిల్ 1న వాంఖడేలో ఎదురైతే.. హార్దిక్ పాండ్యను అది మానసికంగా కుంగేలా చేయగలదు. ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ఈ అంశంలో బాధ్యత తీసుకుంటుందనే ఆశిద్దాం!.

పరాగ్ ఫటాఫట్

- ఢిల్లీ క్యాపిటల్స్‌పై రాయల్స్ గెలుపు
- రాజస్థాన్ 185/5, ఢిల్లీ 173/5



జైపూర్ : రాజస్థాన్ రాయల్స్ వరుసగా రెండో మ్యాచ్‌లో విజయం సాధించింది. ఢిల్లీ క్యాపిటల్స్‌పై 12 పరుగుల తేడాతో గెలుపొందింది. 186 పరుగుల ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ చతికిల పడింది. డెవిడ్ వార్నర్ (49,34 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులు), ట్రిస్టన్ స్టబ్స్ (44 నాటౌట్, 23 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు), మిచెల్ మార్ష్ (23, 12 బంతుల్లో 5 ఫోర్లు) సహా రిషబ్ పంత్ (28, 26 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించినా.. ఆ జట్టు విజయానికి 12 పరుగుల దూరంలో ఆగిపోయింది. క్యాపిటల్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 173 పరుగులే చేసింది. అంతకుముందు, రియాన్ పరాగ్ (84 నాటౌట్, 45 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సులు) అజేయ అర్ధ సెంచరీతో చెలరేగాడు. రవిచంద్రన్ అశ్విన్ (29, 19 బంతుల్లో 3 సిక్సులు), ధ్రువ్ జురెల్ (20, 12 బంతుల్లో 3 ఫోర్లు), షిమ్రోన్ హెట్‌మయర్ (14 నాటౌట్, 7 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించారు. రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 185 పరుగులు చేసింది. రాయల్స్‌కు ఇది రెండో విజయం కాగా, క్యాపిటల్స్‌కు ఇది రెండో ఓటమి.

పరాగ్ ఒక్కడే : టాస్ నెగ్గిన ఢిల్లీ క్యాపిటల్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పేసర్లు, స్పిన్నర్లు మెరవటంతో రాజస్థాన్ రాయల్స్ టాప్-3 బ్యాటర్లు తేలిపోయారు. యశస్వి జైస్వాల్ (5), జోశ్ బట్లర్ (11), సంజు శాంసన్ (15) నిరాశపరిచారు. 36/3తో రాజస్థాన్ రాయల్స్ ఒత్తిడిలో పడింది. ఈ సమయంలో రియాన్ పరాగ్ (84 నాటౌట్) జట్టుకు ఆదుకున్నాడు. నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లతో 34 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. అశ్విన్‌తో కలిసి 54 పరుగులు, జురెల్‌తో కలిసి 52 పరుగులు, హెట్‌మయర్‌తో కలిసి అజేయంగా 43 పరుగుల భాగస్వామ్యాలు నమోదు చేసిన పరాగ్ రాయల్స్‌కు మంచి స్కోరు అందించాడు. లోయర్ ఆర్డర్‌లో అశ్విన్, జురెల్, హెట్‌మయర్ ఆకట్టుకునే ఇన్నింగ్స్‌లో ఆడారు. చివరి ఐదు ఓవర్లలో 77 పరుగులు పిండుకున్న రాయల్స్ 185 పరుగులు చేసింది.

విహారికి షోకాజ్ నోటీసులు

- ఎన్‌ఓసీ కోరిన స్టార్ క్రికెటర్



హైదరాబాద్ : తెలుగు క్రికెటర్ హనుమ విహారి ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) నుంచి ఎన్‌ఓసీ (నిరభ్యంతర పత్రం) కోరాడు. ఈ ఏడాది రంజీ సీజన్ తొలి మ్యాచ్‌లో జట్టులోని ఓ అదనపు ఆటగాడిపై హనుమ విహారి ఆగ్రహం వ్యక్తం చేయగా.. ఈ అంశంలో రాజకీయ జోక్యంతో హనుమ విహారి ఆంధ్ర జట్టు కెప్టెన్సీ వదిలేసిన సంగతి తెలిసిందే. రాజకీయ కారణాలతో కెప్టెన్సీకి దూరం పెట్టారని ఆరోపించిన విహారి మళ్లీ ఆంధ్రకు ఆడబోనని ప్రకటించాడు. విహారి ఆరోపణలపై తాజాగా ఆంధ్ర క్రికెట్ సంఘం షోకాజ్ నోటీసులు ఇవ్వగా.. వివరణ ఇచ్చిన విహారి వచ్చే రంజీ సీజన్‌లో వేరే జట్టుకు ఆడేందుకు ఎన్‌ఓసీ ఇవ్వాలని కోరినట్టు సమాచారం.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్



నియోపేతో ఒప్పందం

న్యూఢిల్లీ : ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక ఫోన్‌పే సేవలు ఇకపై యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లోనూ ఉపయోగించుకోవడానికి వీలుంది. ఇందుకోసం ఆ సంస్థ అక్కడి నియోపేతో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో యుఎఇలోని నియోపే టెర్మినల్స్‌లో చెల్లింపులు చేయవచ్చు."ప్రతీ ఏడాది లక్షలాది మంది యుఎఇని సందర్శిస్తారు. తమ భాగస్వామ్యం ద్వారా అవాంతరాలు లేని లావాదేవీలకు దోహదం చేయనుంది." అని ఫోన్‌పే ఇంటర్నేషనల్ పేమెంట్స్ సిఇఒ రితేష్ పాయ్ పేర్కొన్నారు. ఇది రెండు దేశాల మధ్య ఇప్పటి కే బలంగా ఉన్న ఆర్థిక సంబంధాలను మరింత సుస్థిరం చేయడానిక సహాయపడనుందని నియోపే సిఇఒ విభోర్ ముందాడ ఆశాభావం వ్యక్తం చేశారు.

టయోటా కార్ల ధరల పెంపు

న్యూఢిల్లీ : ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ సంస్థ టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈ ఏడాదిలో రెండో సారి కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. తాజాగా ఎంపిక చేసిన మోడళ్లపై 1 శాతం వరకు ధరలను హెచ్చిస్తున్నట్లు గురువారం తెలిపింది. కొత్త ధరలు ఏప్రిల్ ఒక్కటో తేది నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. ముడి సరకుల ధరలు, నిర్వహణ ఖర్చులు పెరిగిన కారణంగా ఈ పెంపు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇంతక్రితం జనవరిలోనూ ధరలను పెంచింది.

మరిన్ని ఉత్పత్తుల్లో సామ్‌సంగ్ గెలాక్సీ ఎఐ ఫీచర్లు



న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన గెలాక్సీ ఎఐ ఫీచర్లను మరిన్ని ఉత్పత్తులకు విస్తరిస్తున్నట్లు తెలిపింది. ఇటీవలే గెలాక్సీ ఎస్24లో తొలుత నోట్ అసిస్ట్, లైవ్ ట్రాన్స్‌లేట్, జనరేటివ్ ఎడిట్ తదితర ఎఐ బహుళ ఫీచర్లను అందించింది. ఈ ఫీచర్లను గెలాక్సీ ఎస్23, సిరిస్, గెలాక్సీ జడ్ ఫోల్డ్5, జడ్ ఫ్లిప్5, టాప్ ఎస్9 సిరీస్‌ల్లోనూ అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపింది.

సోలార్ ప్యానెల్స్ తయారీలోకి లూమినస్



రుద్రాపూర్ : లూమినస్ పవర్ టెక్నాలజీస్ కొత్తగా సోలార్ ప్యానెల్స్ తయారీలోకి ప్రవేశించింది. ఉత్తరాఖండ్‌లోని రుద్రాపూర్‌లో అత్యాధునిక తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. దీనిని గురువారం ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండుల్కర్ లాంచనంగా ప్రారంభించారు. తొలి దశలో రూ.120 కోట్లతో 250 మెగావాట్ సామర్థ్యం తో ఉత్పత్తిని ప్రారంభిస్తున్నట్లు లూమినస్ పవర్ టెక్నాలజీస్ ఎండి, సిఇఒ ప్రీతీ బజాజ్ తెలిపారు. ఈ ప్లాంట్‌ను 1గిగావాట్‌కు విస్తరించనున్నామన్నారు.

సీనియర్ ఉద్యోగులకు అమెజాన్ మొండి చెయ్యి

న్యూయార్క్ : ప్రముఖ ఇ-కామర్స్ కంపెనీ అమెజాన్‌లో పని చేసే సీనియర్ ఉద్యోగులను ఆ కంపెనీ నిరాశపర్చనుందని సమాచారం. వారి మూల వేతనంలో ఎలాంటి పెంపు చేపట్టరాదని భావిస్తోందని రిపోర్టులు వసున్నాయి.గత ఏడాది కాలంగా అమెజాన్ షేర్ ధర పెరగడంతో పలువు రు ఉద్యోగుల మొత్తం వేతనం ముందుగా అనుకున్న దాని కంటే భారీగా పెరుగుతున్నదని అమెజాన్ ప్రతినిధి పేర్కొన్నారు. దీంతో అమెజాన్ ప్రధానంగా స్టాక్ ఆప్షన్‌ల కంటే వేతనంపై ఆధారపడిన ఉద్యోగులకు మాత్రమే నగదు రూపంలో వేతన ప్రయోజనాలను అందించడంపై దృష్టి సారిస్తోందన్నారు.

పిజిఐఎం నుంచి రిటైర్మెంట్ ఫండ్ ఆవిష్కరణ

ముంబయి : పిజిఐఎం ఇండియా మ్యూచువల్ ఫండ్ సంస్థ కొత్తగా రిటైర్మెంట్ ఫండ్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది.ఈ ఫండ్ ఐదేళ్ల లేదా పదవీవిరమణ వయస్సు వరకు లాక్-ఇన్ పిరియడ్ కలిగి ఉంటుందని పేర్కొంది.ఏప్రిల్ 09 వరకు తెరిచి ఉంచబడుతుందని ఆ సంస్థ తెలిపింది. ఈ నిధులను బిఎస్ఇలోని 500 సూచీల్లో పెట్టుబడిగా పెట్టనున్నట్లు పేర్కొంది.

వెల్‌స్పన్ లివింగ్ టెక్స్‌టైల్ పరపతి పెంపు

ముంబయి : టెక్స్‌టైల్, అపెరల్స్, లగ్జరీ గూడ్స్ విభాగంలో తమ పరపతి పెరిగిందని వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ పేర్కొంది. ఎస్అండ్‌పి గ్లోబల్ కార్పొరేట్ సస్టైనబిలిటీ అసెస్‌మెంట్ (సిఎస్ఎ) 2023 స్కోర్‌లను ప్రకటించిందని తెలిపింది. ఇందులో ఇంతక్రిత ఏడాది ఇఎస్‌జి స్కోర్ 59తో పోల్చితే 11 శాతం పెరిగిందని పేర్కొంది.

జెన్‌కో ఏఈ, కెమిస్ట్ పరీక్ష వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (జెన్‌కో)లో ఉద్యోగాల నియామకం కోసం ఈ నెల 31న జరగాల్సిన పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు ఆ సంస్థ తెలిపింది. ఈ మేరకు గురువారం జెన్‌కో సర్క్యులర్ జారీ చేసింది. 339 అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ), 60 కెమిస్ట్ ఉద్యోగాల కోసం గతంలో నోటిఫికేషన్ జారీ చేసిన విషయం విదితమే. ఈ నెల 16న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సంస్థ తెలిపింది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పరీక్షల తేదీని ప్రకటిస్తామని పేర్కొంది.

చామలకు ఘన స్వాగతం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్‌అభ్యర్థిగా ఎంపికైన చామల కిరణ్ కుమార్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అభ్యర్థిగా ఆ పార్టీ అధిష్టానం ఆయన్ను ప్రకటించడంతో చామల గురువారం ఢిల్లీ నుంచి హైదరాబాద్ రాజీవ్ గాంధీ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో పూలమాలలు వేసి పుష్పగుచ్చాలు ఇచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

డానియల్ కాహ్నెమన్ మృతి



శాన్‌ఫ్రాన్సిస్కో : నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ కాగ్నిటివ్ సైకాలజిస్ట్ డానియల్ కాహ్నెమన్ (90) బుధవారం మరణించారు. ఇజ్రాయెల్ మూలాలున్న ఆయన.. మనుషులు నిర్ణయాలు తీసుకునే విధానంపై లోతైన పరిశోధనలు చేశారు. ఆయన పలు యూనివర్శిటీల్లో అధ్యాపక, పరిశోధన బాధ్యతలు నిర్వర్తించారు. డానియెల్ కాహ్నేమాన్, ఆయన సహచరుడు అమోస్ ట్వర్స్కీలు ఆర్థిక శాస్త్ర రంగాన్ని పునర్‌నిర్మించారు. మనుషులు 'హేతుబద్ధ నటులు' అని, ఏ కారు కొనాలి, ఏ ఉద్యోగం ఎంపిక చేసుకోవాలని వంటి విషయాల్లో ఎంపికను స్పష్టంగా అంచనా వేయగలరని వివరించారు. వీరు 2011లో విడుదల చేసిన పరిశోధనా పుస్తకం "థింకింగ్, ఫాస్ట్ అండ్ స్లో" అత్యధికంగా అమ్ముడైంది. కాహ్నేమాన్‌కు 2002లో నోబెల్ బహుమతి లభించింది. అనిశ్చిత పరిస్థితుల్లో మనుషులు తీసుకునే నిర్ణయాల తీరును ఆర్థికశాస్త్రంతో అనుసంధానం చేస్తూ ఆయన చేసిన పరిశోధనకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. మనిషి నిర్ణయాలు తార్కికంగా ఉంటాయని ఎకనమిక్ థియరీ భావిస్తే, అనిశ్చిత పరిస్థితుల్లో మాత్రం మనుషులు ఇందుకు భిన్నంగా ప్రవర్తిస్తారని ఆయన తన పరిశోధనలతో రుజువు చేశారు.

"ఇజ్రాయెల్ పెద్ద తప్పు చేసింది" - ట్రంప్

జెరుసలేం : ఇజ్రాయెల్ అంతర్జాతీయ సమాజం మద్దతును చాలా కోల్పోతోంది, దాని ప్రతిష్ట మరింత దిగజారడానికి ముందే అది గాజాలో యుద్ధాన్ని ముగించాలని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించాడు. ఈ వ్యాఖ్యలు యూదు రాజ్యంపై ట్రంప్ చేసిన అరుదైన విమర్శగా భావిస్తున్నారు. అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసినట్లుగా యుఎస్‌పై దాడి చేస్తే తాను మీరు చేసిన విధంగానే ప్రవర్తిస్తానని సోమవారం పాక్షికంగా ప్రచురించబడిన ఇజ్రాయెల్ హయోమ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ అన్నాడు. అయినప్పటికీ, గాజాలోని పౌరుల ఇళ్లను ఇజ్రాయెల్ సామూహికంగా ధ్వంసం చేయడం చాలా పెద్ద తప్పు అని ట్రంప్ అన్నాడు.

అమెరికా అధ్యక్షుడిగా వున్న కాలంలో ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుకు ట్రంప్ సన్నిహిత మిత్రుడు. చరిత్రలో అత్యంత ఇజ్రాయెల్ అనుకూల అమెరికా అధ్యక్షుడు అని ఆయన తనను తాను అభివర్ణించుకున్నాడు. నెతన్యాహు అభ్యర్థనపై ట్రంప్ ఇరాన్‌పై ఆంక్షలు విధించాడు. ఇజ్రాయెల్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని పశ్చిమ జెరూసలేంకు తరలించాడు.

బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, మొరాకో, సూడాన్‌లతో ఇజ్రాయెల్‌కు సంబంధాలను సాధారణీకరించిన అబ్రహం ఒప్పందాల వెనుక ఆయన కృషి ఉంది.

అయితే, 2020లో అమెరికా అధ్యక్ష ఎన్నికలో ట్రంప్‌పై విజయం సాధించినందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను నెతన్యాహు అభినందించిన తర్వాత ఈ సంబంధం దెబ్బతింది. హమాస్ దాడికి నెతన్యాహు సిద్ధంగా లేరని అక్టోబర్‌లో ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నాడు. ఆ రోజు తర్వాత జరిగిన ప్రచార కార్యక్రమంలో,



నెతన్యాహు తన గూఢచార యంత్రాంగాన్ని 'ప్రక్షాళన' చేయాల్సిన అవసరం ఉందని ట్రంప్ ప్రకటించాడు. గాజాలో యుద్ధం ఆరవ నెలకు చేరుకున్నందున ఆ యుద్ధాన్ని వెంటనే ముగించాలని ట్రంప్ నెతన్యాహును కోరాడు. అంతర్జాతీయంగా మీరు చాలా మద్దతును కోల్పోతున్నారు అని తనను ఇంటర్వ్యూ చేసిన ఇజ్రాయెలీలకు ఆయన చెప్పాడు.

ఇజ్రాయెల్ హమాస్‌పై పూర్తి విజయం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తానని నెతాన్యాహు ప్రతిజ్ఞ చేశాడు. అమెరికా ప్రభుత్వ అభ్యర్థనలను ధిక్కరిస్తూ ప్రస్తుతం పది లక్షల కంటే ఎక్కువ మంది స్థానభ్రంశం చెందిన గాజా పౌరులకు నివాసంగా వున్న రఫా నగరంపై దాడి చేస్తానని వాగ్దానం చేశాడు.

గాజాలో తక్షణ కాల్పుల విరమణను డిమాండ్ చేస్తూ ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాన్ని ఆమోదించిన తరువాత, ప్రణాళికాబద్ధమైన రఫా ఆపరేషన్ గురించి చర్చించడానికి ఇజ్రాయెల్ ప్రతినిధి వర్గం సోమవారంనాడు చేయవలసిన వాషింగ్టన్ పర్యటనను ఇజ్రాయెల్ రద్దు చేసుకుంది. ఎల్లవేళలా వెనుకాముందు చూడకుండా ఇజ్రాయెల్‌కు మద్దతునిచ్చే అమెరికా తన వీటో హక్కును వినియోగించకుండా ఓటింగ్‌కు దూరంగా ఉన్నందువల్లనే ఐక్యరాజ్య సమితిలో ఇజ్రాయెల్ పైన చేసిన తీర్మానం ఆమోదించబడింది. గాజాలో నెతన్యాహు ప్రవర్తనపై అమెరికా అసంతృప్తికి నిదర్శనంగా ఇది ఉందని నిష్ణాతులు భావిస్తున్నారు.

ప్రపంచ గమనం

నాటో దేశాలపై రష్యా దాడి చేస్తుందనడం అర్థరహితం : పుతిన్



మాస్కో : అమెరికా నేతృత్వంలోని నాటో కూటమితో ఘర్షణ పడాలని రష్యా కోరుకోవటం లేదని, తూర్పు ఐరోపాలోని అమెరికా సామంతులతో తలపడాలనే ఉద్దేశం రష్యాకు లేదని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బుధవారం వ్యాఖ్యానించారు. యుద్ధభూమిలో ఉక్రెయిన్ ఓడిపోతే రష్యా అక్కడితో ఆగదని చెబుతూ అనేక పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు మద్దతునిస్తున్నాయని ట్వెర్ ప్రాంతంలోని టోర్జోక్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన సందర్భంగా పుతిన్ ఈ వాదనలను ప్రస్తావించాడు. ఇది పూర్తిగా అర్థరహితం అని రష్యా అధ్యక్షుడు అన్నాడు. ఈ సందర్భంగా రష్యా రక్షణ వ్యయం, నాటో దేశాల సైనిక బడ్జెట్ల మధ్య గల అసమానతను గమనించాలని ఆయన కోరాడు. 'మేము ఉక్రెయిన్ తర్వాత ఐరోపాపై దాడి చేయబోతున్నామనే వాదన పూర్తిగా అర్థంలేనిది. వారి స్వంత జనాభాను బెదిరించి వారి నుండి డబ్బును కొట్టడానికి ఆడుతున్న నాటకం ఇది. తూర్పు ఐరోపాలోని అమెరికా తొత్తులు భయపడటానికి ఎటువంటి కారణం లేదని, పోలాండ్, చెక్ రిపబ్లిక్ లేదా బాల్టిక్ దేశాలపై రష్యా దాడికి అవకాశం ఉందని మాట్లాడటం ఆయా దేశాల ప్రభుత్వాలు చేస్తున్న దుష్ప్రచారం మాత్రమేనని, అలా తమ పౌరులను భయపెట్టి, ప్రజల నుండి అదనపు ఖర్చును సేకరించేందుకు, ఈ భారాన్ని వారి భుజాలపై వేయడానికి చేస్తున్న ప్రయత్నంగా దీనిని చూడాలని పుతిన్ అన్నాడు.

నాటో కూటమి రష్యా సరిహద్దుల వైపు విస్తరిస్తోంది తప్ప రష్యా నాటో దేశాల వైపు విస్తరించటం లేదని, రష్యా కేవలం తన చారిత్రక భూభాగాల్లో తన ప్రజలను రక్షిస్తోందని పుతిన్ పేర్కొన్నాడు. "వారు మా సరిహద్దుల వరకు వచ్చారు... మేము సముద్రం దాటి అమెరికా సరిహద్దుల వరకు వెళ్లామా? లేదే. వారు మా సరిహద్దుల దగ్గరికి వస్తున్నారు. వారు చాలా దగ్గరగా వచ్చారు" అని ఆయన వెల్లడించాడు.

ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొనడానికి శిక్షణ పొందుతున్న సిబ్బందితో సహా రష్యా యుద్ధ పైలట్‌ల కోసం ఏర్పాటైన 344వ శిక్షణా కేంద్రం టోర్జోక్‌లో ఉంది.

దళిత సంక్షేమం ఎక్కడ?

- 27 పథకాలు రద్దుచేశారు
- ఏడు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని జగన్‌కు సవాల్ : అనంత ప్రజాగళం సభలో నారా చంద్రబాబునాయుడు



అనంతపురం: రాష్ట్రంలో దళిత సంక్షేమం ఎక్కడుందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. . మదనపల్లి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో గురువారం అనంతపురం విచ్చేసిన చంద్రబాబు మొదట రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండల కేంద్రంలో జరిగిన ప్రజాగళం సభలో పాల్గొన్నారు. అనంతరం శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో, కదిరి పట్టణంలో నిర్వహించిన సభల్లో పాల్గొన్నారు. ఆయా సభల్లో చంద్రబాబు ప్రసంగిస్తూ పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేశానని చెప్పుకుంటున్న జగన్‌మోహన్‌రెడ్డి దళితుల సంక్షేమానిన విస్మరించారని చెప్పారు. 27 రకాల దళిత సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశారని అన్నారు. ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులను సైతం దారి మళ్లించారని మండిపడ్డారు. ఆరు వేల మంది దళితులపై తప్పుడు కేసులు బనాయించారని, 180 మంది దళితులు వైసిపి హయాంలో హత్యకు గురయ్యారన్నారు. 90 శాతం హామీలు నెరవేర్చానని చెబుతున్న జగన్.. తన ఏడు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ప్రత్యేక హోదా, సిపిఎస్ రద్దు, మద్య నిషేధం, ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్‌సి, కరెంటు ఛార్జీల తగ్గింపు, పోలవరం పూర్తి తదితర హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే గోదావరి జలాలను రాయలసీమకు తీసుకువస్తామని చెప్పారు. వైఎస్ వివేకాను ఎవరో హత్య చేసి తనపై బనాయించే ప్రయత్నం చేస్తున్నారని సిఎం జగన్ మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. పెనుకొండ వద్ద తమ హయాంలో కియా పరిశ్రమను తీసుకొస్తే... జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జాకీ పరిశ్రమ పక్క రాష్ట్రానికి తరలివెళ్లిందని చెప్పారు. తాము అధికారంలోకి వస్తే తొలి సంతకం మెగా డిఎస్‌సిపైనే చేయనున్నట్టు హామీనిచ్చారు.

ఈస్టర్ డే సెలవును రద్దు చేసిన బిజెపి ప్రభుత్వం

ఇంఫాల్ : మణిపూర్‌లో శని, ఆదివారాలను పనిదినాలుగా ప్రకటిస్తూ బిజెపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర గవర్నర్ అనసూయ ఉయికే డిప్యూటీ సెక్రటరీ (జిఎడి) గురువారం ఈ ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రభుత్వ పరిధిలోని ప్రభుత్వరంగ సంస్థలు, కార్పోరేషన్‌లు, స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థలు, సొసైటీలతో సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని పేర్కొంది. మణిపూర్‌లో మొత్తం 9 జిల్లాలు ఉండగా, వీటిలో ఐదు జిల్లాల్లో క్రైస్తవులు ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 41.29 శాతం క్రైస్తవ జనాభా ఉంది. వీరంతా కుకీ కమ్యూనిటీకి చెందినవారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే కాగా, శని, ఆదివారాల్లో ఈస్టర్ డేను ఘనంగా జరుపుకుంటారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈస్టర్ డే అయిన ఆదివారంను కూడా పనిదినంగా ప్రకటించింది. సాధారణంగా ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు అయినప్పటికీ... సెలవును రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

చివరి శ్వాస వరకు ఇక్కడి ప్రజలతో కొనసాగుతా : వరుణ్‌గాంధీ



న్యూఢిల్లీ : చివరి శ్వాస వరకు పిల్‌భిత్ నియోజకవర్గంలోని ప్రజలతో తన బంధం కొనసాగుతుందని బిజెపి ఎంపి వరుణ్ గాంధీ పేర్కొన్నారు. తనకు బిజెపి లోక్‌సభ ఎంపి టికెట్ తిరస్కరించడంపై వరుణ్ గాంధీ గురువారం మొదటిసారి ఎక్స్‌లో స్పందించారు. తన నియోజకవర్గ ప్రజలకు భావోద్వేగ లేఖ రాశారు. "ఎంపిగా నా పదవీకాలం ముగింపు దశకు వస్తోంది. అయినా పిల్‌భిత్ ప్రజలతో నా సంబంధం చివరి శ్వాస వరకు కొనసాగుతుంది. ఎంపి పదవి లేకపోయినా, కొడుకుగా జీవితాంతం మీకు సేవ చేసేందుకు కట్టుబడి ఉంటాను. నా ఆలోచనలు ఎప్పుడూ మీతోనే ఉంటాయి" అని లేఖలో పేర్కొన్నారు. "ప్రజల గొంతుకను వినిపించేందుకు రాజకీయాల్లోకి వచ్చాను. చివరి వరకు ఈ బాధ్యతను నిర్వర్తించేందుకు మీ ఆశీర్వాదాలు కావాలి" అని తెలిపారు. తనతల్లి వేలు పట్టుకుని 1983లో మొదటిసారిగా పిల్‌భిత్‌కు వచ్చిన రోజు తనకు గుర్తుందని, అయితే ఆ ప్రాంతం నుండే తాను ఎంపిగా గెలుస్తానని, చివరికి వారే తన కుటుంబంగా మారతారని అతనికి తెలియదని అన్నారు.

రైతుల ఉద్యమంసహా పలు సందర్భాల్లో మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను విమర్శించడంతో వరుణ్‌గాంధీకి బిజెపి టికెట్ నిరాకరించింది. ఉత్తరప్రదేశ్ మంత్రి, కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి ఇటీవల బిజెపి తీర్థం పుచ్చుకున్న జితిన్ ప్రసాదను ఫిల్‌భిత్ నుండి బిజెపి బరిలోకి దింపింది. కాంగ్రెస్ లేదా సమాజ్‌వాదీ పార్టీ తరఫున వరుణ్‌గాంధీ పోటీ చేసే అవకాశముందని ప్రచారం జరుగుతోంది.

అభివృద్ధి - సంక్షేమం చేసి చూపించాం

- అధర్మంపై ధర్మ యుద్ధానికి సిద్ధం కండి : నంద్యాల సభలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి



కర్నూలు : ఐదేళ్ల తమ పాలనలో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమం చేసి చూపించామని రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. 'మేమంతా సిద్ధం' పేరుతో ఆయన చెప్పట్టిన బస్సు యాత్ర రెండో రోజు నంద్యాల జిల్లాలో సాగింది. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో గురువారం బస్సు యాత్ర ప్రారంభమైంది. సిరివెళ్ళ మండలం ఎర్రగుంట్లలో గ్రామస్తులతో జగన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామానికి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అనంతరం యాత్ర నంద్యాలకు చేరుకుంది. నంద్యాల డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ . ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్ ఇస్తున్నామని, లంచాలు, వివక్ష లేకుండా పాలన అందిస్తున్నామని తెలిపారు. నాడు-నేడుతో ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మార్చామని గుర్తు చేశారు. ఇన్ని చేస్తున్న ఒక్క జగన్‌ను ఎదుర్కునేందుకు ఎన్నో కుట్రలు సాగుతున్నాయ చెప్పారు. కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధం కావాలన్నారు. 175కు 175 అసెంబ్లీ స్థానాలు, 25కు 25 ఎంపీ స్థానాలు సాధించి డబుల్ సెంచరీ సర్కారును ఏర్పాటు చేయాలన్నారు. అధర్మంపై ధర్మ యుద్ధానికి సిద్ధం కావాల్సిన సమయం వచ్చిందన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పెరిగిన రోజువారీ వేతనం

- ఎపి, తెలంగాణలో రూ.28 చొప్పున పెంపు



న్యూఢిల్లీ : ఉపాధి హామీ కూలీల ఆందోళనతో కేంద్ర ప్రభుత్వం, వారి రోజువారీ వేతనాలను స్వల్పంగా పెంచింది. వివిధ రాష్ట్రాలకు గానూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) 4 నుంచి 10 శాతం వరకు వేతనాలు పెంచింది. వేతనాల సవరణలో భాగంగా ప్రభుత్వం పెంపుదలను ప్రతిపాదించింది. ఈ పథకం కింద కార్మికులకు హర్యానాలో అత్యధిక వేతనం రోజుకు రూ.374 అందనుండగా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్‌లలో అత్యల్పంగా రూ.234 వేతనం అందనుంది. సిక్కింలోని మూడు పంచాయతీలు గ్నాతంగ్, లాచుంగ్, లాచెన్ ప్రజలు రోజుకు సగటు వేతనం రూ.374గా పొందనున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) అమలులో ఉన్నందున ఎన్నికల సంఘం నుంచి క్లియరెన్స్ వచ్చిన తరువాత ఈ పథకం కింద వేతన సవరణను మార్చి 27న కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. కార్మికులు వారు నివసిస్తున్న గ్రామంలో ప్రతి కుటుంబానికీ ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల వేతన ఉపాధిని కల్పించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాల జీవనోపాధి భద్రతను పెంపొందించే లక్ష్యం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. నోటిఫికేషన్ ప్రకారం.. గోవాలో వేతన పెంపు రేటు దేశంలోనే అత్యధికంగా రూ.34గా ఉంది. ప్రస్తుతం అక్కడ రోజువారీ కూలి రూ.356 ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వేతన పెంపు రూ.28గా ఉంది. ఇప్పుడు మొత్తం కూలి రూ.300కు చేరింది. తెలంగాణలో రూ.28 పెంచడంతో రోజువారీ కూలి రూ.300కు చేరింది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో పెరుగుదల అత్యల్పంగా రూ.7గా ఉంది. రెండు రాష్ట్రాల్లో పని చేసే కార్మికులు రోజుకు రూ.237 వేతనం అందుకోనున్నారు. పశ్చిమబెంగాల్‌లో రూ.250 (రూ.13 పెరుగుదల), తమిళనాడులో రూ.319 (రూ.25 పెరుగుదల), బీహార్‌లో రూ.228 (రూ.17 పెరుగుదల)గా ఉంది. వేతన రేటు పరంగా హర్యానా అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, పెరుగుదల కేవలం నాలుగు శాతంగానే ఉంది. మొత్తమ్మీద పెంపుదల 4 నుంచి 10 శాతం మధ్య ఉంది. తెలంగాణ, ఎపి, గోవా, కర్ణాటక రాష్ట్రాల్లో దాదాపు 10 శాతం పెరుగుదల నమోదైంది.

ఆప్ ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు కుట్ర

ఢిల్లీ, పంజాబ్‌లో ఆప్ ఎంపీలకు, ఎమ్మెల్యేలకు ఎర

న్యూఢిల్లీ : ఢిల్లీ, పంజాబ్‌లలో ఆమాద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వాలను కూల్చేందుకు బిజెపి 'ఆపరేషన్ తమరా' ను అమలు చేస్తోందని ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి సౌరవ్‌భరద్వాజ్ ఆరోపించారు. బిజెపిలో చేరితే 20 నుంచి 25 కోట్లు డబ్బు, మరిన్ని పదవులు ఎరగా వేసిందని ఆయన గురువారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దీనికి లొంగిపోయిన జలంధర్ ఆప్ ఎంపి సుశీల్, జలంధర్ ఎమ్మెల్యే శీతల్ అంగురల్ బిజెపిలోకి బుధవారం ఫిరాయించారని అన్నారు. ఆప్‌ను నాశనం చేయాలన్న లక్ష్యంతోనే బిజెపి ఇటువంటి నీతిబాహ్యమైన చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు.

అమెరికా వ్యాఖ్యలు అవాంఛనీయం

ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుపై అమెరికా విదేశాంగ మంత్రి చేసిన వ్యాఖ్యలు అవాంఛనీయమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. దేశ ఎన్నికల, న్యాయ వ్యవస్థలపై, అవి అనుసరించే ప్రక్రియలపై బయటివారు చేసే వ్యాఖ్యలు ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని విదేశాంగ శాఖ ప్రతినిధి వ్యాఖ్యానించారు. భారత్‌కు సర్వ స్వతంత్రమైన, క్రియాశీలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలు, సంస్థలు వున్నాయని, వాటిని ఏ రీతిలోనైనా, ఎవరైనా ప్రభావితం చేసే ప్రయత్నాలు చేసినా వాటిని పరిరక్షించుకోవడానికి సిద్ధంగా వుంటామని స్పష్టం చేసింది.

భువనేశ్వర్‌లో ఆప్ దీక్షలు

కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ గురువారం భువనేశ్వర్‌లో ఆప్ కార్యకర్తలు నిరాహార దీక్ష పాటించారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఏడు గంటల పాటు జరిగింది.

ఇడి ఏం కోరితే అది ఇస్తాం : అమిత్ పాలేకర్

ఆమ్ ఆద్మీ పార్టీ గోవా శాఖ అధ్యక్షుడు అమిత్ పాలేకర్‌ను ఇడి అధికారులు ప్రశ్నించారు. ఇడి ఆఫీసు నుండి బయటకు వచ్చిన తర్వాత మాట్లాడుతూ, 'దర్యాప్తు ఏం జరుగుతోందనేది వెల్లడించలేను, కానీ దర్యాప్తులో నేను కూడా పాల్గొన్నాను. వారేం ప్రశ్నలు అడిగారో దానికి సమాధానం చెప్పాను. ఈ కేసుకు సంబంధించిన డేటా అడిగారు, అందచేస్తానని చెప్పాను." అని తెలిపారు. వారు వారి విధి నిర్వహిస్తున్నారు, నేను పౌరుడిగా నా బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని అన్నారు.

నా భర్తను వేధిస్తున్నారు : సునీత కేజ్రీవాల్

మద్యం విధానం కేసులో అరెస్టు చేసిన తన భర్తను ఇడి అధికారులు తీవ్రంగా వేధిస్తున్నారని అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ చెప్పారు. తన భర్త ఆరోగ్యం బాగా లేదని, షుగర్ లెవెల్స్ ఒడిదుడుకులకు గురవుతున్నాయని తెలిపారు. ప్రతి రోజూ రెండు పరీక్షలు చేయడానికి అనుమతించారని, డాక్టర్ల సలహా ప్రకారం ఇంటి భోజనానికి కూడా అనుమతించారని చెప్పారు. అరవింద్ చాలా ధైర్యవంతుడని, దేశభక్తిపరుడని, ఆయన పట్టుదల, దీక్ష కూడా చాలా బలంగా వుంటాయని ఆమె పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలన ఇక ఎన్నాళ్లో సాగదని, ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆమె వ్యాఖ్యానించారు. గురువారంతో ఇడి కస్టడీ ముగియనుండడంతో కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరుపరిచేందుకు తీసుకువచ్చారు. అక్కడకు వచ్చిన సునీత విలేకర్లతో మాట్లాడారు. తన శరీరం జైల్లో వున్నా, తన ఆత్మ మాత్రం ఢిల్లీ ప్రజలతోనే వుంటుందని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. "మీ కళ్లు మూసుకోండి, మీ పక్కనే నేను వున్నట్లు అనిపిస్తుంది." అని అన్నారు. తన భర్త ఎక్స్‌లో పోస్టు చేసిన వీడియో సందేశాన్ని సునీత ప్రజలకు చదివి వినిపించారు. ఆప్‌ను అణగదొక్కాలని చూస్తున్నారని ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ విమర్శించారు. అమెరికా, జర్మనీ ప్రభుత్వాల నుండి వచ్చిన వ్యాఖ్యలతో కేంద్రం బెదిరిపోతోందని, భారత్‌లో ప్రజాస్వామ్యం గురించి, కేజ్రీవాల్ పారదర్శక విచారణ గురించి వారు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అరవింద్ కేజ్రీవాల్, సౌరభ్ భరద్వాజ్‌లు చేసిన వ్యాఖ్యలు, విమర్శలపై ఇడి లేదా బిజెపిల నుండి ఎలాంటి ప్రతిస్పందనలు ఎదురు కాలేదు.